

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

వరంగల్

fb.com/vaartha Digital

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-11-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 275 పేజీలు: 8+16 వెల: 6.50

ఎపి లిక్కర్ స్కాంలో అంబటికి ఇడి సమన్లు 3

ఇరాన్‌లో వరుస పేలుళ్ల కలకలం 5



మళ్లీ ఓటరు కావొచ్చు

ముసాయిదా జాబితాలో పేరులేనివారు ఫాం-6 నింపితే మళ్లీ నమోదు

రాష్ట్రాలకు ఇసి మార్గదర్శకాలు జారీ

2లో



పేదరికాన్ని జయిస్తున్నాం

5లో

దశాబ్దంలో 50కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

దేశాభివృద్ధిలో రైతులు కీలక పాత్ర: ప్రధాని మోడీ



ఎపి మునిసి'పోల్స్'లో 'కూటమి'కి జై

13లో 12 మేయర్ సీట్లు టిడిపికే

మునిసిపాలిటీల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమికి 70 పైగా స్థానాలు

పులివెందులలో సైతం టిడిపి అభ్యర్థి గీతా కుమారి సంచలన గెలుపు

కుప్పంలో టిడిపి, అనంతపురంలో వైసిపి విజయకేతనం

విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి: ఎపిలో పట్టణ స్థానిక ఎన్నికల్లో కూటమి హవా స్పష్టంగా కనిపిస్తోంది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోనూ కూటమి పార్టీలు దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే 17 ఏకగ్రీవాలు కాగా అందులో తెలుగుదేశం 15, జనసేన, బిజెపి ఒక్కో చోట పాగా వేశాయి. మిగతా 70 చోట్ల ఛైర్ పర్సన్ అభ్యర్థులకు ఎన్నికలు జరగ్గా ఇవాళ ఒక్కొక్కటిగా వెలువడవుతున్న ఫలితాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తున్నారు. విజయవాడలో కూటమి పక్షాల జనసేన అభ్యర్థి వంగవీటి రాధా హవా కొనసాగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా నవంబరు 1న జరిగిన 92 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ మంగళవారం కౌంటింగ్ ఉదయం ప్రారంభం అయి ముగింపు దశకు చేరింది. 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీ/నగర పంచాయతీల్లో 60.96 పోలింగ్ నమోదైంది. ఫలితాల్లో టిడిపి,జనసేన, బిజెపి కూటమి 87మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా చూస్తే 13 కార్పొరేషన్లలో కూటమి దాదాపు క్లీన్ స్వీప్ చేసింది. తిరుపతిలో మన్నె శ్రీనివాస్, చిత్తూరులో కత్తారి హేమలత, గుంటూరులో కోవెలమూడి లక్ష్మి అపర్ణ విజయనగరం అవనాపు భార్గవి .విశాఖ నగరం నుంచి ముక్కా శ్రావణి,ఏలూరు నుంచి జనసేనకుచెందిన రెడ్డి అప్పలనాయుడు, మచిలీ పట్టణం నుంచి అవనాపు భార్గవి, >>2

తుమ్మిడిహెట్టి ముంపు భూములకు పరిహారం రెడీ

నిధులు జాయింట్ అకౌంట్‌లో వేస్తాం

మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు ఆదేశం

ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష జరిపిన సిఎం రేవంత్



మంగళవారం హైదరాబాద్‌లో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై సమీక్ష జరిపిన సిఎం రేవంత్, చిత్రంలో నీటిపారుదల మంత్రి ఉత్తమ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు3: తుమ్మిడిహెట్టి బ్యారేజ్ పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సిఎం స్పష్టం చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తుమ్మిడిహెట్టి పైన అధికారులతో సమీక్ష జరిపారు.మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపైన అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామన్నారు. భూముల ముంపుపైన మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారంఎప్పటికప్పుడు అందించాలని >>2




ట్రంప్‌కు ఎదురుగాలి!

మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్ల హవా!

అమెరికా చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలు

వాషింగ్టన్, నవంబరు 3: అమెరికాలో కీలకమైన 2026 మధ్యంతర ఎన్నికలు మంగళవారం హోరాహోరీగా జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు అమెరికా కాంగ్రెస్‌లోని రెండు సభలపై ఏ పార్టీ ఆధిపత్యం సాధిస్తుందో నిర్ణయించనున్నాయి. అలాగే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో పదవీకాలంలోని చివరి రెండేళ్ల రాజకీయ పరిస్థితులను కూడా ప్రభావితం చేయనున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లో అధికారంలో ఉన్న రిపబ్లికన్ పార్టీ నుంచి ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్), సెనేట్‌లను తమ ఆధీనంలోకి తీసుకోవాలని డెమోక్రటిక్ పార్టీ ప్రయత్నిస్తోంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు విజయం సాధిస్తే, ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన విధానాలకు కాంగ్రెస్‌లో తొలిసారిగా గట్టి రాజకీయ అడ్డంకులు ఎదురయ్యే అవకాశం ఉంది. అమెరికా >>2

పంట నష్టం ఎంతెంత?



కరవు మండలాల్లో సర్వే ఆరంభం

ఎకరానికి రూ. 10 వేలు పరిహారం!

డిజిటల్ సర్వేలో నమోదైన ఖరీఫ్ పంటలకే వర్తింపు

10వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రభావిత మండలాల్లో సమగ్ర పంట నష్ట అంచనాను ప్రారంభించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పంట పొలాలను సందర్శిస్తూ నష్టాలను అంచనా వేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. క్షేత్రస్థాయి సర్వేను పూర్తి చేసి, నివేదికను సమర్పించడానికి వ్యవసాయ శాఖకు నవంబరు 10ని గడువుగా నిర్ణయించింది. క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పొలాలను తనిఖీ చేసి, పంట నష్టం తీవ్రతను అంచనా వేయాలని వ్యవసాయశాఖ జిల్లా,డివిజన్, మండల స్థాయి అధికారులను ఆదేశించింది. మండల స్థాయి అధికారులు కనీసం 50 శాతం కరువు ప్రభావిత ప్రాంతాలను, డివిజన్ స్థాయి అధికారులు 25 శాతం, జిల్లా స్థాయి అధికారులు 5 శాతం ప్రాంతాలను సందర్శించాలని స్పష్టం చేసింది.

ఈ సర్వే తదుపరి పారదర్శకతను నిర్ధారించడానికి, దెబ్బతిన్న పంటల నష్టం వివరాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూడా ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 365 కరువు పీడిత మండలాల్లో 111 మండలాలను తీవ్ర, మరో 254 మండలాలను మధ్యస్థంగా ఏర్పడిన కరువు పీడిత మండలాలుగా వర్గీకరించారు. అలాగే ఎల్ నినో సంబంధిత వర్ష పాత లోటు కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు చొప్పున పరిహారం అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాల ద్వారా తెలిసింది.

అయితే ఈ సంవత్సరం జూలై, ఆగస్టు నెలల్లో నిర్వహించిన డిజిటల్ పంట సర్వేలో నమోదైన ఖరీఫ్ పంటలను మాత్రమే పరిగణలోకి తీసుకుని పరిహారం అందించనున్నట్లు సమాచారం. డిజిటల్ సర్వేలో చేర్చని పంటలకు కరువు >>2



'మురసు'పై అప్రమత్తం

8 జిల్లాలకు వర్షసూచన

ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుఫాన్ ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే 24 నుంచి 48 గంటల్లో రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు సంబంధితజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం.. ప్రధానంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై ఈ తుఫాన్ ప్రభావం కనిపించనుంది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలతో పాటు నిజామాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షంకురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షంతో పాటు గంటకు >>2

నీరు ఎత్తండి.. రైతును ఆదుకోండి



మేం ఎప్పటినుంచో చెబుతున్నాం..

జీవనదులున్నా పంటలెండుతున్నాయి

ఇది పాలకులు తెచ్చిన కరవు: కెటిఆర్

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: తెలంగాణలో మళ్లీ కరువు పరిస్థితులు ఏర్పడటానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్యమే కారణమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. తలాపున గోదావరి పారుతున్నా మన చేలు, చెలకలు ఎడారిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను పడావు పెట్టి రైతులకు సాగునీరు అందకుండా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. "ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. పాలకులు తెచ్చిన కరువు" అని స్పష్టం చేశారు. ప్రముఖ కవి, గోదావరి గొంతుకగా నిలిచిన మల్లావఝుల సదాశివుడు స్మారక పురస్కార ప్రదానోత్సవంలో కెటిఆర్ పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2024-25 సంవత్సరానికి చెమన్ సింగ్, 2025-26 సంవత్సరానికి సంగిశెట్టి శ్రీనివాస్‌లకు స్మారక పురస్కారాలను అందజేశారు. సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందించిన తిరునగరి దేవకిదేవి, కవ్వంపల్లి స్వామిలను ప్రత్యేకంగా సత్కరించారు,ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణలో ఏర్పడుతున్న కరువు పరిస్థితులు ప్రకృతి కారణంగా వచ్చినవి కావని, పాలకుల నిరక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. 'ఇదేదో నేను అక్కసుతోనో, కోపంతోనో చెబుతున్న మాట కాదు. వాస్తవాలను ఆధారంగా చేసుకుని చెబుతున్న మాట' అని పేర్కొన్నారు. ఈ యేడాది ఏడున్నర నెలల్లో గోదావరిలోకి 750 టిఎంసిల నీళ్లు, కృష్ణా నదిలోకి 258 టిఎంసిల నీళ్లు వచ్చాయని, సుమారు వెయ్యి టిఎంసిల నీళ్లు సముద్రంలోకి వెళ్లిపోయాయని కెటిఆర్ తెలిపారు. "నీళ్లు ఎత్తండి. రైతులను ఆదుకోండి అని మేము ప్రస్తుత పాలకులను కోరాం. కానీ వారు మా >>2

రాప్తాడు ఘటనలో నిందితుని కుడికాలు తొలగింపు

3లో

కోర్టు ఆదేశాల మేరకు నిందితుడు హేమంత్‌కు శస్త్రచికిత్స

బెంగళూరులో కోలుకుంటున్న బాధితురాలు గోపిక



గ్రీన్ క్రాకర్స్ అమలుపై చర్యలు తీసుకోండి!

5లో

కేంద్రానికి సుప్రీం ఆదేశాలు

సైబర్ నేరాలపై సమరశంఖం

- 13 రాష్ట్రాలు, కేంద్ర సంస్థల ఉమ్మడి వ్యూహం
- తెలంగాణ, ఎపితో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళం ప్రతినిధులు హాజరు
- కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో జెసిసిటిల ఏర్పాటు
- సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ టాప్: డిజిపి ఆనంద్



మంగళవారం హైదరాబాద్‌లో జెసిసిటి 4 సమావేశంలో పాల్గొన్న డిజిపి ఆనంద్. చిత్రంలో టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్, కేంద్ర సైబర్ నేరాల నియంత్రణ విభాగం డైరెక్టర్ రాజేష్ కుమార్ తదితరులు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: దేశంలో సైబర్ నేరాలను సమూలంగా రూపుమాపేందుకు దేశ వ్యాప్తంగా 13 రాష్ట్రాలతో పాటు కేంద్ర సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా మంగళవారం నాడు ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించాయి. జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ (జెసిసిటిఇ 4) హైదరాబాద్ రీజియన్ పేరిట జరిగిన ఈ సమావేశాన్ని కమాండ్ కంట్రోల్‌లో డిజిపి ఆనంద్ ప్రారంభించారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఢిల్లీ, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, కేరళం, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, >>2

'మెప్మా' అదనపు డైరెక్టర్ యాదగిరిరావు అరెస్టు

రూ.50 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు



హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: ఎసిబి అధికారులకు మరో బడా అవినీతి అధికారి పట్టుబడ్డాడు. తెలంగాణ మున్సిపల్ ప్రాంతాల పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అదనపు డైరెక్టర్ డాక్టర్ నల్లబోతు యాదగిరిరావు ఇంటితో పాటు కార్యాలయంలో ఎసిబి అధికారులు మంగళవారం ఉదయం నుంచి సోదాలు చేబట్టారు. ఆదాయానికిమించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో జరిగిన ఈసోదాలు రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగాయి. ఆయనను అరెస్ట్ చేశారు. ఎసిబి డీఎస్పీ ఆనంద్‌కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు ఎసి గార్డ్స్‌లోగల మెప్మా కార్యాల >>2

పరిహారం రెడీ

>> సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్, ఇరిగేషన్ ఇఎన్‌సి (జనరల్) రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో అంతర్రాష్ట్ర సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తూ, మహారాష్ట్రతో చర్చలను నిరంతరం కొనసాగించాలని సిఎం సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై స్పష్టతతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో తుమ్మిడిహట్టి బ్యారేజ్ ప్రాజెక్టుకు సంబంధించి మహారాష్ట్రతో చర్చలు, ముంపు భూముల సర్వే, పరిహారం చెల్లింపు అంశాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణమే అజెండాగా ముంబయిలో గత నెల 26న మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడణవీస్‌తో సిఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ప్రాధాన్యతను, కలిగే లాభాలను మహారాష్ట్ర సిఎంకు వివరించారు. భేటీ తరువాత పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్లవరకే అని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని పునః సమీక్షి ంచేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కాగా, రేవంత్ సర్కార్ నిర్మాణం 152 మీటర్ల ఎత్తు వరకు ఉండాలని కోరుకుంటున్నారు. అయితే దీనికి మహా సర్కార్ గతంలోనే నిరాకరించింది. 148 మీటర్ల వరకు అయితే పునరాలోచిస్తామని భేటీలో ఆ రాష్ట్ర సిఎం హామీ ఇచ్చారు. జలాశయం నిర్మాణం వలన మహారాష్ట్రలో మునిగిపోయే ప్రాంతాల రైతులకు పరిహారం అందించేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు సర్వే చేసేందుకు ఓ కమిటీని నియమించాలని నిర్ణయించారు.
ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి 2016 ఆగస్టు 23న అప్పటి ప్రభుత్వం మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ఒప్పందం ప్రకారం 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం చేయాల్సి ఉండగా, ఆ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. అయితే 148 మీటర్ల ఎత్తుతో గ్రావిటీ ద్వారా ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యం కాదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది. 152 మీటర్లకు పెంచితే గ్రావిటీ ద్వారా ఎక్కువ నీటిని తరలించడంతో పాటు విద్యుత్ వ్యయాన్ని తగ్గించవచ్చని భావిస్తోంది. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర నుంచి అంగీకారం సాధించడంపై ప్రస్తుతం దృష్టి సారించింది.



మంగళవారం న్యూఢిల్లీలోని లోక్‌నివాస్‌లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరన్‌జిత్ సింగ్‌తో భేటీ అయిన ఢిల్లీ సిఎం రేఖాగుప్తా

రైతును ఆదుకోండి

>> విజ్ఞప్తిని పట్టించుకోలేదు. పట్టించుకోకపోగా, ఇవాళ వాస్తవాలను బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు' అని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష, పాలమూరు ప్రాజెక్టుపై పగ, కెసిఆర్‌పై అక్కసుతోనే వాటిని పడావు పెట్టారని ఆరోపించారు. "ఇవాళ గోదావరిలో నీళ్లు పారుతున్నా.. మన చేలు, మన చెలకలు ఎడారిగా మారుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి జలాలను వినియోగించుకుని తెలంగాణ పొలాలకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు.
మల్లావఝుల సదాశివుడు సాహిత్య సేవలను గుర్తుచేసుకుంటూ.. "రవిగాంచని చోట కవిగాంచెను అని పెద్దలు ఎప్పుడో చెప్పారు. కష్టజీవికి ఇరువైపులా నిలబడ్డవాడే కవి. గోదావరిఖని మట్టిలోనే ఏదో మహత్యం ఉంది. కన్నీటి చుక్కల నుంచే కత్తులు మొలిపించిన అద్భుత కవి మల్లావఝుల సదాశివుడు" అని కొనియాడారు. జలసాధన ఉద్యమ సమయంలో సదాశివుడు రాసిన 'తలాపున పారుతుంది గోదావరి' పాట ప్రజల్లో చైతన్యం నింపిందని అన్నారు. తెలంగాణ కోటి తరణాల వీణ అన్న మాటలో ఎంత శక్తి ఉందో ఈ పాటలోనూ అంతే లోతైన అర్థం ఉందని పేర్కొన్నారు. సదాశివుడు అజ్ఞాత సూర్యుడిగా తన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల్లో స్ఫూర్తి నింపేందుకు కెసిఆర్ స్వయంగా పాట రాసిన విషయాన్ని కెటిఆర్ ప్రస్తావించారు.

ట్రంప్‌కు ఎదురుగాలి!

>> ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అలాగే సెనేట్‌లోని 100 స్థానాల్లో 35 స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అయితే వీటిలో చాలా స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉండకపోవచ్చని అంచనాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో రిపబ్లికన్లు గెలిచిన రాష్ట్రాల్లో ప్రచారంకోసం కోట్లాది డాలర్లు ఖర్చుచేస్తుండటంతో డెమొక్రాట్లు ధీమాగాఉన్నారు. ఇప్పటివరకూ 5.7 కోట్లమందికి పైగా ఓటర్లు తమ ముందస్తు ఓటుహక్కు వినియోగించుకోగా మంగళవారం రాత్రికే మొత్తం పోలింగ్ పూర్తవుతుందని అంచనా. కాంగ్రెస్‌పై ఆధిపత్యం సాధించాలంటే డెమొక్రాట్లు ప్రతినిధుల సభలో కనీసం మూడు స్థానాలను, సెనేట్‌లో నాలుగు స్థానాలను తమ ఖాతాలో వేసుకోవాల్సి ఉంటుంది. దీంతో వాషింగ్టన్ రాజకీయ సమీకరణాలు, ట్రంప్ తన ఎన్నికల హామీలను అమలు చేసే సామర్థ్యంపై ఈ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపనున్నాయి. ఇప్పటికే అనేక సర్వేలు ప్రతినిధుల సభలో డెమొక్రాట్లు రిపబ్లికన్ల నుంచి ఆధిపత్యాన్ని చేజిక్కించుకునే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. అయితే సెనేట్ విషయంలో మాత్రం ఫలితం ఎలా ఉంటుందనే దానిపై స్పష్టత లేదు. ట్రంప్‌కు ప్రజల్లో ఉన్న ఆమోదం ఆయన రాజకీయ జీవితంలోనే కనిష్ఠ స్థాయికి చేరువలో ఉన్నట్లు సర్వేలు సూచిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం, దాని కారణంగా ఇంధన ధరలు పెరగడం వంటి అంశాలపై ఓటర్లలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

లోకయాన్ పూర్తిచేసిన ఐఎన్ఎస్ సుదర్శినికి ఘనస్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 3: సాహస యాత్ర లోకాయన్ 26ను విజయవంతంగా పూర్తి చేసిన ఐఎన్ఎస్ సుదర్శినికి భారత నౌకాదళం ఘనస్వాగతం పలికింది. ప్రపంచంలోని వివిధ మహాసముద్రాల గుండా 10 నెలల్లో 22వేల నాటికల్ మైళ్లకు పైగా సాగిన సుదీర్ఘ సాహసయాత్రను ముగించుకొని ఐఎన్ఎస్ సుదర్శిని సోమవారం భారత్ తీరానికి వచ్చింది. సుదీర్ఘ ప్రయాణంలో తాము 11 దేశాల్లోని 17 ఓడరేవులను సందర్శించాం. రెండు పెద్ద అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొన్నాం. అందులో మొదటిది ఫ్రాన్స్‌లో జరిగిన ఎస్కాల్ ఎ సెట్. అది 400 ఏళ్ల ఫ్రాన్స్ నౌకాయాన ఉత్సవం.
అదే విధంగా జులై 4న అమెరికా 250వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంది. ఇందులోనూ మేము పాల్గొన్నాం. వాస్తవానికి ఈ రెండు వేడుకలకు ఆహ్వానం అందుకున్న రెండు విదేశీ నౌకల్లో మన నౌక ఉండడం మనకు దక్కిన అతిపెద్ద గౌరవం. ఆసియా ఖండం నుంచి సగం ప్రపంచం దాటి అమెరికా వరకు ప్రయాణించిన ఏకైక నౌక ఐఎన్ఎస్ సుదర్శిని మాత్రమే. ఈ 10 నెలల్లో మేము దాదాపు 22 వేల నాటికల్ మైళ్ల ప్రయాణించాం. ఇందులో 214 రోజులు సముద్రంలోనే గడిపాం. భారతదేశానికి దూరంగా 287 రోజులు ఉన్నామని ఐఎన్ఎస్ సుదర్శిని కమాండింగ్ ఆఫీసర్ రవికాంత్ నందూరి చెప్పారు.

యాదగిరిరావు

>> యంతో పాటు ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీలో ఉన్న యాదగిరిరావు నివాసానికి చేరుకుని ఉదయం నుంచే ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు ప్రారంభించాయి . దీంతో పాటు సూర్యాపేటలోని ఆయన మరో ఇల్లు ఇదే ప్రాంతంలోని గాంధీనగర్‌లో గల ఆయన బంధువులకు చెందిన పది చోట్ల ప్రాంతాల్లో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌తో పాటు సూర్యాపేట్, నల్లగొండ జిల్లాలో పలుచోట్ల 58 లక్షల 63 వేల రూపాయల విలువచేసే 12 ఖాళీ ప్లాట్లు, ఉప్పల్‌లో 31 లక్షల 36 వేల రూపాయల ఖరీదు చేసే రెండు ఖాళీ ప్లాట్లు, ఉప్పల్‌లో జి ప్లస్ 2గా వున్న రెండు కోట్ల రూపాయల భవనం, సూర్యాపేట్‌లో నాలుగు లక్షల 75 వేల రూపాయల విలువ చేసే ఇల్లు, ఉప్పల్‌లో కోటి ఆ రు లక్షల రూపాయల విలువచేసే వాణిజ్య దుకాణం వెలుగు చూసింది. దీంతో పాటు ఇంట్లో 33 లక్షల 82 వేల రూపాయల బంగారు నగలు , లక్షా 80 వేల రూపాయల వెండి నగలు, రెండు లక్షల 80 వేల రూపాయల విలువ చేసే రెండు ద్విచక్ర వాహనాలు, 29 లక్షల ఎనిమిది వేల రూపాయల గృహోపకరణ వస్తువులు ఏడు లక్షల రూపాయల విలువచేసే ఎలక్ట్రానిక్ వస్తువులు, 32 లోల 30 వేల రూపాయల బ్యాంక్ బ్యాలెన్స్ వెలుగు చూశాయి. మొత్తం అక్రమాస్తుల విలువ నాలుగు కోట్ల 75 లక్షల 61 వేల 171 రూపాయలుగా తేలింది. బహిరంగ మార్కెట్లో వీటి విలువ 50 కోట్ల రూపాయల వరకు వుంటుందని ఎసిబి అధికారులు భావిస్తున్నారు. వీటిని ఎసిబి అధికారులు జప్తు చేశారు. ఆయన ఇంట్లో లభ్యమైన కీలక పత్రాలు, బ్యాంక్ రికార్డులు మరియు దస్తావేజులను ఎసిబి అధికారులు పరిశీలించి వీటిని కూడా జప్తు చేశారు. కాగా యాద గిరిరావుపై గతంలోనూ అవినీతి ఆరోపణలు వున్నాయి. ఆయన నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ఈ ఆ రోపణలు వచ్చాయి. కాగా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన యాదగిరి రావును ఎసిబి అధికారులు అరెస్టు చేసి వైద్య పరీక్షల తరువాత నాంపల్లి ఎసిబి కోర్టుల న్యాయ మూర్తిఎదుట హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండుకు తరలించారు.

ఎపి మునిసి'పోల్స్'లో 'కూటమి'కి జై

>> ఒంగోలు నల్లమల్లి శ్రీశిల్ప,నెల్లూ పాలుబోయిన రూప్ కుమార్ యాదవ్,కర్నూలు బొల్లెద్దుల విజయ ప్రత్యూష,కడప మట్లి సువర్ణ,మేయర్లుగా గెలుపొందారు. అనంతపురం మేయరుగా వైసిపికి చెందినచిట్లూరి రమేష్ గౌడ్ విజయం సాధించినట్లు సమాచారం.అధికారికంగా అనంతరం మేయర్ ఎంపిక వెల్లడి చేయవలసి ఉంది.మున్సిపాలిటీల్లో టిడిపి 41, జనసేన 14, బిజెపి 3 గెలిచాయి. పులివెందులలో సైతం టిడిపి అభ్యర్థి గీతా కుమారి 13,875 ఓట్లతో గెలిచి సంచలనం సృష్టించారు.
బెజవాడ మేయర్ పీఠం పోరు అత్యంత రసవత్తరంగా మారింది. ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. 1వ స్థానంలో వంగవీటి రాధాకృష్ణ (జనసేన కూటమి అభ్యర్థి) తొలి రౌండ్ నుంచే స్పష్టమైన ఆధిక్యంలో దూసుకుపోతున్నారు. తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల డివిజన్లలో కూటమి ఓటు బ్యాంకు పూర్తిగా పడటంతో రౌండ్ రౌండ్ కీ లీడ్ పెరుగుతూ వస్తోంది. రాధా తన సమీప ప్రత్యర్థి వైసిపికి అభ్యర్థిని,మాజీ మేయర్ రాయన భాగలక్ష్మిపై భారీ అధికంలో కొనసాగుతున్నారు. విజయవాడలో ఒక్కో మిగతా చోట్లకు భిన్నంగా డివిజన్ల వారీగా కౌంటింగ్ జరుగుతుండటంతో మేయర్ ఓట్ల తుది మెజారిటీ సాయంత్రం 8 గంటల తర్వాత వెల్లడవుతుందని మొదట ప్రకటించారు. ఇప్పటి వరకు వచ్చిన ట్రెండ్స్ ప్రకారం విజయవాడలో 86 డివిజన్లలో టిడిపి 22, జనసేన 8, బిజెపి 2, వైసిపి 5 గెలిచాయి.
వైఎస్ జగన్ కంచుకోట పులివెందుల పురపాలక సంఘాన్ని కూటమి కైవసం చేసుకుంది. మొత్తం 40 వార్డుల్లో 37 చోట్ల కూటమి గెలుపొందగా,మూడు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టిడిపి అభ్యర్థి గీతాకుమారి విజయం సాధించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 23 వార్డులను కూటమి అభ్యర్థులే గెలుచుకున్నారు. టిడిపి21 వార్డులను కైవసం చేసుకుంది. జనసేన, బిజెపి చెరో స్థానంలో విజయం సాధించాయి. ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి త్రివేంద్రమూర్తి ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కె.శ్రీనివాసులపై 6353 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.పుట్టపర్తి పురపాలికలోనూ జనసేన జెండా పాతింది. పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎమ్.ఈశ్వర్ గెలుపొందారు. తాడిపత్రి పట్టణ ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టారు. ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా రేష్మా పర్వీన్ విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 48 వార్డులుండగా 45లో టీడీపీ, జనసేన ఒకటి, బీజేపీ రెండు స్థానాలు కైవసం చేసుకున్నాయి. కల్యాణదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టిడిపి అభ్యర్థి బుట్నా లక్ష్మి ్మ 11,565 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టిడిపి అభ్యర్థి షేక్ అర్షియాభాను 905 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. తిరుపతి జిల్లా వెంకటగిరిలో వార్ వన్‌సైడ్ అయింది.
పురపాలికను టిడిపి కైవసం చేసుకుంది. 36 వార్డుల్లో 31 చోట్ల కూటమి గెలిచింది. ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశం అభ్యర్థి దొంతు శారద విజయం సాధించారు. సూళ్లూరుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ టిడిపి అభ్యర్థి పిట్ల సుహాసిని 8,784 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 32 వార్డుల్లో టిడిపి 26, జనసేన 1, బిజెపి 2, వైఎస్సార్‌సీపీ 3 చోట్ల విజయం సాధించింది.కృష్ణా జిల్లా ఉయ్యూరులోని 32 వార్డుల్లో టిడిపి 21, జనసేన 7 స్థానాలు కైవసం చేసుకున్నాయి. వైఎస్సార్‌సీపీ 2 చోట్ల మాత్రమే ప్రభావం చూపగలిగింది. పురపాలిక ఛైర్మన్‌గా ప్రవీణ్ కుమార్ గెలుపొందారు. పెడన మున్సిపాలిటీలో ఛైర్‌పర్సన్‌గా జనసేన అభ్యర్థి బళ్లా జ్యోత్స్నరాణి విజయం సాధించారు. జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ టిడిపి అభ్యర్థి నరేంద్రుల వినీత 15,000లకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 36 వార్డుల్లో టిడిపి 26, జనసేన 7, బిజెపి 1, వైఎస్సార్‌సీపీ 2 చోట్ల విజయం సాధించారు.

ఉక్రెయిన్-రష్యా శాంతి చర్చలకు అమెరికా మధ్యవర్తిత్వం

వాషింగ్టన్, నవంబరు 3: రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా మరో కీలక దౌత్య ప్రయత్నానికి సిద్ధమైంది. ఇరు దేశాల మధ్య శాంతి దిశగా చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు మధ్యవర్తిత్వం వహించనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 10, 11 తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) రాజధాని అబుదాబిలో ఉక్రెయిన్, రష్యా ప్రతినిధుల మధ్య కార్యాచరణ స్థాయి చర్చలు జరగనున్నాయి. ఈ విషయాన్ని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అబుదాబిలో జరగనున్న సమావేశాల్లో యుద్ధానంతర భద్రతా ఏర్పాట్లు, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించే చర్యలు, మానవతా సహాయం, శాంతి ఒప్పందం దిశగా తీసుకోవాల్సిన తదుపరి నిర్ణయాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు విట్‌కాఫ్ తెలిపారు. ఉక్రెయిన్, రష్యా మధ్య కార్యాచరణ స్థాయి చర్చలకు అమెరికా మధ్యవర్తిత్వం వహిస్తుందని పేర్కొన్నారు. యుద్ధానికి ముగింపు పలికేందుకు ట్రంప్ చేపట్టిన ప్రయత్నాల్లో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఇరు దేశాల మధ్య వివిధ స్థాయిల్లో దౌత్యపరమైన సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం పూర్తిగా చక్కబడలేదు.

వారం - వర్జ్యం

04-11-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయణం,
శరదృతువు, కృష్ణపక్షం, స్వాతి కార్తె
తి.దశమి ఉ.11.05, న. పూర్వఫల్గుణి రా.3.31
వ.ఉ.11.29 - మ.1.05,
దు :ఉ.11.27 - మ.12.13,
రాహు. మ.12.00-మ.1.30.
శుభ.స. ఉ.9.00 - ఉ.10.00

వార్తాఫలం

మేషం : ముఖ్యమైన కార్యక్రమాలు ప్రయాస మీద పూర్తిచేయగలరు. అనవసరమైన చోటు చేసుకుంటాయి.

వృషభం : ఆశావాదం కనబరుస్తారు. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆభరణాలు, వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునం : కొంత మందిని నమ్మి భాగస్వామ్య వ్యాపారాలను ప్రారంభించాలని నిర్ణయించుకుంటారు. మీ నిర్ణయాలతో ఎవరు ఏకీభవించరు.

కర్కాటకం : విందు, వినోదాల ద్వారా కొత్త పరిచయాలు ఏర్పడతాయి. అవి మీకు ఎంతో ఉపకరిస్తాయి.

సింహం : వైరి వర్గంలో అప్రమత్తంగా మెలగడం చెప్పదగినది. ఋణాల మీద వడ్డీలను తగ్గించుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు.

కన్య : దూర ప్రయాణాలలో ఆటంకాలు చికాకులు పెడతాయి. నూతన ఒప్పందాలు క్రమానంతరం ఫలిస్తాయి.

తుల : స్వప్రయోజనాల కొరకు, అభివృద్ధి కొరకు పరపతిని ఉపయోగించవలసి వస్తుంది. వాహనాల కొనుగోలు చేస్తారు.

వృశ్చికం: ఉద్యోగులకు బదిలీలు ఉంటాయి. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. ఉన్నతస్థాయి వర్గంవారి అండదండలు లభిస్తాయి.

ధనుస్సు : ప్రతి విషయము మొదట కొంత నింపాదిగా సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

మకరం : కార్యాలయంలో పనిభారం అధికంగా ఉంటుంది. వ్యాపారోన్నతికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

కుంభం : మీ స్నేహితులకు సైతం మీ వ్యవహార శైలి అంతుబట్టని విధంగా ప్రవర్తిస్తారు. నేర్పుతో కార్యక్రమాలను పూర్తిచేస్తారు.

మీనం : శుభకార్య ప్రయత్నాలలో ముందడుగు వేయగలుగుతారు. క్రమశిక్షణ లోపించకుండా జాగ్రత్తలు తీసుకోండి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

మళ్లీ ఓటరు కావొచ్చు

ముసాయిదా జాబితాలో పేరులేనివారు ఫాం-6 నింపితే మళ్లీ నమోదు

రాష్ట్రాలకు ఇసి మార్గదర్శకాలు జారీ

న్యూఢిల్లీ, నవంబరు 3: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ముసాయిదా లిస్టులో పేర్లు కనిపించని ఓటర్ల ఆందోళనలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. గతంలో ఓటు హక్కు ఉండి, ప్రస్తుత ముసాయిదా జాబితాలో పేర్లు లేని పౌరులు ఓటర్ల జాబితాలో తమ పేరును తిరిగి చేర్చుకోవడానికి నిరభ్యంతరంగా ఫారం 6 సమర్పించవచ్చని స్పష్టం చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఓటు హక్కును కోల్పోయిన వారిలో ఇటీవల కొన్ని భయాలు నెలకొన్నాయి. ఎందుకంటే మళ్లీ కొత్తగా నమోదు చేసుకునేటప్పుడు వాడే ఫారం 6లో నేను మొదటిసారి ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకుంటున్నాను అనే ఒక డిక్లరేషన్ ఉంటుంది. అందుకే ఇప్పటికే ఓటు హక్కు ఉండి, సర్ జాబితా నుంచి తొలగింపునకు గురైన వారు ఈ ఫారం సమర్పిస్తే అది చట్ట ప్రకారం తప్పుడు ప్రకటన చేసినట్లు అవుతుందని, దానివల్ల ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద తమపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఓటర్లు ఆందోళన చెందారు. ఇలా ఓటర్లలో నెలకొన్న సందేహాలు, ఆందోళనల నేపథ్యంలోనే ఎన్నికల సంఘం దీనిపై క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఒక లేఖ రాసింది. సర్‌లో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని పౌరులు డిక్లరేషన్ కారణంగా ఫారం6 సమర్పించడానికి వెనుకాడుతున్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. అలాంటి ఓటర్లు ఎవరూ భయపడాల్సిన పని లేదని, వారంతా నిరభ్యంతరంగా తమ పేరును మళ్లీ చేర్చుకోవడం కోసం ఫారం 6 సమర్పించవచ్చని ఇసి స్పష్టం చేసింది. ఫారం 6 ఇచ్చినంత మాత్రాన తప్పుడు ప్రకటన చేసినట్లు పరిగణించరాదని, ఈ కారణంతోనే వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోలేరని వెల్లడించింది.

'మురసు'పై అప్రమత్తం

>> 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు చేరుకోవడం, పలు జిల్లాల్లో వరి కోతలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియలు కొనసాగుతుండటంతో ఈ అకాల వర్ష సూచన రైతాంగాన్ని కలవరపెడుతోంది. ఆకస్మిక ఈదురుగాలులు, తేలికపాటి వర్షాల వల్ల ఆరుబయట ఆరబెట్టిన ధాన్యం, కల్లాల్లోని పంట తడిసిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. రైతులు తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి, ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పి భద్రపరుచుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద, పాత భవనాల వద్ద ఉండొద్దని ప్రజలను అప్రమత్తం చేశారు.



మంగళవారం హైదరాబాద్ చేరుకున్న బీహార్ మాజీ డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్‌కు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ సలహాదారు విహెచ్, ఎంపి.అనిల్‌కుమార్‌యాదవ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్‌కు తేజస్వియాదవ్

హైదరాబాద్,నవంబరు 3, ప్రభాతవార్త: హైదరాబాద్, ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సదర్ వేడుకల్లో పాల్గొన్నడానికి బీహార్ మాజీ డిప్యూటీ సిఎం, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వి యాదవ్ నగరానికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బిసి ఎంపీల ఫోరం మాజీ కన్వీనర్ వి.హనుమంతరావు, ఎంపీలు సురేష్ షెట్కర్, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్ తదితరులు తేజస్వియాదవ్‌కు ఘనస్వాగతం పలికారు.

పంట నష్టం ఎంతెంత?

>> పరిహారం ఉండే అవకాశం లేదని అధికవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత నిబంధనల ప్రకారం, పంట నష్టం 33 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉన్న రైతులు ఆర్థిక సహాయానికి అర్హులవుతారు. వర్షాధార ప్రాంతాల్లోని పంటలకు హెక్టారుకు రూ.8,500, నీటిపారుదల ప్రాంతాల్లోని పంటలకు హెక్టారుకు రూ.17 వేలు, బహువార్షిక పంటలకు హెక్టారుకు రూ.22,500 చొప్పున పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, కరువు తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల చొప్పున అధిక సహాయం అందించేందుకు యోచిస్తోంది. ఇక రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక కరువు అంచనా ప్రకారం, మొత్తం సాగు విస్తీర్ణం 139.28 లక్షల ఎకరాల నుంచి 126.06 లక్షల ఎకరాలకు పడిపోయింది, ఇది 13.22 లక్షల ఎకరాల తగ్గుదల. వరి సాగు కూడా 69.19 లక్షల ఎకరాల నుంచి 57.04 లక్షల ఎకరాలకు గణనీయంగా తగ్గుదల చోటు చేసుకుంది. కాగా రైతుల కోసం కరువు సహాయ ప్యాకేజీపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు ఈ అంచనా నివేదికను తదుపరి క్యాబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టనుంది. కరువు ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ఈ సర్వేలో పేర్కొన్న వివరాలతో సహా రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం కోరుతూ, ఈ నివేదికను కేంద్రానికి కూడా పంపనుంది. రైతులకు రూ.1,986.89 కోట్ల సహాయాన్ని ప్రతిపాదించడంతో పాటు, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై కరువు విస్తృత ప్రభావాన్ని ఎదుర్కోవడానికి అదనపు మద్దతును కూడా కేంద్రాన్ని కోరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మెడికల్ షాపులపై టిజి సేఫ్ కొరడా

138 దుకాణాల లైసెన్స్ సస్పెన్షన్

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్తీ ఆహార వస్తువులతో పాటు నకిలీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఏ ర్పాటైన రాష్ట్ర స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టిజి సేఫ్) మెడికల్ షాపులపై దాడులు చేబట్టింది. గత అక్టోబరు నెల 15వ తేదీన చేబట్టిన స్పెషల్ డ్రైవ్ దరిమిలా నకిలీ మందులు, నాణ్యతలేని మందులు, కాలం చెల్లిన మందులను విక్రయిస్తున్న 138 మెడికల్ షాపుల లైసెన్స్‌లను సస్పెండ్ చేసింది. ఇందులో 98 దుకాణాల లైసెన్స్‌లను తదుపరి ఆదేశాలు వెలువడే వరకు మరో 40 దుకాణాలకు నిర్దే శిత కాల పరిమితి వరకు సస్పెండ్ చేశారు. దీంతో పాటు రెండింటికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మనుషుల ప్రాణాలు కాపాడాల్సిన ఔష ధాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని టిజి సేఫ్ కమిషనర్ అవినాష్ మొహంతి ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఎపిలో 'కూటమి' ప్రభంజనం

అమరావతి, నవంబరు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల హవా కొనసాగింది. ఒక్క అనంతపురం కార్పొరేషన్ మినహా అన్ని స్థానాల్లో ముందు నుంచీ కూటమి అభ్యర్థులు మెజారిటీని సాధిస్తూ వచ్చారు. వైసీపీకి పట్టున్న జిల్లాల్లో సైతం కూటమి అభ్యర్థులు విజయబావుటా ఎగురవేశారు.

కార్పొరేషన్	విజేత	పార్టీ
విజయనగరం	అవనాపు భార్గవి	టిడిపి
విశాఖపట్నం	ముక్కా శ్రావణి	టిడిపి
ఏలూరు	రెడ్డి అప్పలనాయుడు	జనసేన
మచిలీపట్నం	షేక్ అబ్దుల్లా అబీదా	టిడిపి
విజయవాడ	వంగవీటి రాధకృష్ణ	జనసేన
గుంటూరు	కోవెలమూడి లక్ష్మీఅపర్ణ	టిడిపి
ఒంగోలు	నల్లమల్లి శ్రీశిల్ప	టిడిపి
నెల్లూరు	పి.రూప్‌కుమార్ యాదవ్	టిడిపి
కర్నూలు	బి.విజయ ప్రత్యూష	టిడిపి
అనంతపురం	చిట్లూరు రమేష్ గౌడ్	వైసీపీ
కడప	మట్టి సువర్ణ	టిడిపి
తిరుపతి	మన్నెం శ్రీనివాసప్రసాద్	టిడిపి
చిత్తూరు	కఠారి హేమలత	టిడిపి

టెలికాం రంగంలో సంస్కరణలకు ట్రాయ్

న్యూఢిల్లీ, నవంబరు 3: భారత టెలికాం రంగంలో కీలక సంస్కరణలకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా శ్రీకారం చుట్టింది. ఒక నెట్‌వర్క్ నుంచి మరో నెట్‌వర్క్‌కు కాల్స్‌ను సజావుగా అనుసంధానం చేసే ఇంటర్‌కనెక్షన్ వ్యవస్థను ఆధునికీకరిస్తూ టెలికమ్యూనికేషన్ ఇంటర్‌కనెక్షన్ రెగ్యులేషన్స్ 2026ను నేడు విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మార్పుల ద్వారా కాల్ క్వాలిటీ మెరుగుపడటంతో పాటు నెట్‌వర్క్ సామర్థ్యం కూడా పెరగనుంది.ప్రస్తుతం షార్ట్ డిస్టెన్స్ ఛార్జింగ్ ఏరియా (ఎస్‌డీసీఏ), లాంగ్ డిస్టెన్స్ ఛార్జింగ్ ఏరియా (ఎల్‌డీసీఏ) స్థాయిలో ఉన్న ఇంటర్‌కనెక్షన్ పాయింట్లను ఇకపై లైసెన్స్డ్ సర్వీస్ ఏరియా (ఎల్ఎస్ఏ) స్థాయికి మార్చనున్నారు. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్‌ను మూడేళ్లలో దశలవారీగా ఎల్ఎస్ఏ స్థాయికి బదిలీ చేయాలని ట్రాయ్ ఆదేశించింది.

సైబర్ నేరాలపై సమరశంఖం

>> ఉత్తరప్రదేశ్, బెంగాల్‌తో పాటు సైబర్ నేరాల నియంత్రణకు పనిచేస్తున్న కేంద్రంలోని 11 భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నాయి. దీంతో పాటు ఇతర రాష్ట్రాలు, రాష్ట్రంలోని జిల్లాల పోలీసు అధికారులు సుమారు 50 మంది ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. రాష్ట్రాల మధ్య సమాచార మార్పిడి, దర్యాప్తుల్లో పరస్పర సహకారం, హాట్‌స్పాట్ల గుర్తింపు, నేర ముఠాలపై సంయుక్త దాడుల కోసం కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో జెసిసిటిలను ఏర్పాటు చేశారు.
దేశవ్యాప్తంగా మేవాత్, జామ్తారా, అహ్మదాబాద్, హైదరాబాద్, చండీగఢ్, విశాఖపట్నం, గువాహటిలో ఏడు జెసిసిటిలు పనిచేస్తున్నాయి. ఈ సందర్భంగా డిజిపి ఆనంద్ మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసు విభాగం దేశంలోనే మొదటి స్థానంలో వుందని అన్నారు.ప్రధాన మంత్రి కార్యాలయం నిర్వహించిన రెండు సమీక్షల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని, 2024...25లో దేశ వ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరగగా, తెలంగాణలో మూడు శాతం తగ్గాయని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు సంబంధించిన నష్టాలు నాలుగు శాతం తగ్గగా తెలంగాణలో ఇది 20 తగ్గాయని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు ఇప్పుడు ఒక వ్యవ స్థీకృత పరిశ్రమగా మారిందని, నేరం జరిగాక గొలుసు చివర డబ్బును రికవరీ చేయడం నుంచి, నేరాన్నే నిరోధించే దిశగా మన వ్యవస్థ మారాలని డిజిపి అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో హోం శాఖ కార్యదర్శి, టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ సైబర్ నేరాలు అత్యంత వ్యవస్థీకృతమైన, దేశాంతర వ్యవస్థగా మారాయని పోలీసులు ఖాతాలను బ్లాక్ చేస్తూ, స్కామ్ కేంద్రాలను ధ్వంసం చేస్తున్నప్పటికీ, సూత్రధారులు, ఆర్థిక సహాయకులు తప్పించుకుంటున్నారని, వీరిని పట్టుకునేందుకు సమాచార మార్పిడి, బహుళ రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్లతో కూడిన సమన్వయ, ఇంటెలిజెన్స్ ఆధారిత విధానం వైపు ముందుకు సాగాలని ఆమె తెలిపారు. కేంద్ర సైబర్ నేరాల నియంత్రణ 14సి విభాగం సిఇఒ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, స్కామ్ కాంపౌండ్లు ఆగ్నేయాసియానుంచి ఆఫ్రికా, శ్రీలంక, ఇతరదేశాలకు తరలిపోతున్నాయని తెలిపారు. డిజిటల్ అరెస్టులపై సుప్రీం కోర్టు విచారణ రాష్ట్రాలు తమసమస్యలను కోర్టుముందు ఉంచేందుకు ఒక అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నిఘా విభాగం అదనపు డిజి విజయ్ కుమార్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.



మంగళవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న తుప్పుడు లక్ష్మి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చొరవతో

స్వదేశానికి చేరిన లక్ష్మి

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: బతుకుదెరువు కోసం మస్కట్‌కు వెళ్లి అక్కడ చిక్కుకున్న కొడంగల్‌కు చెందిన తుప్పుడు లక్ష్మి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చొరవతో స్వదేశానికి చేరుకున్నారు. మస్క ట్‌లో తల్లి పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన కుమారుడు రాజు సెప్టెంబరు 29న కెటిఆర్‌ను కలిసి తమ కుటుంబపరిస్థితిని వివరించారు. స్పందించిన కెటిఆర్ నెల రోజుల్లోనే పాస్‌పోర్టు సమస్యను పరిష్కరించి, తల్లిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తానని రాజుకు భరోసా ఇచ్చారు. ఇచ్చినమాట ప్రకారం కెటిఆర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు లేఖ రాయడంతోపాటు అవసరమైన చర్యలు తీసుకున్నారు. దీంతో లక్ష్మి సురక్షితంగా భారత్‌కు తిరిగి చేరుకున్నారు. స్వదేశానికి చేరుకుని కుటుంబ సభ్యులను కలుసుకున్న అనంతరం లక్ష్మి మంగళవారం తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుం బం తీవ్రఆందోళనలో ఉన్న సమయంలో అండగా నిలిచి, కుమారుడికి ఇచ్చిన మాటను నెల రోజుల్లోనే నిలబెట్టుకున్న కెటిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొంటూ ఆమె తీవ్రభావోద్వేగానికి గురయ్యారు.

నిజామాబాద్‌లో స్వీట్స్ షాపులు, ఐస్‌క్రీం, కారా దుకాణాలపై టిజి సేఫ్ దాడులు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్తీ ఆహార వస్తువులతో పాటు నకిలీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఏ ర్పాటైన రాష్ట్ర స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టిజి సేఫ్) మంగళవారం నిజామాబాద్‌లోని స్వీట్స్, కారా, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రా లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.టిజి సేఫ్‌కు చెందిన 14 ప్రత్యేక బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నాయి.

ఈ సందర్భంగా అపరిశుభ్రమైన వాతావరణంలో స్వీట్లు మరియు ఆహార పదార్థాల తయారుచేస్తుండడం, సరైన లైసెన్స్‌లు లేకుండా నడుపుతున్న కొన్ని యూనిట్లు వుండగా వాటిని జప్తు చేశారు. కారా తయారీకి తుప్పు పట్టిన యంత్రాలను వాడుతున్న ఉదంతం వెలుగు చూసింది. కొన్నిచోట్ల ఎలుకలు, ఈగలు, ఇతర కీటకాలు సంచరించడం కనిపించింది. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన యూనిట్లకు షోకాజ్, ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు.

రాప్తాడు ఘటనలో నిందితుని కుడికాలు తొలగింపు

బెంగళూరులో కోలుకుంటున్న బాధితురాలు గోపిక

అనంతపురం (న్యూటౌన్), నవం బరు 3, ప్రభాతవార్త: అనంత పురం జిల్లా రాప్తాడు జిల్లా పరి షత్ ఉన్నత పాఠ శాలలో పదో తరగతి విద్యార్థిని గోపిక పై రంపంతో దాడి చేసిన ఘటనలో నిం దితుడు హేమంత్ కుడి కాలును వైద్యు లు తొలగించారు. మరోవైపు బెం గళూరులోని మణి పాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోపిక ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతోంది. ఆమెకు వెంటిలేటర్‌ను తొలగించినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని, మాట్లాడుతోందని తెలిపారు.



ఆస్పత్రిలో నిందితుడు హేమంత్

నిందితుడు హేమంత్‌కు శస్త్రచికిత్స

పోలీసుల కాల్పుల్లో హేమంత్ కుడికాలికి బుల్లెట్ గాయాలయ్యాయి. దీంతో కాలికి రక్తప్రసరణ నిలిచిపోయి గ్యాంగ్రీన్ ఏర్పడినట్లు వైద్యులు గుర్తిం చారు. ఈ పరిస్థితిని అలాగే కొనసాగిస్తే ఇతర భాగాలకు కూడా ఇన్‌ఫెక్షన్ వ్యాపించి ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అర్ధరాత్రి దాటిన తర్వాత శస్త్రచికిత్స నిర్వహించి మోకాలి కింది భాగాన్ని తొలగించారు.

గోపిక ఆరోగ్యంలో మెరుగుదల

బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోపిక ఆరోగ్యంపై వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని, వెంటిలేటర్‌ను తొలగించామని వెల్లడించారు. ప్రస్తుతం ఆమె మాట్లాడుతున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ వైద్యు లతో మాట్లాడి గోపిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ఉన్న కరెంటు ఇవ్వలేరు.. కొత్త కొనుగోళ్లు ఎందుకు?

7,800 మెగావాట్ల కొత్త కొనుగోళ్ల వెనుక అసలు మతలబేమిటి?

ప్రైవేటు సంస్థలకు పెద్దపీట వేయకుండా జెన్కో,

సింగరేణిని బలోపేతం చేయాలి : మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: అందు బాటులో ఉన్న విద్యుత్తునే ప్రజ లకు సక్రమంగా సరఫరా చేయలేకపోతున్న రాష్ట్ర ప్రభుత్వం.. కొత్తగా వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఎందుకు ఆరాటపడుతోందని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు.రైతుల పొలా లకు కరెంటు అందించడంలో చేతు లెత్తేస్తూ, ప్రైవేటు సంస్థల నుంచి విద్యుత్ కొనుగోళ్లకు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శించడం వెనుక అసలు ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. ఉన్న విద్యుత్తును వినియోగించకుండా, కొత్త కొనుగోళ్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపే ప్రతిపాదనలను ఆమోదించవద్దని విద్యుత్ నియం త్రణ మండలి ఈఆర్‌సీకి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఇఆర్‌సి అభిప్రాయ సేకరణకు హాజరయ్యారు. థర్మల్, సోలార్, హైబ్రిడ్ విద్యుత్తుకు సంబం ధించి మొత్తం 7,800 మెగావాట్ల కొనుగోలు ప్రతిపాదనలపై ఇఆర్‌సి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బీఆర్ఎస్ తరఫున జగదీశ్‌రెడ్డి వాదనలు వినిపించారు. 20 వేల మెగావాట్ల డిమాండ్ అనుకున్నా, అందుబాటులో ఉన్న విద్యుత్తును ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? ముం దుగా దీనికి సమాధానం చెప్పాలి. ఉన్న కరెంటునే ఇవ్వలేని ప్రభుత్వం కొత్తగా కొని ఏం చేస్తుంది?' అని ప్రశ్నించారు. విద్యుత్ కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగించకుండా నిలిపివేస్తున్నారని, మరోవైపు రైతులకు కోతలు విధిస్తున్నారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. 'మళ్లీ 2014కు ముందు నాటి రోజులే వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటకు నీరు పెట్టుకోవాల్సి న రైతు కరెంటు కోసం ఎదురుచూడాల్సి న పరిస్థితిని ఎం దుకు తెచ్చారు? విద్యుత్తు అందుబాటులో ఉన్నా ఇవ్వకపోవడానికి కారణమేమిటి?' అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఈహెచ్‌టీ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల విస్తరణలో పురోగతి లేదని ఆయన ఆరోపిం చారు. గత ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసి వెళ్లినా, వాటిని సమర్థంగా నిర్వహించలేక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. 'ముందుగా ఉన్న విద్యుత్తును ప్రజలకు ఇవ్వండి. రైతులకు కోతలు లేకుండా సరఫరా చేయండి. ప్రభుత్వ విద్యుత్ కేంద్రాలను వినియోగించండి. అవన్నీ పక్కనపెట్టి కొత్త కొనుగోళ్ల పేరుతో ప్రజలపై భారం మోపుతామంటే ప్రశ్నించకుండా ఊరుకోం. ప్రజాప్రయోజనం లేని ఈ ప్రతిపాదనలను ఇఆర్‌సి తిరస్కరించాలి' అని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

రూ.6.78 కోట్ల నకిలీ 500 నోట్లు స్వాధీనం

నలుగురు నిందితులు అరెస్ట్.. మరో ముగ్గురు పరార్

హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), నవంబరు 3 ప్రభాతవార్త : నగర శివారులో భారీ నకిలీకరెన్సీ తయారీ ముఠా గుట్టురట్టయింది. అసలు నోట్లను పోలిన రూ.500 నకిలీ నోట్లను ముద్రించి మార్కెట్‌లో చలామణి చేసేందుకు ప్రయత్నిస్తున్న ముఠాను ఫ్యూచర్‌సిటీ పోలీసులు చాకచక్యంగా పట్టు కున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు, షాద్‌నగర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్‌లో నకిలీనోట్లు తరలిస్తున్న నలుగురు నిందితులు అరెస్టయ్యారు. వారి నుంచి ఏకంగా రూ.6 కోట్ల 78 లక్షల విలువైన నకిలీ రూ.500 నోట్లకట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో విలేరుల సమావేశంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్‌జోషి వెల్లడించారు. నవంబరు 1వ తేదీ రాత్రి విజయవాడకు ఓ ముఠా నకిలీ నోట్లను తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రామోజీ ఫిల్మ్ సిటీ ప్రధాన గేటు ఎదురుగా బాలాజీ ధాబా సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన మారుతి డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా బ్యాగులో రూ.500 నకిలీనోట్ల కట్టలు లభించాయి. నలుగురు వ్యక్తులైన మడుపోజు కర్ణాకర్, చిన్నోళ్ల మాణిక్య రెడ్డి, చెరుకుపల్లి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఫ్యూచర్‌సిటీ కమిషనర్ తరుణ్‌జోషి

రత్నాకర్‌రెడ్డి, కరణం అజయ్‌కుమార్‌లను అరెస్ట్ చేసి విచారించగా కుంట్లూర్‌లోని అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న నకిలీ కరెన్సీ తయారీ కేంద్రం గురించి సమాచారం ఇవ్వగా, దానిలో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన ప్రింటర్లు, ల్యాప్‌టాప్, నోట్ల కటింగ్ యంత్రాలు ఇతర సామగ్రిని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా మహేశ్వరం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు.

ఇన్వెస్ట్ తెలంగాణ ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయాలి

ఉన్నతాధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం సచి వాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించేందుకు చేపడుతున్న కార్యక్ర మాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమలు చేస్తున్న ప్రచార వ్యూహాలు, ప్రముఖ పారిశ్రామి కవేత్తలు, పెట్టుబడిదారులు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపిన అంశాలపై ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. హైదరాబాద్ నగరంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో ఆకర్షణీయమైన హోర్డిం గులు ఏర్పాటు చేయడంతో పాటు, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన, భాగస్వామ్యాన్ని పెంపొందించేలా 10కె రన్, క్రీడా పోటీలు, ఇతర ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌కు హాజరయ్యేందుకు ఆహ్వానాలు అందుకున్న ప్రతినిధులు, ప్రముఖులు, ఇతర ముఖ్య అతిథుల వివరాలను అధికారులు ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, అనుకూల పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమర్థవంతంగా చాటిచెప్పాలని అధికారులను ఆదేశించారు.

బాలుడిపై లైంగికదాడి

హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

నిజామాబాద్ జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లా బాల్కొండలో 12 ఏళ్ల బాలుడిపై లైంగిక దాడికి పాల్పడి దారుణంగా హత్యచేసి న కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. 2024 సెప్టెంబరు 11వ తేదీ సాయంత్రం బాల్కొండలోని చిట్టాపూర్‌కు చెందిన 12 యేళ్ల బాలుడిని అదే గ్రామానికి చెందిన గొర్రెలకాపరి బండి నరేందర్ (24) గణేశ్ విగ్రహాలు చూపిస్తానని మాయమాటలు చెప్పి తనవెంట తీసుకువెళ్లాడు. అదే రోజున ఆ బాలుడిపై గ్రామశివార్లలో జన సంచారంలేని ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడి హత్యచేశాడు. కాగా బాలుడి తల్లి తన కుమారుడు కనిపిం చడం లేదని బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో మరుసటిరోజు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బాల్కొండ పోలీసులు కేసు నమోదుచేసి అనుమాని తుడుగా వున్న నరేందర్‌ను విచారించగా మొదట అతను సరైన సమా ధానం ఇవ్వలేదు. బాలుడు తనతో వచ్చినా వెంటనే వెళ్లిపోయాడని చెప్పా డు. అయితే పోలీసులు తమదైన శైలిలో విచారించేసరికి అతను బాలుడిని తానే చంపానని అంగీకరించాడు. అనంతరం బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం అనంతరం అతని కుటుంబీకులకు అప్ప గించారు. దీంతోపాటు నిందితుడిపై పోక్సో కేసు నమోదుచేసి జైలుకు తరలించారు. దీని తరువాత స్వల్ప వ్యవధిలోనే నిందితుడిపై పోక్సో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ రెండేళ్లకుపైగా సాగింది. దీనిపై పోక్సో ప్రత్యేకకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ మంగళ వారం తీర్పు వెలువరిస్తూ నిందితుడు పరేందర్‌కు బిఎన్ఎస్ 103 (1) ప్రకారం జీవితఖైదు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధిం చారు. జరిమానా చెల్లించనిపక్షంలో ఆరునెలల సాధారణ జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. దీంతోపాటు బిఎన్ఎస్ సెక్షన్ 238 ప్రకారం ఏడేళ్లశిక్షతోపాటు మరో పదివేల రూపాయల జరి మానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరునెలల సాధారణ జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసులో అదనపు పిపిగా నరసింహారెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. కాగా పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్షపడేలా చేసిన పోలీసు అధికారులతో పాటు పిపిని కొత్వాల్ సాయి చైతన్య అభినందించారు.

దియామీర్జా వీడియో అప్‌లోడ్ చేయండి

బాంబే హైకోర్టు ఆదేశాలు

ముంబయి, నవంబరు 3: దీపావళి పండుగపై బాలీవుడ్ నటి దియా మీర్జా చేసిన వీడియోను తొలుత ముంబై మున్సిపాల్టీ వాడుకున్న విషయం తెలిసిందే. కానీ ఆ వీడియోపై రాజకీయ నేతలు వ్యాఖ్యలు చేయడంతో దాన్ని డిలీట్ చేశారు. అయితే ఇవాళ ముంబై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. దియా మీర్జా యాడ్‌ను బీఎంసీ అకౌంట్‌లో పునరుద్దరించాలని హైకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ కేసు విచారణ సందర్భంగా కోర్టు స్పందిస్తూ భారత దేశం సెక్యులర్ దేశమని పేర్కొన్నది. పర్యావరణహితంగా దీపావళిని జరుపుకోవాలని దియా మీర్జా తన వీడియోలో కోరింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉటంకిస్తూ ఆమె తన వీడియోలో పబ్లిక్ రోడ్లపై బాణాసంచా పేల్చరాదు అని దియా పేర్కొన్నది. ఆ వీడియోపై బీజేపీ నేతలు సీరియస్ అయ్యారు. ముంబై బీజేపీ చీఫ్ అమీత్ సత్నం ఆ వీడ యోపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో బీఎంసీ అకౌంట్ నుంచి ఆ వీడియోను డిలీట్ చేశారు.

ఎపి లిక్కర్ స్కాంలో అంబటి రాంబాబుకు ఇడి సమన్లు

హైదరాబాద్‌లో నేడు విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: ఎపిలో వైసిపిహయాంలో సంచలనం రేపిన లిక్కర్ స్కాంకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో విచారిస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మంగళ వారం నాడు నోటీసులు జారీ చేసింది. దీనికి సంబంధించి బుధవారం నాడు విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో హాజ రు కావాలని ఈడీ ఆదేశించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా టెండర్ల విధానాన్ని మార్చడం ద్వారా భారీగా అక్రమాలు జరిగా యని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని ఆరోపణలు రావడం తెలిసిందే. దీనిపై ఓ వై పు ఎపి సిఐడి నమోదు చేసి విచారిస్తుండగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ వేరుగా దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలోనే అంబటి రాంబాబుకు గతంలో రెండుసార్లు నోటీసులు జారీ కాగా అనారోగ్య కారణాలతో ఆయన గైర్హాజర్ అయ్యారు. తనకు ఇటీవల గుండెకు స్టెంట్లు వేశారని, ఆరో గ్యం కుదుట పడ్డాక విచారణకు తప్పక హాజరవుతానని అంబటి గతంలో ఈడీకి సమా చారం ఇచ్చారు. ఈడీ నోటీసుల వెనుక రాజకీయ కక్ష సా ధింపు ఉందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో అంబటి అనుచరులుగా భావిస్తున్న మర్రి సుబ్బారెడ్డి, రాయపాటి పురుషోత్తంలను ఈడీ ఇప్ప టికే సుదీర్ఘంగా విచారించింది. బుధవారం విచారణకు పాన్‌కార్డ్, ఆధార్, పాస్‌పోర్ట్‌తోపాటు 2019 నుంచి కుటుంబసభ్యుల పేరిట ఉన్న కంపెనీలు, బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకురావాలని ఇడి నోటీసుల్లో పేర్కొంది.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మాపై ఉంచిన బాధ్యత : ఎపి మంత్రి నారా లోకేష్

విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గెలుపుగా మాత్రమే కాకుండా, మాపై ఉంచిన మరింత పెద్ద బాధ్యతగా భావిస్తున్నామని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. రెండున్నరేళ్లుగా ప్రజా ప్రభుత్వం సుపరిపాలనకు ప్రజలు అందించిన ఆశీర్వాదంగా ఈ తీర్పును స్వీకరిస్తున్నాం.ఈ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు. మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. ఇక అందరి దృష్టి ప్రజాసేవపైనే ఉండాలి. గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవలందించాలి. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మన ముందున్న అసలైన బాధ్యత. ఈ తీర్పు మరింత వినయంతో, మరింత బాధ్యతతో పని చేయాలనే సంకల్పాన్ని ఇచ్చింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అంకితభావంతో పనిచేస్తాం. ప్రజాసేవ, రాష్ట్ర ప్రగతి ప్రజాప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తామన్నారు.

బంగారం వేలం నోటీసు

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - 4వ ఫ్లోర్, బజాజ్ ఫిన్సర్వ్ హౌస్, పూణే-అహ్మద్నగర్ రోడ్ నుండి విరామం, విమాన్ నగర్, పూణే - 411014

BAJAJ FINANCE

రుణగ్రహీత(లకు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కింద పేర్కొన్న రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మరియు/లేదా అవసరమైన మార్జిన్ సమకూర్చడంలో విఫలమయ్యారు. ఈ కారణంగా, రుణ చెల్లింపునకు భద్రతగా రుణగ్రహీతలు అందించిన బంగారం కింది నిబంధనలకు లోబడి, "ఎలా ఉందో అలాగే, ఎక్కడ ఉందో అక్కడే" అనే ప్రాతిపదికన వేలం వేయబడుతుంది: 1. బంగారం వివరాలు, స్థూల బరువు మరియు బిడ్డర్లకు వర్తించే నిబంధనలు మరియు షరతులతో సహా ఈ పబ్లిక్ నోటీసు పూర్తి వివరాలను తెలుసుకోవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి 2. బిడ్డర్లు వేలం జరిగే రోజు లేదా అంతకుముందు ఆన్‌లైన్ బదిలీ ద్వారా ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD)గా ₹25,000/- తప్పనిసరిగా జమ చేయాలి; 3. వేలం జరిగే ప్రదేశంలో ఉదయం 10 గంటలకు చెల్లుబాటు అయ్యే గుర్తింపు మరియు చిరునామా రుజువులతో స్వయంగా హాజరు కావడం తప్పనిసరి. 4. ఎప్పటికప్పుడు సవరించబడే RBI ఆదేశాల ప్రకారం రిజర్వ్ ధర నిర్ణయించబడుతుంది. 5. మొదటి వేలాన్ని నిర్వహించడం లేదా పూర్తి చేయడం సాధ్యం కాకపోతే, ఇక్కడ పేర్కొన్న తేదీన రెండవ వేలం నిర్వహించబడుతుంది. రెండవ వేలాన్ని 19, డిసెంబర్, 2026, ఇక్కడ పేర్కొన్న తేదీన మూడవ వేలం నిర్వహించబడుతుంది 23, డిసెంబర్, 2026. వేలం తేదీలో ఏదైనా మార్పు జరిగితే అది వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది.బిడ్ సమర్పణను పై నిబంధనలకు అంగీకారంగా పరిగణిస్తారు.ఏవైనా సందేహాలుంటే సంప్రదించండి: WECARE@BAJAJFINSERV.IN

మొదటి వేలం తేదీ: 09-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26

అచ్చంపేట్ - లింగాల ఎక్స్ రోడ్; PJH2SGL46990080. ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL99459195, 00341000, 01568732, 02337473, 03490638, 03511889, 49193262, 04479101, 04682422. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL98472131, 04450977, 04406657. భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PEK5SGL99426575, 99947045, 00256145, 01599944. బైంసా - నిర్మల్ రోడ్; PPA4SGL45770670, 98290026, 98633033, 99499139, 99392825, 46707360, 00480744, 47165925, 47147193, 47319450, 01118034, 01061017, 01194792, 47873316, 02349831, 02333670, 48837871, 48838291, 03969119, 04083218, 04470406. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL46488276, 99981527, 00542868, 04447212. భూపాలపల్లి - మెయిన్ రోడ్; PCW2SGL25092380, 45601217, 99389661, 01547624, 02698647, 02716180, 49429474, 04732255, 49825440, 49827444, 04976594. దేవరకొండ - మెయిన్ రోడ్; PSK2SGL104901973. దుబ్బాక్ - బైపాస్ రోడ్; PUF3SGL98628520, 99745238, 02052636. గోదావరిఖని - కళ్యాణ్ నగర్; PEK6SGL89470406, 02721441, 03262810, 04505225, 04410576. పరిగి - బహార్‌పేట్; PMK2SGL35366882, 99758552, 01565921, 01550163, 02332834, 02395092. సిద్దిపేట్ - మెదక్ రోడ్; PGM8SGL35490155, 45612437, 98505024, 99714450, 00712495, 00685174, 01553060, 48097068, 02349411, 02725717, 03010041, 03041720, 48827997, 03242089, 03287308, 03500221, 03480878, 04067640, 49986389. **మొదటి వేలం తేదీ: 10-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL88193076, 00296810, 01599684, 02379248, 02367745, 48331550, 49143889. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL86612236, 99412005, 02114452, 03041587, 03560294, 03502079, 49122318, 49962067. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL35659401, 88646229, 90187212, 90492941, 98079584, 98306018, 99361533, 99487092, 99995652, 99976750, 01157044, 01636250, 02795570, 02804229, 48831481, 03321563, 03749970, 04954592, 04914802. హుస్నాబాద్ - అక్కన్నపేట్ చౌరస్తా; PCW5SGL99983632, 02984756, 03976360. హుజూరాబాద్ - వరంగల్ రోడ్; PJH1SGL45625332, 98357994, 98293748, 99979525, 00493014, 00702471, 01903650, 02361995, 02698190, 03016709, 04100004, 04492746. హైదరాబాద్ గచ్చిబౌలి - బీజీఎల్; PTW2SGL101169634. ఇబ్రహీంపట్నం - మైన్ రోడ్; POC5SGL100446461, 03787026. జగిత్యాల - బీజీఎల్; PTO5SGL100710420, 03296397. జమ్మికుంట - బస్ స్టాండ్; PSP7SGL98163057, 98641947, 99965868, 00470162, 01855567, 02060505, 02040790, 02094122, 02373227, 03825488, 04953606. జనగాం - బాలాజీ నగర్; PCW7SGL98676290, 00242692, 01138456, 02089567, 02828184, 03793018, 04984390. షాద్‌నగర్ - వెంకటేశ్వర కాలనీ; PCX7SGL87723725, 45907720, 46001305, 99676936, 01547392, 48592799, 48601005, 49297695, 49301522. **మొదటి వేలం తేదీ: 11-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL97926197, 98160548, 98298948, 98628216, 46131731, 99469559, 99481333, 99415068, 00755196, 00720313, 01074142, 01607861, 02123154, 02093145, 02304879, 02711009, 02775565, 02788169, 02971268, 03046602, 03291578, 04041709, 04384329. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; PB6QSGL88715724, 88859847, 97931213, 45742103, 98508978, 98642210, 99825691, 99981934, 00050499, 99976959, 00713643, 01147791, 01556563, 01805946, 01845678, 02742968, 03001714, 03528662, 49151335, 03809553, 49296262, 03979942, 04505218, 04707434, 04708713, 04747523, 04751347, 04686563. కామారెడ్డి - విద్యా నగర్; PKQ4SGL101626207, 01551523, 47934340, 03062565, 02991297, 03279501. కాజీపేట - మెయిన్ రోడ్; POH7SGL98277888, 00233573, 02409998, 03046564, 04503408, 04461012, 04926275. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL35815453, 37997993, 98171133, 02681452, 04387981, 04427883. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL16626580, 16730533, 35365263, 36368731, 86580403, 86577185, 88011361, 89906285, 90050790, 99682071, 99700909, 99687952, 00228157, 48791267, 03342730, 49314075, 49420740. శంషాబాద్ - బీజీఎల్; POA8SGL87996818, 38638878, 88645613, 88657184, 88657393, 88702733, 89724854, 45776263, 98536469, 99366080, 99359916, 99683306, 46735171, 99999940, 47735093, 01596339, 01563582, 47872245, 01797344, 02339670, 03570724, 03749878, 03732070, 03811675, 49334598, 04965970, 04915119. **మొదటి వేలం తేదీ: 12-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** కరీంనగర్ - బీజీఎల్; PTN1SGL101199735, 04502230. ఖమ్మం - మెయిన్ రోడ్; PQT5SGL99514451, 99681177. ఖానాపూర్ - వివేకానంద విగ్రహం; PQG1SGL37026863, 86578799, 38506321, 88663976, 88658174, 97946751, 98328936, 98487303, 46003153, 98632995, 98622077, 99703065, 99714953, 01618891, 01633783, 01588262, 01642471, 01569571, 01850386, 02076826, 02137627, 02337596, 02719211, 02805607, 03275527, 03727116, 49434390, 04499031, 04444664, 04503465, 49664852, 04720205, 04979053, 04981515, 04991785, 49957538. కొండ - మల్లేపల్లి సాగర్ రోడ్; PJV4SGL90537887, 98538491, 00529404, 00565818, 00535646, 00699476, 02288891, 03062156, 03489398, 03981026. కోరుట్ల - బీజీఎల్; PNU4SGL45886846, 45902769, 47027911, 00511417, 03025632. కోస్గి - శివాజీ చౌక్; PJH6SGL17760149, 45738980, 98658505, 01833988, 03496109, 04090776. కొత్తగూడెం - మధుర బస్తీ; PEJ5SGL100544590, 03068823, 04927678. మహబూబ్‌నగర్ - తెలంగాణ చౌరస్తా; PMJ9SGL88679174, 98113313, 98127850, 98158291, 45898405, 98616921, 46701576, 46698112, 99970279, 01172872, 01609615, 48023472, 02142785, 02337506, 03052227, 03482220, 04003342, 03977132, 49412632, 49835393, 04921236. మహబూబ్‌నగర్ - జడ్చర్ల; POI2SGL89716773, 90190600, 40188856, 98071753, 99523022, 99364631, 00000761, 48359544, 04974828. నర్సంపేట - జై శ్రీ థియేటర్; PCX3SGL99438957, 99967786, 00503701, 00449041, 00775522, 47298447, 01110274, 01570044, 03355702, 49151956, 03776747, 49823543. **మొదటి వేలం తేదీ: 14-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; PCW8SGL99481049, 47622735, 02822596, 03050022. మణుగూరు - అశోక్ నగర్; PCX1SGL100490704, 03728364. మెదక్ - టీఎల్ బ్రాహ్మణ స్ట్రీట్; PCX2SGL98668466, 00077865, 01603437, 01601851, 01839995, 03039480, 04523253, 04699326. మెట్‌పల్లి - మెయిన్ రోడ్; PEF7SGL15531492, 18033931, 45753533, 45756824, 47063308, 47557002, 48080283, 02058703, 02323663, 02981330, 48978119, 03772306, 49276251, 04029750, 04477965, 04698492. మిర్యాలగూడ - బీజీఎల్; PNT9SGL88481396, 97926597, 98356669, 98335441, 98372298, 46501909, 99781199, 99994709, 00342945, 00489347, 01103243, 01101757, 03077981, 03489072, 03801325, 04060473, 04696961, 04729707. ములుగు - గాంధీ చౌక్; PJV5SGL35821722, 36536034, 88487312, 98166154, 45798480, 45874005, 99802679, 99994720, 00008610, 01644551, 02041700, 02787352, 02842906, 02761506, 03048558, 03001683, 03255092, 49001644, 03494611, 04005362, 04957219. నాగర్ కర్నూల్ - బీజీఎల్; PNY5SGL98141368, 99365348, 00464893, 00678823, 01098434, 02083444, 48993499. నల్గొండ - ఆర్‌పీ రోడ్; PNT8SGL101156008, 01895826. నారాయణఖేడ్ - బీదర్ రోడ్; PSK3SGL101906296, 03280464, 04028686. నారాయణపేట్ - నర్సిరెడ్డి చౌరస్తా; PJH5SGL17476152, 98474783, 98676163, 98651243, 99501247, 00040023, 47322769, 02740999, 03799740. వరంగల్ - స్టేషన్ రోడ్; PO4ISGL99993701, 02142576. **మొదటి వేలం తేదీ: 15-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** కరీంనగర్ - మంకమ్మతోట; POH8SGL87374245, 89206757, 98342796, 00081287, 02751824, 03032996. నిజామాబాద్ - వినాయక్ నగర్; PCX5SGL45608749, 98522385, 98550371, 01836831, 01795898, 02299858, 03304150. పాల్వంచ - కేపీఎస్ రోడ్; PPE3SGL98336013, 46673296, 02853343, 04724872, 04736507. పర్కల్ - బస్ స్టాండ్; PJG8SGL90202068, 98136705, 98517161, 98624839, 00551216, 47594401, 47579577, 47712518, 47717516, 01595878, 01614901, 01831084, 01831168, 02800854, 48628398, 03260553, 03257293, 03226986, 49002895, 03559642, 03767631, 49336964, 49330647, 04703588, 04910692, 49977568, 49969287. పటాన్‌చెరు - మేధా హాస్పిటల్ రోడ్; PMT4SGL37316570, 87348869, 88523613, 99734122, 99787468, 99968875. పటాన్‌చెరు - బీజీఎల్; PY29SGL14020987, 99692842, 00493990, 00517925, 00500714, 01845751, 03239968, 03258971, 03972380, 04008968. పెద్దపల్లి - బీజీఎల్; PTZ2SGL98682808. పెద్దపల్లి - సుభాష్ నగర్; PEO3SGL17901098, 28319225, 29078763, 86561783, 89286910, 89983680, 90214036, 90440899, 97918905, 98351510, 98467335, 98461268, 98541497, 46133101, 99821630, 99748911, 99757924, 99778668, 00522938, 00504579, 00519925, 00542759, 00499615, 00769546, 01184688, 01119139, 01894040, 02315820, 02785088, 03039050, 03976320, 04439620, 04695383, 04757504, 04728637, 04950597. రామాయంపేట్ - సిద్దిపేట్ రోడ్; PTR6SGL98095650. సదాశివపేట్ - రావయ్య నగర్; PCX6SGL89929335, 99437580, 02357809, 02997779, 03726452, 04008600. శంకర్‌పల్లి - హైదరాబాద్ రోడ్; PUF6SGL98488188, 01866588, 02693068, 04425915. వరంగల్ - సుబేదారి; PB55SGL99730300, 00013172, 49412146, 04910198. **మొదటి వేలం తేదీ: 16-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** మంచిర్యాల - సీసీసీ కార్నర్; PTC2SGL98508533, 99757567, 00281238. సంగారెడ్డి - ఓల్డ్ బస్ స్టాండ్; PJG6SGL46723880, 00478672, 00461304, 04747569. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL36288194, 88627042, 03841184, 04927642. శంషాబాద్ - మధుర నగర్; PSK5SGL97907668, 98625303, 04481434. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL97891583, 98079905, 45731785, 98361934, 45881708, 98463776, 98465878, 99471189, 47189508, 00712112, 01108146, 01558707, 01796130, 02101379, 02731742, 03038753, 03037072, 49145900, 50006418, 50013421. సూర్యాపేట్ - గాంధీ విగ్రహం; PJG4SGL45899104, 00536654, 48617179, 04408242, 04417517, 04955220. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; PGP7SGL97879689, 99762341, 01575375, 04387600. **మొదటి వేలం తేదీ: 17-12-26, రెండవ వేలం తేదీ: 19-12-26 మరియు మూడవ వేలం తేదీ: 23-12-26** మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; PCW9SGL17788853, 99375470, 99996359. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL24272130, 35319237, 87339618, 89307865, 98103384, 98138747, 98497631, 98662351, 47288499, 47772651, 01856472, 02744601, 03233811, 49155873, 04037215, 04730070, 04735210, 04714374. తొర్రూర్ - వరంగల్ రోడ్; PJH3SGL98074436, 00507598, 02109591, 02973773, 03538295, 03994285, 04746930. తుర్కయంజాల్ - రాఘవేంద్ర నగర్; PLP1SGL99500738, 01145207, 48959769. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL38003402, 87775632, 88405283, 39355731, 39650765, 98113228, 98096676, 98118591, 99756122, 00042368, 00473943, 47281945, 47589179, 47733142, 01580642, 02311117, 02327233, 03000308, 03773169, 04057206, 04708688. వరంగల్ - పోచమ్మమైదాన్; PTK6SGL98488780. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL35508351, 98299715, 98349562.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

సేవా కార్యక్రమాలకు జాయ్ అలుక్కాస్ రూ.100 కోట్ల కేటాయింపు

డాక్టర్ జాయ్ అలుక్కాస్ 70వ జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు ప్రారంభించిన కేరళం సిఎం వి.డి.సతీశన్

కొచ్చి, నవంబరు 3: దేశవ్యాప్తంగా పేదలు, నిరుపేదలు, సామా జికంగా వెనుకబడిన వర్గాలకు మరింత సహాయం అందించ డంతో పాటు సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు జాయ లుక్కాస్ గ్రూప్ రూ.100 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటిం చింది. ప్రముఖ అంతర్జాతీయ ఆభరణాల సంస్థ జాయలుక్కాస్ గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ 70వ జన్మదిన వేడుకల సందర్భంగా కేరళం ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ ఈ అంశం ప్రకటిం చారు. ఈ నిధులను సేవా కార్య క్రమాల విస్తరణ, మౌలిక సదుపాయాల బలోపేతం, అవ సరంలో ఉన్న వర్గాలకు ఆర్థిక సహా యం అందించేందుకు వినియోగించనున్నారు. ఆర్థికం గా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు గృహ నిర్మాణం, బాలికల విద్య, వృద్ధుల సం రక్షణ, పేదలకు వైద్యసహాయం, మహిళా సాధికారత, పర్యా వరణ పరి రక్షణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.



డాక్టర్ జాయ్ అలుక్కాస్ 70వ జన్మదిన వేడుకల సందర్భంగా రూ.100 కోట్ల సేవా కార్యక్రమాలను ప్రారంభిస్తున్న కేరళం ముఖ్యమంత్రి వి.డి. సతీశన్. చిత్రంలో జాయలుక్కాస్ గ్రూప్ డైరెక్టర్ జాలీజాయ్ అలుక్కాస్, సిఇఒ జాన్‌పాల్ అలుక్కాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఆంథోనీజోస్, థామస్ మాథ్యూ, డైరెక్టర్లు సోనియా అలుక్కాస్, మేరీ ఆంటోనీ, ఎల్సా జాయ్ అలుక్కాస్ తదితరులు

డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సమ్మిళిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయడమే జాయలుక్కాస్ లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన అనేక సేవా కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేశామని, రాబోయే సంవత్సరాల్లో మరింత విస్తృత స్థాయిలో పేదల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నామని వెల్లడించారు. జాయ లుక్కాస్ గ్రూప్ దేశవ్యాప్తంగా డయాలసిస్ రోగులకు ఆర్థిక సహాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచిత పేస్‌మేకర్లు, ఇతర వైద్య సహాయాన్ని అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 550కు పైగా ఇళ్ల నిర్మాణానికి సహకారం అందించింది. జాయ్ ఆఫ్ హోప్ స్కాలర్‌షిప్ కార్య క్రమం ద్వారా అనేకమంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తోంది. పర్యా వరణ పరిరక్షణ కోసం జాయ్ ఫర్ ఎర్త్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. వరదలు, కోవిడ్19 మహమ్మారి, కొండచరియలు విరిగిపడిన ఘటనలు వంటి విపత్కర పరిస్థితుల్లోనూ బాధితులకు సంస్థ సహాయం అందించింది. కొచ్చిలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ జాయ్ అలుక్కాస్ 70వ జన్మదిన వేడుకలకు సినీ, వ్యాపార, రాజకీయ, సామాజిక, సాం స్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

సినీ ప్రముఖులు మమ్ముట్టి, దిలీప్, కుంచాకో బోబన్, నదీర్షా, ఆంటోనీ పెరుంబావూర్, మెజీషియన్ గోపీనాథ్ ముతుకాడ్, వ్యాపారవేత్తలు కొచ్చౌసెఫ్ చిట్టిలప్పిల్లి, గోకులం గోపాలన్, టి.ఎస్. పట్టాభిరామన్, నవాస్ మీరాన్; మంత్రి మోన్స్ జోసెఫ్, ఎంపీ హిబీ ఈడెన్, ఎమ్మెల్యేలు ఉమా థామస్, టి.జె. వినోద్, రాజన్ పి.పల్లన్, కొచ్చి మేయర్ వి.కె. మిని మోల్, త్రిసూర్ మేయర్ డాక్టర్ నిజీ జస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.

న- గోల్డ్‌స్మిత్

జల దోపిడికి చెక్!

చావుకు పెడితే గానీ లంఖనానికి రాదన్నది సామెత. ఇప్పుడు బోరు బావుల విషయంలో ప్రభుత్వం ఆ దిశగా అడుగు వేయడం మంచి నిర్ణయమే . తెలంగాణలో భూగర్భ జలాలు, భూమి, చెట్ల పరిరక్షణ చట్టం ప్రకారం బోరుబావుల తవ్వకాలపై కఠినమైన నిబంధనలు, నిషేధాలు అమలులో ఉన్నాయి. అయినా ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్నో బోర్లు తవ్వేసారు. ఇంతకాలం ఎవరూ అడ్డుకున్న దాఖలాలు లేవు. అతిగా నీటిని తోడేసిన ప్రాంతాలు లేదా రాష్ట్ర భూగర్భ జల శాఖ ఒక ప్రాంతాన్ని లేదా గ్రామాన్ని "డార్క్ జోన్" లేదా "అతిగా వాడబడిన ప్రాంతం"గా ప్రకటిస్తే, అక్కడ కొత్తగా బోరు బావులు తవ్వడంపై పూర్తి నిషేధం ఉంటుంది. అయినా ఉచిత కరెంటు ఇచ్చినప్పటించీ మరెన్నో బావులు తవ్వేశారు. దేనికీ నియంత్రణ లేకపోవడం ఇప్పటికి ప్రధాన సమస్యగా మారింది. తెలంగాణలో భూగర్భ జలాలు, భూమి , చెట్ల పరిరక్షణ చట్టం ప్రకారం బోరుబావుల తవ్వకాలపై కఠినమైన నిబంధనలు, నిషేధాలు అమలులో ఉన్నాయి. ప్రభుత్వ లేదా ఉమ్మడి తాగునీటి బావి/బోరు బావికి 250 మీటర్ల బోరుబావుల తవ్వకాలపై ప్రభుత్వం నిబంధనలు లేదా నిషేధం విధించడం శాస్త్రీయంగానను, పర్యావరణపరంగా సరియైన చర్యే. భూగర్భ జలాలు మన భవిష్యత్తు తాగునీటి, ఇతర అవసరాలకు ఉపయోగపడతాయి, కానీ అది మనం నీటిని ఎంత బాధ్యతాయుతంగా తిరిగి భూమిలోకి రీఛార్జ్ చేస్తున్నామనే అంశంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఇటీవలి గణాంకాల ప్రకారంభూగర్భ జలమట్టం కొన్ని నెలల వ్యవధిలోనే 6 మీటర్ల నుండి ఏకంగా 12.75 మీటర్ల కంటే లోతుకు పడిపోయింది. నగరాల్లో వ్యాపార సముదాయాలు, నిర్మాణాలు, శివారు ప్రాంతాల వల్ల కాంక్రీట్ మయమైపోయి, వర్షం పడినా ఒక్క బొట్టు నీరు కూడా భూమిలోకి ఇంకకుండా డ్రెయిన్లలో కొట్టుకుపోతోంది. తెలంగాణ వ్యాప్తంగా ఓవర్‌ఎక్స్‌ప్లాయిటెడ్ ప్రాంతాల్లో మున్సిపల్ పరిధుల్లో ప్రభుత్వం బోరుబావుల తవ్వకాలపై పరిమితులు విధించింది. గ్రామీణ ప్రాంత రైతులు ఆదిలో "మా భూమిలో మేము బోరు వేసుకుంటే ప్రభుత్వానికి ఏంటి?" అని ఆగ్రహం వ్యక్తం చేసేవారు. కానీ దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణం తెలియక పోవడమే వారి కోపానికి ఆధారం.నేలలో ఉండే నీటి నిల్వలు అక్విఫర్లు రీఛార్జ్ అయ్యే సమయం కంటే వేగంగా నీటిని బయటకు తీస్తే, ఆ భూగర్భ పొరలు శాశ్వతంగా ఎండిపోయి కుంగిపోతాయి. ప్రభుత్వ తాగునీటి బోరుకు లేదా ఉమ్మడి మూలానికి 250 మీటర్ల పరిధిలో కొత్త బోర్లు వేస్తే, ఊరందరికీ తాగునీరు అందించే బోరు ఎండిపోతుంది. అందుకే ఈ నిషేధం సమాజ శ్రేయస్సు కోసం అవసరం. నిర్మాణ రంగానికి లేదా నీటి ట్యాంకర్ల వ్యాపారానికి భూగర్భ జలాలను అపరిమితంగా తోడకుండా, రీసైకిల్ చేసిన నీటిని మాత్రమే వాడేలా ప్రోత్సహించడానికి ఈ నిర్ణయాలు దోహదపడతాయి.

భూగర్భ జలాలను భవిష్యత్తు అవసరాలకు కాపాడుకోవాలంటే మనం చేయాల్సిన పనులు ప్రతి ఇంట్లో బహిరంగ ప్రదేశాల్లో వర్షపు నీటిని ఇంకించే గుంతలు ఏర్పాటుచేస్తేనే ఎండిపోయిన బోర్లు కూడా మళ్లీ జీవం పోసుకుంటాయి. అధికనీరు అవసరమయ్యే వరి సాగుకే పరిమితంకాకుండా, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, చిరుధాన్యాల వైపు రైతులు మళ్లాలి. బిందు, తుంపర సేద్యం పద్ధతులను అవలంబించి నీటి వృధాను 50 శాతం వరకు తగ్గించవచ్చు. బోరుబావుల తవ్వకాలపై విధించే నిషేధంప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాక, మన ముందర ఉన్న నీటి సంక్షోభం నుండి భూగర్భ జలాలను కాపాడటానికే. నీటిని తోడే వేగానికి, నీరు నేలలో ఇంకే వేగానికి మధ్య సమతుల్యత పాటిస్తేనే తెలంగాణ భూగర్భ జలాలు రాబోయే తరాల తాగునీటి, సాగునీటి అవసరం తీర్చగలవు.తాజాగా హైదరాబాద్, దాని శివారు ప్రాంతాల్లో అక్రమంగాభూగర్భ జలాలను తోడేస్తూ సాగిస్తున్న నీటి వ్యాపారంపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లువేసి,నీటిని ట్యాంకర్ల ద్వారా అమ్ముకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం చేపట్టిన భారీ భాగంగా తెల్లాపూర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 7అక్రమ బోర్‌వెల్‌లను పైపులతో సహా తొలగించి, వాటిని పూర్తిగా పూడ్చివేసింది. అలాగే, నీటి నిల్వ కోసం నిర్మించిన 6 భారీ వాటర్ సంపులను కూడా అధికారులు ధ్వంసం చేశారు. నీటి రవాణాకు ఉపయోగిస్తున్న ట్యాంకర్లను సీజ్‌చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా కాపాడటంతో పాటు, స్థానిక ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా చూసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా నీటి ట్యాంకర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, తమ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వాసులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో హైడ్రా ఈ చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా చెరువులు, కుంటల సమీపంలో జరుగుతున్న అక్రమ నీటి దందాను పూర్తిగా అరికట్టాలనివారు కోరుతున్నారు. అనుమతులు లేని బోర్లపై నిఘా కొనసాగించేందుకు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ నిర్ణయాలు దోహదపడతాయి. రాష్ట్రంలో సగటున భూగర్భజలాలు 8.28 మీటర్ల లోతులో ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్ మహానగరంలో భూగర్భజలాల మట్టాలు అడుక్కిపోవడంతో ఏలినవారు ఉలిక్కిపడి ఆగమేఘాల మీద నిబంధనల అమలు పట్ల కఠినంగా ఉండాలని నిర్ణయించడం చెప్పుకోదగిన మార్పు. గత యేడాది ఇదే సమయంలో ఉన్నా నీటి మట్టాలతో పరిశీలిస్తే ఆందోళనకరంగా ఉండటమే సమస్య మూలాల్లోకి వెళ్లాల్సి వచ్చింది.

ఆన్‌లైన్ స్వేచ్ఛకు సంకెళ్లు ఇంకానా?

శాటిలైట్ కనెక్టివిటీని విస్తరించాలి. డిజిటల్ భద్రతను బలోపేతం చేయాలి. 2027లో జరిగే ఐటియు ప్రపంచ రేడియో కమ్యూనికేషన్ సదస్సులో అత్యవసర శాటిలైట్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందుబాటు కోసం ప్రభుత్వాలు వాదించాలి. అధిక ప్రమాదం ఉన్న వాతావరణంలో పనిచేస్తున్న పాత్రికేయులు, మానవ హక్కుల పరిరక్షకుల కోసం దాతలు డిజిటల్ భద్రతా శిక్షణకు, త్వరిత ప్రతిస్పందన సహాయ లైన్‌లకు మద్దతు ఇవ్వడం కొనసాగించాలి. నిజంగా గోప్యతను కాపాడుతూ, సైబర్ సెక్యూరిటీ ముప్పులను తగ్గించే వయో నిర్ధారణ పద్ధతులను అభివృద్ధి చేయడానికి నిధులు సమకూర్చేవారు సాంకేతిక పరిశోధనలో పెట్టుబడి పెట్టాలి. విధాన రూపకర్తలు గోప్యతా చట్టాలలో పిల్లలకు ప్రత్యేకమైన రక్షణలను బలోపేతం చేయాలి.




సిహెచ్. నరేంద్ర

సంవత్సరాలుగా, ప్రపంచంలోని అత్యంత నిరంకుశ ప్రభుత్వాలు తమ దేశాల్లోని ప్రజలను ప్రపంచఇంటర్నెట్ నుండి వేరు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ దృగ్విషయాన్ని 'ఇంటర్నెట్ ఫ్రాగ్మెంటేషన్' (ఇంటర్నెట్ విచ్ఛిన్నం) అని పిలుస్తారు. ఈ కవరేజ్ కాలంలో, నిరంకుశ పాలకులు కఠినమైన సెన్సార్‌షిప్ చర్యలను విధించి, ప్రజలు వాటిని అధిగమించకుండా నిరోధించడంతో ఈ ప్రయత్నాలు మరింత వేగవంతమయ్యాయి. వివిధ భావజాలాలకు చెందిన ప్రభుత్వాలు ప్రజలు ఆన్‌లైన్‌లో సమాచారాన్ని పొందే, తమను తాము వ్యక్తీకరించుకునే విధానాలపై కొత్త అడ్డంకులను సృష్టిస్తుండటంతో, ఇంటర్నెట్ స్వరూపంమారుతోంది. ఏఐ సృష్టించిన కంటెంట్ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల విధానకర్తలు సంకుచితమైన విధానాలను అవలంభిస్తున్నారు. అర్థవంతమైన సమస్యలను పరిష్కరించినప్పటికీ, కొన్ని దేశాలలో వారి జోక్యం పరిధిని మించిపోయిందనే ఆందోళనలను రేకెత్తించారు. విధానకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరిగే నకిలీ గుర్తింపు, వేధింపులు, బాలల రక్షణను పరిష్కరించడానికి చర్యలను ముందుకు తెచ్చారు. ఈసంకుచితంగా రూపొందించిన చట్రాలు నిర్దిష్ట విధానపరమైన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వ అధికారులు కొన్ని చట్టాలను దుర్వినియోగం చేసి, ఆన్‌లైన్ భావప్రకటనా స్వేచ్ఛను అరికడుతున్నారు. ఫ్రీడమ్ హౌస్ తాజాగా విడుదల చేసిన 'ఫ్రీడమ్ ఆన్ ది నెట్ 2026: సీస్మిక్ షిఫ్ట్స్ ఆన్ ది గ్లోబల్ ఇంటర్నెట్' అనే కొత్త నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ స్వేచ్ఛవరుసగా 16వ సంవత్సరం కూడా క్షీణించింది. అంచనా వేసిన 38 దేశాలలో 16 దేశాలలో పరిస్థితులు మరింత దిగజారగా, కేవలం 8దేశాలలో మాత్రమే మెరుగుపడ్డాయి. ప్రపంచ ఇంటర్నెట్ నుండి ప్రజలను వేరుచేయడానికి నిరంకుశ ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు,ఆన్‌లైన్ యాక్సెస్ కోసం వయోపరిమితిని విస్తరించడం,ఏఐ సృష్టించిన కంటెంట్‌ను నియంత్రించే చట్టాలను ఆయుధాలుగా మార్చడం వంటివి భావప్రకటనా స్వేచ్ఛకు,సమాచారప్రాప్తికి కొత్త అడ్డంకులను సృష్టిస్తున్నాయి. 'ఏజెంటిక్ ఏఐ ఇంటర్నెట్‌ను మార్చివేస్తుందని వాగ్దానం చేస్తోంది' అని ఫ్రీడమ్ హౌస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేమీ ఫ్లై పేర్కొన్నారు. 'నిరంకుశ శక్తులు ఇప్పటికే ఏఐని ఆయుధాలుగా వాడుతున్నాయి. ఈముప్పులను ఎదుర్కోవడానికి, అణచివేత సమాజాలలో స్వేచ్ఛను వేగవంతం చేయడానికి ముందువరుసలో ఉన్న కార్యకర్తలకు, స్వాతంత్ర్య సమరయోధులకు అత్యాధునిక సాంకేతికతలు అందుబాటులో ఉండేలా మనం నిర్ధారించుకోవాలి. ఏఐ యుగంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రాథమిక హక్కులను పరిరక్షించే ప్రయత్నాలు చట్టబద్ధమైన భావప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయకుండా ప్రజాస్వామ్య దేశాలు చూసుకోవాలి' అని తెలిపారు. ఇరాన్, రష్యాలలో, విస్తృతమైన ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు, సెన్సార్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లకు ప్రభుత్వమద్దతుగల ప్రత్యామ్నాయాలు,వాణిజ్య సెన్సార్‌షిప్ వ్యతిరేక సాంకేతికతపై ఆంక్షలు వంటివి డిజిటల్ ఏకాంతవాదం కోసం మరింత కఠినమైన, దూకుడు వ్యూహాన్ని అవలంబించడాన్ని సూచిస్తున్నాయి. ఇరాన్ అధికారులు చాలా కాలంగా అణచివేతపూరిత ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను అమలు చేస్తున్నప్పటికీ, ఈ సంవత్సరం ఇరాన్ ఇంటర్నెట్‌ను రెండు అంచెల వ్యవస్థగా మరింతగా పునర్నిర్మించింది. దీనిలో చాలా మంది ప్రజలను ప్రపంచ ఇంటర్నెట్ నుండి పూర్తిగా వేరు చేయగా, కేవలం కొద్దిమంది విశేషాధికారాలు కలిగిన వారు మాత్రమే స్వేచ్ఛగా కనెక్ట్ అవ్వగలుగుతున్నారు. ఈ అంచెల ఇంటర్నెట్ వ్యవస్థ, వరుస సంక్షోభాల మధ్య ఆన్‌లైన్ సమాచారంపై ఇరాన్ అధికారులు తమ పట్టును బిగించడానికి వీలు కల్పించడమే



కాకుండా, ఇప్పటికీ ప్రపంచ ఇంటర్నెట్ ప్రయోజనాలను పొందుతున్న దేశంలోని ఉన్నత వర్గాల అవసరాలను తీర్చడానికి కూడా దోహదపడింది. ఈ ఏడాది ఇరాన్ ఇంటర్నెట్ స్వేచ్ఛ విషయంలో ప్రపంచంలోనే అత్యంత అధ్వాన్నమైన వాతావరణం ఉన్న దేశాలైన చైనా, మయన్మార్‌ల సరసన చేరింది. జోర్డాన్, నైజీరియా కూడా గణనీయమైన క్షీణతను చవిచూశాయి. అయితే అధికారంలో ఉన్న జార్జియన్ డ్రీమ్ పార్టీని విమర్శిస్తున్నట్లుగా భావించిన ఆన్‌లైన్ క్రియాశీలతను, వాక్ స్వాతంత్ర్యాన్ని అధికారులు అణచివేయడం కొనసాగించడంతో జార్జియా హోదా 'స్వేచ్ఛ' నుండి 'పాక్షికంగా స్వేచ్ఛ'కు పడిపోయింది. బంగ్లాదేశ్ వరుసగా రెండవ సంవత్సరం కూడా అతిపెద్ద మెరుగుదలను నమోదు చేయగా, దాని తర్వాత గాంబియా నిలిచింది. అయితే ఎస్టోనియా అత్యంత స్వేచ్ఛాయుతమైన ఆన్‌లైన్ వాతావరణంగా నిలిచింది. నిరంకుశ ప్రభుత్వాలు తమ ప్రజలను ప్రపంచ ఇంటర్నెట్ నుండి వేరుచేయడానికి ప్రయత్నాలను వేగవంతం చేశాయి. ఇరాన్ అధికారులు దేశవ్యాప్తంగా సుమారు 88 రోజుల పాటు ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను విధించారు. ఇది 'ఫ్రీడమ్ ఆన్ ది నెట్' చరిత్రలో నమోదైన అత్యంత సుదీర్ఘమైనది. కేవలం కొద్దిమంది విశేషాధికారాలు కలిగిన వారు మాత్రమే ప్రపంచ వేదికలకు కనెక్ట్ అయ్యేలా ఇంటర్నెట్ సదుపాయాన్ని పునర్నిర్మించారు. రష్యా అధికారులు ప్రభుత్వ ఆమోదిత సేవలకు ప్రాప్యతను కొనసాగించడానికి ప్రయత్నిస్తూనే, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లపై షట్‌డౌన్‌లు, ఆంక్షలను విస్తరించారు.జూన్ 2026 నాటికి,అంచనా వేసిన 38 దేశాలలో 10దేశాల విధాన రూపకర్తలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు లేదా ఇతర అశ్లీలత లేని ఆన్‌లైన్ కంటెంట్ కోసం వయో నిర్ధారణ చట్టాలను ప్రతిపాదించారు, ఆమోదించారు లేదా అమలుచేశారు.ఆస్ట్రేలియా, ఇండోనేషియా 16 ఏళ్లలోపు పిల్లలపై సోషల్ మీడియా నిషేధాన్ని అమలుచేశాయి. అయితే టర్కీ ప్రతిపాదించిన విధానం, ప్రభుత్వం నడిపే డిజిటల్ గుర్తింపు వ్యవస్థ ద్వారా సోషల్ మీడియా ఖాతాలను వ్యక్తుల అసలు పేర్లతో అనుసంధానిస్తుంది. ఏఐ రూపొందించిన కంటెంట్‌ను పరిష్కరించే చర్యలు గణనీయమైన హానిని ఎదుర్కొన్నప్పటికీ, సెన్సార్‌షిప్ గురించి ఆందోళనలను కూడాపెంచాయి. ప్రభుత్వాలు నకిలీ గుర్తింపు, వేధింపులు, బాలల రక్షణపై నిబంధనలను అనుసరించాయి.కానీ అధికారులు ఆన్‌లైన్ భావప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడానికి కొన్ని చట్టాలను దుర్వినియోగం చేస్తూనే ఉన్నారు. 'నిరంకుశ పాలనలు ఇంటర్నెట్‌ను ఒక నియంత్రణ వ్యవస్థగా పునర్నిర్మిస్తున్నాయి. ఎవరు కనెక్ట్ అవ్వగలరు? వారు ఏమి చూడగలరు? వారి మాట వినవచ్చా? లేదా? అని నిర్ణయిస్తున్నాయి' అని నివేదిక రచయిత, ఫ్రీడమ్ హౌస్ పరిశోధన ఉపసంచాలకుడు కియాన్ వెస్టిన్‌సన్ చెప్పారు. నియంతలు ప్రజలను డిస్‌కనెక్ట్ చేయడంలో పెట్టుబడి పెడుతున్నారు. మనం సెన్సార్‌షిప్‌ను విఫలం చేయడంలో పెట్టుబడి పెట్టాలి' అని సూచించారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమకు అందిన షట్‌డౌన్ ఆదేశాలను బహిరంగంగా వెల్లడించాలి. అసమానమైనవిగా లేదాచట్టవిరుద్ధమైనవిగా భావించే ఆదేశాలను సవాలు చేయడానికి కట్టుబడి ఉండాలి.ప్రపంచవ్యాప్తంగా మానవహక్కుల పరిరక్షకులు, పాత్రికేయుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సెన్సార్‌షిప్ వ్యతిరేక సాధనాల అభివృద్ధికి మద్దతుఇచ్చే ఓపెన్ టెక్నాలజీ ఫండ్‌కు యూఎస్ ప్రభుత్వం పటిష్టమైన నిధులను అందించాలి. శాటిలైట్ కనెక్టివిటీని విస్తరించాలి. డిజిటల్ భద్రతను బలోపేతం చేయాలి. 2027లో జరిగే ఐటియు ప్రపంచ రేడియో కమ్యూనికేషన్ సదస్సులో అత్యవసర శాటిలైట్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందుబాటు కోసం ప్రభుత్వాలు వాదించాలి. అధిక ప్రమాదం ఉన్న వాతావరణంలో పనిచేస్తున్న పాత్రికేయులు, మానవ హక్కుల పరిరక్షకుల కోసం దాతలు డిజిటల్ భద్రతా శిక్షణకు, త్వరిత ప్రతిస్పందన సహాయ లైన్‌లకు మద్దతు ఇవ్వడం కొనసాగించాలి. నిజంగా గోప్యతను కాపాడుతూ, సైబర్ సెక్యూరిటీ ముప్పులను తగ్గించే వయో నిర్ధారణ పద్ధతులను అభివృద్ధి చేయడానికి నిధులు సమకూర్చేవారు సాంకేతిక పరిశోధనలో పెట్టుబడి పెట్టాలి. విధాన రూపకర్తలు గోప్యతా చట్టాలలో పిల్లలకు ప్రత్యేకమైన రక్షణలను బలోపేతం చేయాలి. ఆన్‌లైన్ బాలల దుర్వినియోగాన్ని పరిష్కరించడానికి అదనపు వనరులను కేటాయించాలి.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం కల్పించాలి

ఉజ్జిని రత్నాకర్ రావు

జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్.హెచ్.ఎం)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సర్వీసును రెగ్యులర్ తోపాటు ఇతర డిమాండ్స్‌ను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె గత నెల 13 నుంచి చేపట్టారు. నేటికీ సమ్మె 22 వ రోజుకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ హెచ్ఎం పరిధిలో 17,541 మంది ఉద్యోగులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వివిధకేటగిరీల్లో 78 క్యాడర్లలో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న వారిలో 70శాతం మంది ఎన్ హెచ్ఎం ఉద్యోగులు ఔట్సోర్సింగ్ వారే. వీరు ఏండ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తూ కుటుంబ పోషణకు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆపోతున్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య వ్యవస్థను బలోపేతం చేయడం, పట్టణ పేదలు మురికివాడల ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోనికి తేవడం దీని ప్రధాన లక్ష్యాలు. దేశవ్యాప్తంగా 1.86 లక్షలకు పైగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలుగా ఆధునీకరించి ఉచిత కౌన్సిలింగు, వ్యాధులు స్క్రీనింగు, మందుల పంపిణీ వంటి సేవలందిస్తున్నారు. ఆశాకార్య కర్తలు ప్రజలకు ఆరోగ్య వ్యవస్థకు మధ్యవారధిగా పని చేస్తున్నారు. గర్భిణీలు ఆసుపత్రిలో ప్రసవించేలా ప్రోత్సహించే పథకాలు తల్లులు పిల్లలకు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణకల్పించే టీకా కార్యక్రమాలు ఆ ప్రజారోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. హెల్త్‌మిషన్‌లో పనిచేసే వారు కాంట్రాక్ట్‌ఔట్సోర్సింగ్ లోనే ఈ సేవలందిస్తున్న సిబ్బందిలో చాలామంది కాంట్రాక్ట లేదా గౌరవ వేతన పద్ధతిలో పనిచేస్తుండటం ప్రధాన సమస్యగా మిగిలింది. దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల మందికి పైగా ఆరోగ్య సిబ్బంది ఒప్పంద ప్రాథమికసేవలు అందిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఇంత కీలకంగా పనిచేస్తున్నవీరి సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉండటంతో అన్నిరంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు జేఏసీగా ఏర్పడి ఆందోళన బాటపట్టినారు. సమ్మెలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులు గత నేల 13 నుంచి ఉద్యోగులు సమ్మెబాట పట్టడం వలన రోగులకు అవస్థలు తప్పడం లేదు. వారి సమస్యల పరిష్కారం కొరకు ఆ జిల్లాల కలెక్టరేట్లు, డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఎదుట గత మూడు వారాలుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈసమ్మెతో ఆన్లైన్ సేవలు నిలిచిపోయాయి. ఎన్‌హెచ్ఎం పరిధిలోని 78 క్యాడర్ల ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా క్రమ బద్ధీకరించాలని, అప్పటివరకు సమానపనికి సమానవేతనం చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. కేడర్ వారి గా వేతనాలు అమలు చేయడంతో పాటు పిఆర్సి, 5శాతం డిఏ, ఏటా ఐదు శాతం ఇంక్రిమెంట్, 8 శాతం లాయల్టీ బోనస్ కల్పించాలని కోరుతున్నారు.2022 నుంచి పెంచాల్సిన ఐదు శాతం వేతనాన్ని చెల్లించాలని, ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని అలాగే ఔట్సోర్సింగ్ ఏజెన్సీల విధానాన్ని రద్దు చేసి స్వర్శ ద్వారా వేతనాలు చెల్లించాలని,ఉద్యోగులను స్టేట్ హెల్త్ సొసైటీ పరిధిలో కొనసాగించాలని, మహిళ ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు,హెల్త్ కార్డులు,బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.విధినిర్వహణలో ఉద్యోగం మరణిస్తే రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో అరులైన ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, జీవో 1195ను పునః పరిశీలించాలని,ఇంకా కొన్ని డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడే సిబ్బందికి భరోసా కల్పించినప్పుడే ప్రజారోగ్య వ్యవస్థబలోపేతమై ప్రతిపౌరుడికి నాణ్యమైన వైద్యం అందుతుంది.



ప్రజావాక్కు

నిరుపేదలు నిజంగా తగ్గారా ?

ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం భారత్‌లో ఈ దశాబ్దంలో నిరుపేదలు గణనీయంగా తగ్గారు. రోజుకి మూడు డాలర్లకుతక్కువగా వినియోగంచేయగలిగినవారు దశాబ్దం క్రితం 26 శాతం ఉండగా, వారు 2.6 శాతం మాత్రమే ఇప్పుడు ఉన్నారు. ఇంకొంచెం పైస్థాయి పేదలు కూడా తగ్గారు.మరో పద్ధతి మల్టీ డైమెన్షనల్ పావర్టీ లెక్కలు కూడాదేశంలో పేదరికం గణనీయంగాతగ్గిందని చెప్తోంది. ఈ పద్ధతి ప్రకారం విద్య, వైద్యం, జీవన ప్రమాణాలకు సంబంధించి 12 కొలతలు తీసుకుని, ప్రశ్నిస్తారు. వాటికి సమానంగా మార్కులు కేటాయిస్తారు. మొత్తం స్కోరు 33శాతం కన్నా పైబడితే వారిని పేదలుగా లెక్కవేస్తారు. ఈరకంగా చూసినా దేశం పేదరికంనుండి బయట పడిందని ప్రపంచ బ్యాంకు తేల్చింది. చాలా సంతోషించాల్సిన విషయం. వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు వేస్తున్న దశలో ప్రభుత్వం పరపతికి ఈ నివేదిక ఊతం ఇస్తుంది.

- డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

వైభవ్‌కు అవకాశాలివ్వండి

వైభవ్‌సూర్యవంశీ ఈ పేరు ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఎంతో ఆశను రేకెత్తిస్తోంది. కేవలం 15ఏళ్ల వయసులోనే అతను చూపిస్తున్న ప్రతిభఅసాధారణం, అబ్బురపరిచేది. అతని బ్యాటింగ్‌లో కనిపించే ఆత్మవిశ్వాసం, దూకుడు, బంతినిబాదేతీరు నిజంగా ముచ్చటగొలుపుతాయి. ఇలాంటి అద్భుతమైన ప్రతిభకు తగినన్ని అవకాశాలు కల్పిస్తే, భవిష్యత్తులో మరో సచిన్ టెండూల్కర్‌లా ప్రపంచ క్రికెట్‌లో తనదైన ముద్ర వేయగలడనే నమ్మకం కలుగుతోంది. అతనికి మూడు ఫార్మాట్లలోనూ ఆడేందుకు అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా వన్డే జట్టులో అతనికి చోటు కల్పిస్తే భారత జట్టు బ్యాటింగ్‌కు మరింత బలం చేకూరుతుంది.ఇంతటి అసాధారణ ప్రతిభ ఉన్నకుర్రాడికి తగిన అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహించాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

డ్రిప్ ఇరిగేషన్ సాధ్యం

ఏల్‌నినో సమయం కావొచ్చు పరిస్థితి గడ్డుగా ఉన్న ప్రతిసారి ఉపాధిహామీ ఒక సమాధానంగాఉంటూ వస్తున్నది. ఏల్‌నినో పుణ్యమాని ఇవ్వాలా తెలంగాణలో పండ్ల సాగు కూరగాయలు సాగు పెరుగుతున్నది.ఏల్‌నినో వల్ల జరిగే మంచి పనులు రెండు ఒకటి హార్టికల్చర్ పెరుగుతుంది రెండు డ్రిప్ ఇరిగేషన్ సాధ్యం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

పది నిమిషాల్లో సరకులు?

ఆర్డర్ చేసిన పది నిమిషాల్లో నిత్యావసర సరకులు ఇంటికి చేరుతున్నాయి.పనిమనుషుల సేవలూ అందుబాటులోకి వస్తున్నాయి.కానీ ప్రాణాపాయంలో ఉన్నవ్యక్తిని ఆసుపత్రికి చేర్చేందుకు అంబులెన్స్ సకాలంలో ఎందుకు రావడం లేదు? సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించిన భారతదేశం సమాధానం వెతకాల్సిన ప్రశ్న ఇది. వ్యాయామశాలల్లో, కార్యాలయాల్లో గుండెపోటుతో అకస్మాత్తుగా కుప్పకూలుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో ప్రతి నిమిషమూ విలువైనదే. సకాలంలో సీపీఆర్, డిఫిబ్రిలేషన్, అవసరమైన వైద్యచికిత్స అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చు. అమెరికాలో 911కు ఫోన్ చేస్తే అత్యవసర వైద్యసిబ్బంది వేగంగా స్పందించే వ్యవస్థ ఉంది. అత్యాధునిక పరికరాలున్న అంబులెన్స్‌లోనే ప్రాథమికచికిత్స ప్రారంభమవుతుంది. ఆసుపత్రిలో అత్యవసర వైద్యసేవలకు ప్రాధాన్యమిస్తారు. భారత దేశంలోనూ పలు రాష్ట్రాల్లో 108 వంటి సేవలున్నప్పటికీ వాటి సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

సూచనలు పాటించాలి

నేటి సమాజంలో జర్నలిస్ట్‌లది కూడా కీలకమైన పాత్ర. ఈ విషయంగుర్తించి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అవార్డులు ఆహ్వానించడం గొప్ప విషయం. అయితే జర్నలిస్ట్ లు ఎప్పుడు రాస్తూనే వుంటారు. వారికి ప్రభుత్వం కాస్త గుర్తింపు నివ్వడం కూడా మంచి ఆలోచన. అప్పుడు మంచి సందేశాత్మకమైన రచనలు వస్తాయి.ఈఅవార్డులకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రోత్సాహంగా నగదు బహుమతి ప్రశంసతో కూడిన సర్టిఫికెట్ ఇవ్వాలి. బాలలు,మహిళలు, ఆధ్యాత్మికత, సామాజిక పరిస్థితి విభాగం, సమాజ చైతన్యం కోసం చేసిన రచనలకు ప్రాధాన్యత నివ్వాలి. అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ఏడాది ఇలా అవార్డులను ఇచ్చి జర్నలిస్ట్‌ల అందరికీ ప్రభుత్వంప్రోత్సాహంఅందించాలి.

- ఎల్. ప్రఫుల్ల చంద్ర, ధర్మవరం

రోడ్ల పక్క మార్జిన్లలో మట్టి నింపాలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రోడ్ల నిర్మాణం పెరిగిందిగాని,ఈమధ్య గుంటూరు వంటి నగరాల్లో సిమెంట్ రోడ్లువేసి,ఇరువైపుల మార్జిన్లని మట్టితోపూడ్చలేదు. రోడ్డుకి, మార్జిన్ ఎత్తు తక్కువగా వుండి వాహన ప్రమాదాలు జరిగే ప్రమాదముంది. కనుక మార్జిన్లని మట్టితో నింపి లాన్ వలె పెంచితే వర్షం నీరు పీల్చుకుని ఉష్ణోగ్రత తగ్గుతుంది


- టి. సాంబశివరావు, గుంటూరు

మహిళకు భరోసా లేని సమాజంలో ప్రగతి సాధ్యమా!



మేకిరి దామోదర్

ఆడపిల్ల నవ్వులోనే కుటుంబానికి ఆనందం. మహిళ ఎదుగుదలలోనే సమాజానికి అభ్యుదయం. కానీ నేడు ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి మహిళగా ఎదిగి జీవించే వరకు అడుగడుగునా అభద్రతా ఛాయలు వెంటాడుతున్నాయి. చదువుకోవడానికి బడికి వెళ్లినా, ఉపాధికోసం పట్టణానికి చేరినా, కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నా ఆమెకు సంపూర్ణ భద్రత కరువవుతోంది. ఒకవైపు మహిళా సాధికారత, మరోవైపు మహిళలపై అఘాయిత్యాలు.ఒకవైపు బేటీ బచావోబేటీ పడావో నినాదాలు, మరోవైపు బాలికల జీవితాలతో చెలగాటం! ఈ వైరుధ్యాలకు ముగింపుఎప్పుడు? పొట్టకూటి కోసం పల్లెటూళ్ల నుంచి హైదరాబాద్‌కు చేరి హాస్టళ్లలో ఉంటూ ఉద్యోగాల వేట సాగిస్తున్న యువతుల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని, హాస్టల్ బిల్లులు చెల్లిస్తామంటూ మానవ అండాల అక్రమ సేకరణకు పాల్పడుతున్నారనే ఘటన సభ్యసమాజం తలదించుకునేలా చేస్తోంది. బెగంపేట పరిధిలో మహిళల హాస్టల్ ముసుగులో సాగుతున్నట్లు అనుమానిస్తున్న ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టడం ఆందోళనకరం. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యువతుల అమాయకత్వాన్ని, ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వారి శారీరక ఆరోగ్యంతో వ్యాపారం చేయాలనుకోవడం మానవత్వానికే మచ్చ. అయితే ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు వైద్య సాంకేతికత ద్వారా సంతానం కల్పించడం ఒక గొప్ప వైద్య విజ్ఞాన ఫలితం. కానీ ఆ సాంకేతికతను అక్రమ వ్యాపారానికి వేదికగా మార్చడం క్షమించరాని నేరం. అండదాతల సమ్మతి, ఆరోగ్య భద్రత, వైద్యపరమైన నియమాలు తప్పనిసరి. ఈ ప్రక్రియను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2021లోనే సహాయక పునరుత్పత్తి సాంకేతికత నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చింది. అయినప్పటికీ చట్టాల అమలులో పర్యవేక్షణ లోపిస్తే అక్రమార్కులకు అడ్డూ అదుపూఉండదు. ముఖ్యంగా నగరాల్లోని మహిళా హాస్టళ్లకు తప్పనిసరి గుర్తింపు, నిర్వాహకుల వివరాల నమోదు, ఆకస్మికతనిఖీలు చేపట్టాలి. ఉద్యోగాల కోసం వచ్చే నిరుపేద యువతులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో సురక్షిత వసతి, చౌకభోజన సదుపాయాలు కల్పించాలి. ఆర్థిక అవసరాన్ని ఆసరాగా చేసుకొని మహిళల శరీరాలను వ్యాపార వస్తువులుగా చూసే దుర్మార్గానికి కఠినంగా అడ్డుకట్ట వేయాలి. విద్యార్థులకు అక్షరజ్ఞానంతోపాటు ఆత్మవిశ్వాసం,భద్రత, భవిష్యత్తుపై భరోసా కల్పించాల్సిన పాఠశాలలు కూడా నేడు ఆందోళనకు గురిచేస్తున్నాయి. అనంతపురం జిల్లా రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో



పదో తరగతి బాలికపై తరగతి గదిలోనే ఓ వ్యక్తి విద్యుత్ రంపంతో దాడికి పాల్పడటం, అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడటం సభ్యసమాజాన్ని కలచివేసింది. చదువుల తల్లి ఒడిలాంటి తరగతి గదిలోనే ఇలాంటి దారుణం చోటుచేసుకోవడం పాఠశాలల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. బాలికలపై వేధింపులు, వెంటపడటం, ప్రేమ పేరుతో ఒత్తిడి చేయడం,తిరస్కరణను భరించలేక దాడులకు దిగడం వంటి వికృత ధోరణులను చిన్నచూపు చూడకూడదు. ఇవి వ్యక్తిగత ప్రవర్తనా లోపాలే కాకుండా మహిళల స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని నిరాకరించే పురుషాధిక్య భావజాలానికి ప్రతిబింబాలు. ఒక బాలిక తన ఇష్టాన్ని వ్యక్తం చేసే హక్కును, తనకు ఇష్టంలేని ప్రతిపాదనను తిరస్కరించే స్వేచ్ఛను సమాజం గౌరవించాలి. పాఠశాలల ప్రధాన ద్వారాల వద్ద పటిష్టమైన భద్రత, సందర్శకుల వివరాల నమోదు, సీసీ కెమెరాల నిర్వహణ, ఉపాధ్యాయులకు ప్రత్యేక బాధ్యతలు అవసరం. విద్యార్థినులకు స్వీయరక్షణపై అవగాహనతోపాటు వేధింపులను నిర్భయంగా ఫిర్యాదు చేసే వ్యవస్థ ఉండాలి. కేంద్ర విద్యాశాఖ రూపొందించిన పాఠశాల భద్రతా మార్గదర్శకాలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి. విద్యాసంస్థల్లో నిర్లక్ష్యానికి తావులేని విధంగా జీరో టాలరెన్స్ విధానం పాటించాలి. వికారాబాద్ జిల్లాపరిధిలో తల్లి, ఇద్దరు చిన్నారులు మృతిచెందిన హృదయవిదారక ఘటన మరోసారి కుటుంబ భద్రత, మహిళల మానసిక వేదన, సామాజిక అండదండల అవసరాన్ని గుర్తుచేస్తోంది. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. అయితే కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గృహకలహాలు, ఒంటరితనం, మానసిక ఒత్తిళ్లు మహిళలను ఎంతటి నిస్సహాయ స్థితికి నెట్టగలవో సమాజం ఆలోచించాలి. సమస్యలు ఎదురైనప్పుడు మహిళలకు కుటుంబం, బంధువులు, సమాజం అండగా నిలవాలి. బాధను దాచుకోవాల్సిన అవసరం లేదనే నమ్మకం కల్పించాలి. దేశంలో మహిళలపై నమోదవుతున్న నేరాల గణాంకాలు కూడా పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఎన్‌సీఆర్‌బీ 2024 గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మహిళలపై 4,41,534 నేరాలు నమోదయ్యాయి. తెలంగాణలో 24,495 కేసులు నమోదవడం, ప్రతి లక్షమంది మహిళల జనాభాకు 128.6 నేరాల రేటుతో రాష్ట్రం దేశంలోనే అత్యధిక స్థాయిలో నిలవడం ఆందోళనకరం. ఇవి నమోదైన కేసులు మాత్రమే. వెలుగులోకి రాని ఘటనలు మరెన్నో ఉండవచ్చు. మహిళల భద్రతకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. పోలీస్ స్టేషన్లలో మహిళా సహాయ కేంద్రాలను బలోపేతం చేయాలి. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. మహిళా హాస్టళ్లు, కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రజా రవాణా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలి. బాల్యవివాహాలు,మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులపై గ్రామస్థాయి నుంచి నగర స్థాయివరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అంతేకాదు, బాలురకు చిన్నతనం నుంచే మహిళలను గౌరవించడం, ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛను గుర్తించడం, తిరస్కరణను గౌరవించడం వంటి మానవీయ విలువలనునేర్పాలి. మహిళల భద్రత పోలీసుల ఒక్కరి బాధ్యత కాదు. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

పేదరికాన్ని జయిస్తున్నాం!

- దశాబ్దంలో 50కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- దేశాభివృద్ధిలో రైతులు కీలక పాత్ర: ప్రధాని నరేంద్ర మోడీ
- కరవులో రైతులకు ఎన్‌డియే ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ
- పుణేలో ‘పింక్ లైన్ష్ మెట్రో ప్రారంభం.. రూ.21,800 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన



పుణే, నవంబరు 3: గత 10-12 యేళ్లలో భారతదేశంలో సుమారు 50 కోట్ల మంది తీవ్ర పేదరికాన్ని అధిగమించారని, క్షేత్రస్థాయిలో భారతదేశం పేదరికాన్ని జయిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం పుణె మెట్రో రూ.8,300 కోట్ల నిర్మించిన లైన్ 3 (పింక్ లైన్)ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.21,800కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మెట్రో ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గతంలో పేదరిక నిర్మూలన పోరాటం కేవలం నినాదాలకే పరిమితమైంది. ఈ రోజు భారతదేశం క్షేత్రస్థాయిలో పేదరికాన్ని జయిస్తోంది” అని అన్నారు. పేదలకు సాధికారత కల్పించడం, వారిలో ఆత్మవిశ్వాసం, అవకాశాల ద్వారా పేదరికాన్ని అధిగమించేలా చేయడంపై తన ప్రభుత్వం నిరంతరం దృష్టి సారించిందని మోడీ అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదికను ఉటంకిస్తూ, “గత 10-12 యేళ్లలో భారతదేశంలో సుమారు 50 కోట్ల మంది తీవ్ర పేదరికాన్ని అధిగమించారు. దేశ ఆర్థిక వృద్ధికి, పేదరిక నిర్మూలనకు మధ్య పరస్పర సంబంధం ఉంది. మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలలో పెట్టుబడులు పెంచడం ద్వారా ప్రజల జీవితాలు మెరుగుపడతాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి” అని మోడీ పేర్కొన్నారు. “భారతదేశం ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, అలాగే అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గిస్తున్న దేశాలలో ఒకటిగా నిలిచింది. ఆర్థిక వృద్ధికి, పేదరిక నిర్మూలనకు పరస్పరం సంబంధం ఉంది” అని ఆయన అన్నారు. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, మెట్రో నెట్‌వర్క్‌లతో పాటు విద్యుత్, తాగునీరు, గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టుల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు ప్రజల జీవితాలను మెరుగుపరుస్తున్నాయని, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని మోడీ అన్నారు. పేద కుటుంబాలకు ఇళ్లు, మరుగుదొడ్లు, కుళాయి నీరు, ఎల్‌పిజి కనెక్షన్లు అందించడం వల్ల వారి ఆత్మ విశ్వాసం పెరిగిందని, సమయం ఆదా అయిందని, అదనపు ఆదాయానికి అవకాశాలు ఏర్పడ్డాయని కూడా ఆయన అన్నారు. ప్రజా సేవలో తన 25 యేళ్ల ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ, పేదలు తమ సొంత ప్రయత్నాలతో పేదరికాన్ని అధిగమించేలా వారిని శక్తివంతం చేయడమే తమ ప్రభుత్వ విధానమని మోడీ అన్నారు. “శక్తినిచ్చే అధికారం, ఇదే సుపరిపాలన” అని ఆయన అన్నారు. పేదరిక నిర్మూలన వల్ల లేమి నుండి బయటపడే కుటుంబాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, మధ్యతరగతిని విస్తరించి, కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని ఆయన అన్నారు.

రైతుల అండగా ఎన్డీయే ప్రభుత్వం: మహారాష్ట్రలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో, రైతుల పక్షాన ఎన్డీఏ ప్రభుత్వం దృఢంగా నిలుస్తుందని, కేంద్రం నుంచి సాధ్యమైనంత సహాయం అందజేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. ప్రస్తుత పండుగ సీజన్‌లో ప్రజలందరూ రైతులను గుర్తుంచుకోవాలని, కరువుతో ప్రభావితమైన కుటుంబాలు కూడా దీపావళి సంతోషాన్ని అనుభవించేలా చూడాలని ఆయన కోరారు. “మహారాష్ట్రలో నెలకొన్న కరువు పరిస్థితి గురించి నాకు తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు సహాయాన్ని అందించింది. ఈ కష్టకాలంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి బాధ్యతాయుతంతో, రైతుల పక్షాన నిలబడుతుందని మహారాష్ట్రలోని ప్రతి రైతుకు భరోసా ఇవ్వాలనుకుంటున్నా.

ఎవరూ ఆందోళన చెంద కండి, మేమంతా రైతుల వెంటే ఉన్నాం” అని మోడీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా నీటి సంరక్షణ కోసం గణనీయమైన పనులు చేపట్టిందని, ప్రస్తుత ప్రకృతి వైపరీత్యం తీవ్ర సవాళ్లను సృష్టించిందని పేర్కొన్నారు.

ఒప్పందం కుదరకపోతే ‘పీకాక్స్ పర్వతం’పై దాడి

ఇరాన్‌కు యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్, నవంబరు 3:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో కుదుర్చుకోవాల్సిన ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు విఫలమైతే ఇరాన్‌లోని పికాక్స్ పర్వతాన్ని లక్ష్యంగా చేసుకుని సైనిక దాడులు చేపట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. అమెరికా సైన్యం తలచుకుంటే కేవలం గంట వ్యవధిలోనే ఈ ఆపరేషన్‌ను పూర్తి చేయగలదని వ్యాఖ్యానించారు. అదే సమయంలో ఇరాన్‌తో ఒప్పందం కుదిరేందుకు మంచి అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ‘ఇరాన్ అణు సామర్థ్యాలను ఇప్పటికే అమెరికా సైనిక చర్యల ద్వారా గణనీయంగా దెబ్బతీసింది.

గతంలో చేపట్టిన ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్ ద్వారా ఇరాన్ అణుకార్యక్రమానికి సంబంధించిన కీలక సామర్థ్యాలను ధ్వంసం చేసింది. అయినప్పటికీ పికాక్స్ పర్వతం వద్ద ఉన్న అనుమానిత అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకోవాల్సిన పరిస్థితి రావచ్చు. కానీ ఈ దాడి మాకు పెద్ద కష్టమేమీకాదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు దాడి చేయగలం. అమెరికా సైనిక సామర్థ్యంపై తమకు పూర్తి నమ్మకం ఉంది’ అని ట్రంప్ పేర్కొన్నారు.

‘ఇరాన్ అణ్వాయుధాలను పొందకూడదు’: ఇరాన్ అణ్వాయుధాలను సంపాదించకుండా అడ్డుకోవడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ట్రంప్ పునరుద్ఘాటించారు. గత ఐదు దశాబ్దాలుగా ప్రపంచంలో ఉగ్రవాదానికి మద్దతిస్తున్న దేశాల్లో ఇరాన్ ముందుందని ఆరోపించారు. అమెరికా సైనికులు సహా అనేకమంది ప్రాణాలు కోల్పోవడానికి ఇరాన్ కారణమని విమర్శించారు. గతంలో అమెరికా చేపట్టిన సైనిక చర్యలను ప్రస్తావిస్తూ, ఇరాన్‌కు అణ్వాయుధాలు అందుబాటులోకి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని తన అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. ఇరాన్ అణు సామర్థ్యాలను నియంత్రించడంలో ఎలాంటి రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు.

అణుదాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు

ప్రజలకు ఇరాన్ సంచలన సూచనలు

టెహ్రాన్, నవంబరు 3: అమెరికా దాడి చేస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం అరుదైన అణు దాడి రక్షణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎనిమిది నిమిషాల నిడివి ఉన్న విడియోలో అణు విస్ఫోటనం జరిగితే ఎలా ప్రాణాలు కాపాడుకోవాలో వివరించింది. భవనాల బేస్‌మెంట్లు, కిటికీలు లేని లోపలి గదుల్లో ఆశ్రయం పొందాలని, తలుపులు, కిటికీలు మూసివేయాలని సూచించింది. బయట గాలిని లోపలికి తీసుకొచ్చు ఎసిలు, వెంటిలేషన్ వ్యవస్థలను నిలిపివేయాలని తెలిపింది. దాడి తర్వాత కనీసం 24 గంటలపాటు ఆశ్రయంలోనే ఉండాలని, ప్యాక్ చేసిన ఆహారం, సీసాల్లోని నీటిని మాత్రమే వినియోగించాలని హెచ్చరించింది. ఈ మార్గదర్శకాలను ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఎ అక్టోబరు 29న ప్రచురించింది.

ఒకవేళ అణువిస్ఫోటనం సమయంలో ఎవరైనా బయట ఉంటే.. పేలుడు వెలుగును నేరుగా చూడొద్దని, నేలపై పడుకుని తల, ముఖాన్ని కాపాడుకోవాలని సూచించింది. పేలుడు ప్రభావం తగ్గిన తర్వాత సమీపంలోని బలమైన భవనంలోకి వెళ్లాలని తెలిపింది. వాహనాల్లో ఆశ్రయం పొందడం సురక్షితం కాదని స్పష్టం చేసింది. రేడియోధార్మిక ధూళి శరీరంపై పడితే బయట దుస్తులను జాగ్రత్తగా తొలగించి, మూసిన సంచిలో ఉంచాలని, చర్మం, జుట్టును సబ్బు, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలని సూచించింది.

రేడియేషన్ ప్రభావం తగ్గించేందుకు వాడే అయోడిన్ మాత్రలను వైద్యుల సలహా లేకుండా తీసుకోవద్దని హెచ్చరించింది. అధికారిక సమాచారం కోసం బ్యాటరీతో పనిచేసే రేడియోలను సిద్ధంగా ఉంచుకోవాలని కూడా పేర్కొంది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్ అత్యవసర సేవల విభాగం రూపొందించిన ఈ విడియో వెలువడటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. నతాంజ్ అణు కేంద్రానికి సమీపంలోని పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందన్న ఊహాగానాల మధ్య ఈ సూచనలు వచ్చాయి. అక్టోబరు 16న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశాన్ని ప్రస్తావించినప్పటికీ, అణ్వాయుధాలు ఉపయోగించబోమని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడి కోసం అమెరికాపై ఒత్తిడి తెస్తున్నారంటూ జర్నలిస్టు టక్కర్ కార్లసన్ చేసిన ఆరోపణలు కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. అయితే ఈ మార్గదర్శకాలు ఇరాన్ నిర్వహిస్తున్న పౌర రక్షణ వారోత్సవాల్లో భాగంగా విడుదలయ్యాయని సమాచారం.

పౌరులకు ముఖ్యమంత్రులను విమర్శించే హక్కు ఉంటుంది

మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు



చెన్నై, నవంబరు 3: ప్రభుత్వాలపై ప్రజలుచేసే విమర్శల గురించి మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ముఖ్య మంత్రులను విమర్శించే హక్కు పౌరులకు ఉంటుందని పేర్కొన్నది. అదే సమయంలో ప్రజలకు ఉన్న అలాంటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీసులకు ఉంటుందని వ్యాఖ్యానించింది. తమిళనాడు సీఎం విజయ్ ను కించపరిచారనే ఆరోపణలతో డీఎంకే కౌన్సిలర్ సుధపై కేసు నమోదైంది. ఈ కేసులో బెయిల్ కోసం సుధ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కేసులో ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ ఎన్ రమేష్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించడం, విమర్శించడం, వ్యతిరేకతను తెలియజేయడం పౌరుల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నది. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాన్ని ప్రశంసించడంతో పాటు విమర్శించే స్వేచ్ఛ కూడా ప్రజలకు ఉంటుందని స్పష్టంచేసింది. పాలన మారవచ్చు, ముఖ్యమంత్రులు మారవచ్చు, కానీ చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రం ఎప్పటికీ మారదని చెప్పింది. ఓ రాజకీయ నాయకుడి ప్రసంగం పాలకులను అవమానించేలా ఉన్నంత మాత్రాన అది నేరం కాదని, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రితో సహా ప్రజా జీవితంలో ఉన్న నేతలందరికీ ఉంటుందని తెలిపింది. పాలకులు విమర్శలకు అతీతులు కారని కోర్టు పేర్కొన్నది. చట్టాన్ని అమలుచేసే అధికారులుగా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించింది.

న్యాయవాదులను బెదిరించిన కేసులో ఢిల్లీ ఎసిపి బదలీ



న్యూఢిల్లీ, నవంబరు 3: ఢిల్లీ పోలీసు శాఖలోని ఏసీపీ మనస్వీ వశిష్టను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఆయన బదిలీని వ్యతిరేకిస్తూ కొందరు పోలీసులు సిబ్బంది సోమవారం ఆందోళన వ్యక్తం చేసిన ఘటన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. అయితే షాదారా పోలీసు స్టేషన్‌లో లాయర్లను ఇద్దరు ఆఫీసర్లు బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో ఏసీపీ మనస్వీ వశిష్టను బదిలీ చేసినట్లు తెలిసింది. సోమవారం పోలీసు ప్రధానకార్యాలయం ముందు జరిగిన నిరసన ప్రదర్శలో వశిష్ట పాల్గొన్నారు. ట్రాన్స్ ఫర్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసు ప్రధాన కార్యాయంలో ఆందోళన చేపట్టిన నేపథ్యంలో ఏసీపీ వశిష్టను సస్పెండ్ చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. బదిలీకి ముందు ఏసీపీ వశిష్ట షాదారా సబ్‌డివిజన్‌లోని గాంధీనగర్‌లో సబ్ డివిజినల్ పోలీసు ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించారు. గతనెల 28వ తేదీన స్పెషల్ పోలీసు యూనిట్ ఫర్ వుమెన్ అండ్ చిల్డ్రన్ శాఖకు ఆయన్ను బదిలీ చేశారు. షాదారా పోలీసు స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా చేస్తున్న ఇన్‌స్పెక్టర్ అరుణ్ కుమార్‌ను కూడా ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన సెక్యూర్టీ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. ఢిల్లీ పోలీసు అధికారులు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, జిల్లా కోర్టు బార్ సంఘాల ఆఫీస్ బేరర్ల ప్రతినిధులతో జరిగిన మీటింగ్ తర్వాత ఇద్దరు ఆఫీసర్లను బదిలీ చేశారు. పోలీసు శాఖ బదిలీ ఆదేశాలు ఇచ్చిన తర్వాత జిల్లా కోర్టు బార్ సంఘాలు తమ నిరవధిక నిరసనను వెనక్కి తీసుకున్నారు.

నిరసనల స్థలం ఎవరికీ నిరవధికం కాదు..

ఆందోళనలు, ప్రజాసౌకర్యాల మధ్య సమతుల్యత పాటించాలి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నవంబరు 3: దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల కారణంగా వ్యాపారులకు జరుగుతున్న నష్టాలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ జేవీ మోహనలతో కూడిన ధర్మాసనం ఈ విచారణ జరిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నియామకానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలపై ఢిల్లీ పోలీసులు తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అదే సమయంలో పండుగ సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరుతూ కిరాణా కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. వ్యాపారుల తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. కన్నాట్ ప్లేస్ వంటి వాణిజ్య ప్రాంతాల్లో నిరసనల కారణంగా దుకాణాలు మూసివేయడంతో రూ. 10వేల నుంచి రూ. 12వేల కోట్ల వరకు నష్టం వాటిల్లవచ్చని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అంచనా వేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసన తెలిపే హక్కుకు, ప్రజా రాకపోకలు, వాణిజ్య కార్యకలాపాలకు మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. నిరసన స్థలాన్ని ఎవరూ నిరవధికంగా ఆక్రమించుకోలేరని పేర్కొంది. పూర్తిస్థాయి విచారణ కోసం, నిరసన కార్యక్రమాల నిర్వాహకులను కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. పండుగ సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరుతూ కిరాణా కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. వ్యాపారుల తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. కన్నాట్ ప్లేస్ వంటి వాణిజ్య ప్రాంతాల్లో నిరసనల కారణంగా దుకాణాలు మూసివేయడంతో రూ. 12,000 కోట్ల వరకు నష్టం వాటిల్లవచ్చని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అంచనా వేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు. నిరసన తెలిపే హక్కుకు, ప్రజా రాకపోకలు, వాణిజ్య కార్యకలాపాలకు మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని నిరసన స్థలాన్ని ఎవరూ నిరవధికంగా ఆక్రమించుకోలేరని పేర్కొంది. పూర్తిస్థాయి విచారణ కోసం, నిరసన కార్యక్రమాల నిర్వాహకులను కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశించింది.


ఇరాన్‌లో వరుస పేలుళ్ల కలకలం

ఖేష్మ ద్వీపంతోపాటు బందర్ లెంగెహ్‌పైనా అమెరికా రహస్యదాడులు!



టెహ్రాన్, నవంబరు 3: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో వరుస పేలుళ్లు కలకలం రేపాయి. దేశ దక్షిణ ప్రాంతంలోని ఖేష్మ ద్వీపంతో పాటు బందర్ లెంగెహ్ తీర నగరంలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధికి సమీపంలో ఈ ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అయితే పేలుళ్లకు కారణమేంటన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఇరాన్ అధికారిక వార్తా సంస్థఇర్నాను ఉటంకిస్తూ అల్ జజీరా వెల్లడించిన వివరాల ప్రకారం ఖేష్మ ద్వీపంలో ఐదు పేలుళ్లు సంభవించాయి. బందర్ లెంగెహ్‌లోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ద్వీపంపై రెండు విమానాలు ఎగురుతూ కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెంటనే అందుబాటులోకి రాలేదు. ఇటీవల హర్మూజ్ జలసంధి సమీపంలో మూడు అమెరికా డ్రోన్లను కూల్చివేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థల సాయంతో ఖేష్మ ద్వీపానికి దక్షిణంగా రెండు ఎంవీక్యూఎం170 నిఘా డ్రోన్లను కూల్చినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. జలసంధికి తూర్పున మరో ఎంవీక్యూ9 డ్రోన్‌ను కూడా కూల్చినట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. అమెరికా, ఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో తాజా పేలుళ్లు చోటుచేసుకున్నాయి. మరోవైపు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. పేలుళ్ల వెనుక కారణం, వాటికి సంబంధించి ఏదైనా సైనిక చర్య జరిగిందా అనే అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. ఇరాన్‌లో అతిపెద్ద ద్వీపమైన ఖేష్మ ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి ప్రవేశ మార్గానికి సమీపంలో ఉంది. ఈ ప్రాంతం నుంచి నౌకల కదలికలను పర్యవేక్షించడంతోపాటు, తీర రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, క్షిపణులు, నౌకలతో సముద్ర మార్గాలపై ఇరాన్ వ్యూహాత్మక పట్టు సాధించగలదు. అందుకే ఈ ద్వీపంపై దాడి జరిగితే ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగే ప్రమాదం ఉంది. దాంతో హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడవచ్చు.

టైగర్‌ష్రాఫ్‌పై కాల్పులతో బాలీవుడ్ సెలబ్రిటీలకు మరింత భద్రత



ముంబయి, నవంబరు 3: బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ పై జరిగిన కాల్పుల ఘటన యావత్ సినీ పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన సినీ ప్రముఖులు తమ భద్రతపై దృష్టి సారించారు. ఇప్పటికే పలువురు స్టార్లకు బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, తాజాగా నటుడు తుషార్ కపూర్‌కు కూడా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయితే, ఈ బెదిరింపులు నిజమా లేక ఆకతాయిల పనా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బాలీవుడ్‌లో భయానక వాతావరణం నెలకొంది. ఈ ఘటన తర్వాత సెలబ్రిటీల నుంచి భద్రత కవరేజీ కోసం డిమాండ్ పెరిగిందని నటుడు, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుడు రోనిత్ రాయ్ ధ్రువీకరించారు. ఇది నిజమే సెలబ్రిటీల నుంచి భద్రతను పెంచాలనే డిమాండ్ వస్తోంది. ఇదంతా ముందు జాగ్రత్త చర్యల్లో భాగమే.

గ్రీన్ క్రాకర్స్ అమలుపై చర్యలు తీసుకోండి!

కేంద్రానికి సుప్రీం ఆదేశాలు



న్యూఢిల్లీ, నవంబరు 3: దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలు, వినియోగంపై విధించిన ఆంక్షలు అమలుకాకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. నిబంధనలు విధించినప్పటికీ దిల్లీ మార్కెట్లలో అన్ని రకాల క్రాకర్లు విక్రయిన్నట్లు వచ్చిన వార్తా కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదేశాలను ఉల్లంఘించి బాణసంచా అమ్ముతున్న వారిపై దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. దిల్లీ మార్కెట్లలో బాణసంచా విక్రయాలపై ప్రచురితమైన కథనాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. ముందురోజు కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా దుకాణాల్లో అన్ని రకాల క్రాకర్లు అందుబాటులో ఉన్నాయని ఆ కథనం పేర్కొన్నట్లు తెలిపింది. లైసెన్స్ ఉన్నవి, లేనివి, క్యూఆర్ కోడ్ కలిగినవి, లేనివి అనే తేడా లేకుండా మార్కెట్లలో విక్రయాలు జరుగు తున్నట్లు వార్తలో పేర్కొన్నారని గుర్తుచేసింది. ఈ విషయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికి తెలియజేస్తూ, విక్రయాల వ్యవహారాన్ని పరిశీలించాలని సూచించింది. దీపావళి సందర్భంగా దిల్లీ పరిధిలో బాణసంచా వినియోగానికి సుప్రీంకోర్టు పరిమిత అనుమతులు ఇచ్చింది. నవంబర్ 7, 8 తేదీల్లో మాత్రమే గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు అవకాశం కల్పించింది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చాలని స్పష్టం చేసింది. ఈ సమయాలకు వెలుపల క్రాకర్లు పేల్చేందుకు అనుమతి లేదని పేర్కొంది. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, దీపావళి సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం గత అక్టోబర్ 29న ఇచ్చిన ఉత్తర్వుల్లో వివరించింది. దీపావళి సందర్భంగా ఇచ్చిన తాత్కాలిక వెసులుబాటు నవంబర్ 8తో ముగియనుంది. నవంబర్ 9 నుంచి దిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో బాణసంచాపై గతంలో విధించిన సంపూర్ణ నిషేధం అమల్లోకి వస్తుందని సుప్రీం స్పష్టం చేసింది.

రెండో విడత పాలనలో ట్రంప్ విజయాల జాబితా!

బ్రిటన్, యూరప్, చైనా, జపాన్, భారత్‌తో ఒప్పందాలని వెల్లడి

వాషింగ్టన్, నవంబరు 3: అమెరికాలో మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తమ విజయాల జాబితాను విడుదల చేసింది. ఇందులో భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని సాధించినట్లు పేర్కొన్నది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తాము ప్రజలకు ఇచ్చిన 127 హామీలను నిలబెట్టుకున్నామని వైట్‌హౌస్ ప్రకటించింది. వాస్తవానికి ఈ ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఇంకా తుది సంతకాలు పూర్తి కాకపోవడం గమనార్హం. ఈనెల 2వ తేదీన వైట్‌హౌస్ “ప్రెసిడెంట్ ట్రంప్ రెండో విడత ఇచ్చిన మాటలు, నిలబెట్టుకున్న హామీలు, సాధించిన ఫలితాలు పేరిట ఒక నివేదికను విడుదల చేసింది. సుంకాలను అస్త్రంగా ఉపయోగించి బ్రిటన్, యూరప్, చైనా, జపాన్‌లతో పాటు భారత్‌తోనూ కీలక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ఇందులో వివరించింది. అయితే, 2026 ఫిబ్రవరిలో భారత్‌అమెరికా మధ్య కేవలం మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై మాత్రమే ప్రాథమిక అవగాహన కుదిరింది. దీని ప్రకారం, అమెరికాకు చెందిన పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించాల్సి ఉంటుంది. ప్రతిగా, భారతీయ వస్తువులపై అమెరికా 18 శాతం సుంకం విధిస్తుంది. తుది ఒప్పందం కుదిరిన తర్వాత ఫార్మా, వజ్రాల వంటి కొన్ని భారతీయ ఉత్పత్తులకు ఈ సుంకం నుండి మినహాయింపు.

సంక్షిప్త వార్తలు

తీహార్‌జైలులో శ్రద్ధావాకర్ హంతకుడు అఫ్తాబ్‌కు భద్రత పెంపు



న్యూఢిల్లీ, నవంబరు 3: దేశవ్యాప్తంగా ఎంతో సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. జైలులో ఉన్న నిందితుడు అఫ్తాబ్ అమీన్ పూనావాలాకు తీహార్ జైలులో భద్రత కల్పించాలని ఢిల్లీ కోర్టు ఆదేశించింది. తోటి ఖైదీలు తన ముఖంపై పదునైన ఆయుధాలతో దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని అఫ్తాప్ కోర్టుకు చెప్పడంతో జైలు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. గత 10 రోజులుగా కొందరు ఖైదీలు తనను బెదిరిస్తున్నారని, ముఖాన్ని కోస్తామని అంటున్నారని కోర్టుకు అఫ్తాబ్ తెలిపారు.


ఏడునెలల తర్వాత న్యాయవాదిని కలిసిన ఇమ్రాన్‌ఖాన్

రావల్పిండి, నవంబరు 3: పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత సోమవారం తన న్యాయవాదిని కలిశారు. రావల్పిండిలోని కట్టుదిట్టమైన భద్రత ఉండే అదియాలా జైల్లో ఈ సమావేశం జరిగింది. అనేకసార్లు దరఖాస్తు చేసుకున్న అనంతరం జైలు అధికారులు ఈ భేటీకి అనుమతించినట్లు తెలుస్తోంది. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీ కూడా దాదాపు 11 నెలల తర్వాత తమ న్యాయవాది బారిస్టర్ సల్మాన్ సఫ్దర్‌ను కలిశారు. సోమవారం సాయంత్రం సుమారు 40 నిమిషాల పాటు ఈ సమావేశం సాగింది.

ఒమన్ తీరంలో భారత్ సిబ్బంది ఉన్న నౌకపై దాడి, ఒకరి మృతి

మస్కట్, నవంబరు 3: ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ఓ నావికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే సామాన్య నావికులపై దాడులు వెంటనే ఆపాలని మరోసారి స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరింది. భారత జెండాతో ప్రయాణిస్తున్న ఎంఎస్‌వీ అల్ జుసుఫీ అనే నౌక సోమవారం ఒమన్ తీరంలో లిమా ప్రాంతం సమీపంలో ప్రయాణిస్తుండగా దాడికి గురైంది. నౌకలో మొత్తం 14 మంది భారతీయులు ఉన్నారు. వారిలో 13 మందిని రక్షించారు. మరో నావికుడు ప్రాణాలు కోల్పోయాడు.

లైంగిక వేధింపుల ఫిర్యాదులపై మాల్దీవుల మాజీ మంత్రి అరెస్టు



మాలే, నవంబరు 3: చిన్నారిపై లైంగిక వేధింపుల ఆరోపణలపై మాల్దీవుల మాజీ మంత్రి అబ్దుల్లాను అరెస్టుచేశారు. చిన్నపిల్లలను లైంగికంగా వేధించినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మాల్దీవు పోలీసులు దీనిపై ఓ ప్రకటన రిలీజ్ చేశారు. కోర్టు వారెంట్ ప్రకారం రాత్రి 9.59 నిమిషాలకు మాజీ మంత్రి అబ్దుల్లాను అరెస్టు చేసినట్లు చెప్పారు. గతంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌గా చేశారాయన. వాస్తవానికి 2028లో జరగబోయే దేశాధ్యక్ష ఎన్నికల్లో ఆయన మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేయాల్సి ఉన్నది.

ఎవరెస్ట్ సమీపంలో రెండు హెలికాప్టర్లు ఢీ.. పైలట్లు సురక్షితం



కఠ్మాండు, నవంబరు 3: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ సమీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ప్రాంతానికి సమీపంలో రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఓ భారతీయుడు ప్రాణాలు కోల్పోగా మరో వ్యక్తి గాయపడ్డాడు. పర్వత ప్రాంతంలో హెలికాప్టర్లు ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నేపాల్‌లోని సోలుఖుంబు జిల్లాలో ఫెరిచే ప్రాంతంలో మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది.

రాష్ట్రంలో కొత్తగా 40,349 సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు

విద్యుత్ నియంత్రణ కమిషన్ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: తెలంగాణలో పిఎం సూర్యఘర్ పథకం కింద 40,349 ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప ఏర్పాఉటకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు గాను అంచనా వ్యయం రూ.525 కోట్లు కాగా, ఇందులో సబ్సిడీ కింద కేంద్రం రూ.242 కోట్లను, మిగిలిన రూ.283 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి తెలంగాణలో ఇప్పటి వరకు దాదాపు 99,259 దరఖాస్తులు రాగా, వీటిలో అర్హులైన వారి ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు పూర్తయ్యాయి. ఈ రూఫ్‌టాప్ యూనిట్లను ప్రస్తుతం అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగదారుల్లో 40,349 మందికి అందుబాటులోకి రానుండటంతో పంపిణీ సంస్థలకు దాదాపు రూ.444 కోట్లు మిగలనున్నాయని అంచనా వేసింది. కాగా కోటి కుటుంబాల ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసేందుకు కేంద్రం 2024న ఫిబ్రవరి 13 పీఎంసూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనను ప్రారంభించింది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడం ద్వారా కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించడం. అయితే ఇది వచ్చే ఏడాది మార్చి 31 నాటికి ముగియనుంది. ఈ పథకం 2 కిలోవాట్ల సిస్టమ్‌ల కోసం వ్యయంలో 60 శాతం, 2 నుండి 3 కిలోవాట్ల సామర్థ్యం గల సిస్టమ్‌ల కోసం అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం యూన కేంద్ర ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఇంటి పైకప్పు సోలార్ సామర్థ్యాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వం రూ.78,వేల వరకు సబ్సిడీ అందిస్తుంది.

నిజామాబాద్‌లో అటవీభూముల పరిరక్షణకు పటిష్టచర్యలు చేపట్టాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లాలో అటవీ భూముల పరిరక్షణకు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశం చారు. జిల్లాలో అటవీ భూముల రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. దీంతో పాటు వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకో వాలని, వేటగాళ్ల నుంచి వాటిని కాపాడాలని ఆమె ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అటవీ భూముల పరిరక్షణ, వ న్యప్రాణుల సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ విస్తీర్ణ ం, వన్య ప్రాణుల సంరక్షణ ఇతర అంశాల స్థితిగతులు, చట్టాల అమలు పక్కాగా వుండాలని కోరారు. ఎక్కడా ఎలాంటి అతిక్రమణలు వుండరా దని ఆమె తెలిపారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం తగ్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఎక్కడా అటవీ భూములు అన్యా క్రాంతం కాకుండా పక్కాగా సరిహద్దులు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సరిహద్దు సమస్య నెలకొని ఉన్న ప్రాంతాల్లో అటవీ, రెవెన్యూ శా ఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ, జాయింట్ సర్వే ద్వారా రికార్డులు పక్కాగా పరిశీలిస్తూ సరిహద్దులను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని ఆమె తెలిపారు. అటవీ భూముల పరిరక్షణకు అటవీ శాఖ సిబ్బందికి పో లీసులు అందిస్తున్న సహకారంపై కొత్వాల్ సాయి చైతన్య వివరించారు. అటవీ భూములు, వన్య ప్రాణుల సంరక్షణకు పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన వెల్లడించారు. అటవీ చట్టాల అమలు గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ వి వరించారు. సిరికొండ ప్రాంతంలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యుత్ ఫిర్యాదుల స్వీకరణ

సమస్యల పరిష్కారానికి చర్యలు

వినియోగదారుల దినోత్సవంలో అధికారులు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్‌కు సంబంధించి వినియోగదారుల నుండి అధికారులు ఫిర్యాదులు చేశారు. దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో మంగళవారం జాతీయ విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరిగింది. వివిధ జోన్లు, సర్కిళ్లు, డివిజన్లు, సబ్ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ బిల్లులు, కొత్త సర్వీసులు, 11 కేవీ హెచ్‌టీ సర్వీసులు, యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జీలు, సోలార్ నెట్ మీటర్లు, గృహజ్యోతి తదితర అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. వారి నుండి ఫిర్యాదులు, సూచనలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పలుచోట్ల రైతులు, ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల న్నారు. వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ, తెగిపడిన విద్యుత్ తీగలను తాకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ లైన్లకు చెట్ల కొమ్మలు తగలడం వల్ల కలిగే ప్రమాదాలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో పాటించాల్సిన భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. వినియోగ దారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి లోకల్ కోర్టులు

గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరం చైర్మన్ మాధవరావు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు లోకల్ కోర్టులను నిర్వహించనున్నట్లు కంజ్యూమర్స్ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరం చైర్మన్ కె మాధవరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలని ఆరు ప్రాంతాల్లో లోకల్ కోర్టులు 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచుగా అంతరాయాలు, తక్కువ లేదా అధిక వోల్టేజీ సమస్యలు, విద్యుత్ మీటర్లకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ బిల్లుల్లో తప్పులు, కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరులో నిరాకరణ లేదా జాప్యం, విద్యుత్ శాఖ నుంచి వినియోగదారులకు అందాల్సిన సేవల్లో జాప్యం తదితర సమస్యలపై వినియోగదారులు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చన్నారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులతో విచారణ జరిపి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోనున్నారని వివరించారు. సంబంధిత సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను లోకల్ కోర్టులో నేరుగా తెలియజేసి పరిష్కారం పొందాలని పేర్కొన్నారు.

అసెంబ్లీ ప్రాంగణంలో కానిస్టిట్యూషనల్ క్లబ్ భవన నిర్మాణం

ప్రణాళికలను పరిశీలించిన సిఎస్ సంజయ్‌జాజు

పర్యావరణహిత, సుస్థిర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి



మంగళవారం కానిస్టిట్యూషనల్ క్లబ్ భవన నిర్మాణం ప్రతిపాదిత అభివృద్ధి పనులకు గుర్తించిన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంజయ్‌జాజు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో కానిస్టిట్యూషనల్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం అసెంబ్లీ ప్రాంగణాన్ని సందర్శించి, అక్కడ ప్రతిపాదించిన అభివృద్ధి, సుంద రీకరణ పనులు ప్రణాళికలపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాతో కలసి పరిశీలించారు. శాసనసభ స్పీకర్, శాసన మండలి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ లతో పాటు శాసన సభ కార్యదర్శి, శాసన మం డలి కార్యదర్శుల నివాస భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతి పాదనల వివరాలను తెలుసుకున్నారు. అలాగే, శాసనసభ ప్రాంగణానికి సంబంధించిన ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్, అనుబంధ భవనం ఏర్పాటు, ఇతర అనుబంధ సౌకర్యాల అభివృద్ధి అంశాలను కూడా తెలుసుకున్నారు. ప్రస్తుతం పర్యాటక శాఖకు చెందిన భూమిని శాసనసభకు బదలీ చేయ డంతోపాటు, పక్కనే ఉన్న డీజీపీ కార్యాలయానికి సంబంధించిన కొంత భూమిని కూడా శాసనసభకు బదలీచేసే అంశంపై కూడా చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిపాదిత అభివృద్ధి పనులకు గుర్తించిన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనుబంధ భవనం, పరిపాలనా భవనం, శాసనసభా పక్ష కార్యాలయాలు, విశ్రాంతి భవనం, క్రీడా మైదా నం, పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రతిపా దనలపై సమీక్షి ంచారు. ప్రాజెక్టు ప్రతిపాదనలు, ప్రస్తుత స్థలపరిస్థితులు, ఇంజి నీరింగ్ అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టులో పర్యావరణహిత, సుస్థిర అభివృద్ధి విధానాలను అను సరిం చాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న పచ్చదనానికి ఎలాంటి విఘాతం కలగకుండా, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గిస్తూ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఆయన తెలిపారు. ఈ పర్య టనలో ఆర్డీఓ రామకృష్ణ, తహసీల్దార్ నయీముద్దీన్, ఆర్‌అండ్‌బీ ఎస్.సి మాధవి, ఇఇ మనోహర్‌బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా ఒకే ధరల విధానం

చికెన్ ధర రూ.110 మాత్రమే ఉండాలి

కేంద్రానికి పౌల్ట్రీ సంఘాల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా చికెన్‌కు ఒకే విధమైన ధరల విధానాన్ని అమలు చేయాలని పౌల్ట్రీ సంఘాలు కేంద్రాన్ని కోరాయి. లైవ్ చికెన్ ధర కిలో కనీసం రూ.110 ఉండేలా కోళ్ల దాణా ధరలు తగ్గించేందుకు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశాయి, హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి దేశవ్యాప్తంగా పౌల్ట్రీ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. పండుగల సమయంలో చికెన్ వినియోగం తగ్గడంతో ధరలు పడిపోయాయని, అయితే ఇది తాత్కాలికమేనని తెలిపారు. రైతులు, వ్యాపారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుని సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు.

ధరల్లో స్థిరత్వం కోసం సంఘాల మధ్య సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. మొక్కజొన్న, సోయాబీన్ ధరల పెరుగుదలతో కోళ్ల దాణా ఖర్చులు భారీగా పెరిగాయని వాటి ధరలను తగ్గించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలన్నారు.

జన్యుమార్పిడి లేని మొక్కజొన్నను సుంకాలు లేకుండా దిగుమతి చేసుకునేందుకు అనుమతించాలని సూచించారు. సోయాబీన్ దిగుమతులపైనా వెసులుబాట్లు కల్పించాలని పేర్కొన్నారు. పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే వారం చివర్లో న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణేతలను కలిసి తమ డిమాండ్లను వివరించనున్నారు. మార్కెట్ స్థిరత్వం, దాణా ధరల నియంత్రణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించనున్నారు.

మిక్స్‌డ్ ఫార్మింగ్ సిస్టమ్‌లో మొక్కజొన్న విస్తరణ

ఉత్పత్తి 75 మిలియన్ టన్నులు పెంచే లక్ష్యం

వ్యవసాయ విస్తరణ, మెరుగైన పంట నిర్వహణతో పురోగతి

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ జాట్

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: ఆహారం, పశు గ్రాసం, మేత, ఇంధ నం అనే సాంప్రదాయ నాలుగు ఎఫ్ విధానాన్ని (మిక్స్‌డ్ ఫార్మింగ్ సిస్టమ్), రైతులను కేంద్రంగా ఉంచి ఐదు ఎఫ్ నమూనాగా విస్తరించాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ ఎంఎల్ జాట్‌పిలుపునిచ్చారు. హైదరా బాద్‌లోని ఐసీఏఆర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్‌లో మూడు రోజుల పాటు జరుగుతున్న అంతర్జాతీయ మొక్కజొన్న సదస్సు–2026లో ఆయన మాట్లాడుతూ సాంకేతిక ఆవిష్కరణలు, మెరుగైన పంట నిర్వహణ, వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా రాబోయే దశాబ్దంలో మొక్కజొన్న ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి ప్రస్తుతం 55 మిలియన్ టన్నులుగా ఉండగా, దీన్ని 75 మిలియన్ టన్నులకు పెంచాలని కేంద్రం లక్ష్య ్యంగా పెట్టుకుందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో మొక్కజొన్న ఉత్పాదకత గణనీయంగా మెరుగుపడిందని, అయితే దిగుబడిలో ఉన్న అంతరాలను పూడ్చి, వ్యవసాయ లాభదాయకతను పెంచడానికి పరిశోధన, వ్యవసాయ విస్తరణ మరియు మెరుగైన పంట నిర్వహణ ద్వారా మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరిశోధన అధిక ఆదాయాలు, మెరుగైన జీవనోపాధులుగా మారాలని తెలిపారు. నూనెగింజలు, పప్పుధాన్యాల పంటలకు అంతరాయం కలగకుండా, అన్ని కాలాల్లో మరియు వ్యవసాయవాతావరణ మండలాల్లో మొక్కజొన్న సాగును విస్తరించాలని సూచించారు. అలాగే ముఖ్యంగా ప్రభుత్వ రంగ హైబ్రిడ్ విత్తనాలతో సహా సరసమైన నాణ్యమైన విత్తనాలను అందించాలని చెప్పారు. ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్స్) డీకే యాదవ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో 329 మొక్కజొన్న హైబ్రిడ్‌లను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మొక్కజొన్నపై అఖిల భారత సమన్విత పరిశోధన ప్రాజెక్టును బలోపేతం చేయాలన్నారు. మెరుగైన పోషక విలువలు, జీవ, నిర్జీవ ఒత్తిళ్లను తట్టుకునే శక్తితో అధిక దిగుబడినిచ్చే రకాలను అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇథనాల్ ఫీడ్‌స్టాక్‌గా మొక్కజొన్నకు ఉన్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు, యాంత్రీకరణ, సమర్థవంతమైన ఇన్‌పుట్ వినియోగం, ప్రభుత్వ రంగ విత్తన ఉత్పత్తిని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సదస్సులో మారుతున్న ప్రపంచంలో ఆహారం, పశువుల మేత, పశుగ్రాసం, ఇంధనం, సుస్థిరత కోసం మొక్కజొన్న విప్లవం అనే అంశంపై చర్చించనున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు దేశవ్యాప్తంగా, పలు ఇతర దేశాల నుంచి శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు, విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, అభివృద్ధి భాగస్వాములు, పారిశ్రా మికవేత్తలు, రైతు సంఘాలతో సహా 500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

తుఫాన్‌లో పంట కోతల వాయిదా

సమగ్ర సేద్యంతో రైతులకు నిత్యాదాయం

యాసంగిలో చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: మురసు తుఫాను ప్రభావం నేపథ్యంలో వర్షాలతో తడిసే ప్రమాదం ఉన్నందున రాష్ట్రంలో పంటల కోతలను వాయిదా వేసుకోవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వర్షాతో రైతులు పంటల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నుండి మంగళవారం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా పంట కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని చెప్పారు. అలాగే రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యంతో పాటు, పాడి, చేపల, కోళ్ల పెంపకం వంటి వాటిని సమీకృతం చేసుకోవాలని, తద్వారా ప్రతిరోజూ ఆదాయం పొందేలా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం ద్వారా రైతులు నష్టాలను అధిగమించవచ్చన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రస్తుత యాసంగి సీజన్‌లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అధిక నీటి అవసరం ఉన్న పంటల విషయంలో పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగు చేసుకునే చిరుధాన్యాలు, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రైతులకు ముందస్తు అవగాహన కల్పించడంతో పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన సలహాలు అందించాలని పేర్కొన్నారు. రైతుల ఆరోగ్యం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. రసాయన పురుగుమందులను అవసరమైన మేరకు, శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులోనే విని యోగించాలని, పిచికారీ సమయంలో తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో రైతులకు రక్షణ కిట్లను పంపిణీ చేశారు. అలాగే యూపీఐ డిజిటల్ చెల్లింపుల వినియోగంపై



రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నుండి మంగళవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఎన్‌పీసీఐ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి వ్యవ సాయ శాఖ అధికారులు, తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, డైరెక్టర్ డాక్టర్ బి. గోపి, ఆర్టీసి ఎండి నాగిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

తొలగించిన ఉద్యోగుల కేసుల పునఃపరిశీలన

దరఖాస్తులకు ఈ నెల 14 చివరి తేదీ

ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో విధుల నుండి తొలగించిన ఉద్యోగులకు సంబంధించి పున:పరిశీలన చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా 2023 నుంచి 2025 మధ్య కాలంలో విధులకు గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించనున్నట్లు మంగళవారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. తొలగించిన ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 2023, జనవరి 1 నుండి 2025, డిసెంబరు 31వ తేదీ మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా తొలగించబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

2026, ఏప్రిల్ 1వ తేదీ నాటికి 46 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని పేర్కొంది. సంస్థ మార్గదర్శకాల ప్రకారం తొలగించబడిన కాలానికి ముందున్న గత 05 క్యాలెండర్ సంవత్సరాలలో ఏదైనా 2 సంవత్సరాలలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి. జనరల్ అసిస్టెంట్ ట్రైనీ, కేటగిరీ 1 పోస్టులో పునఃనియామకం కోసం వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. అర్హత కలిగి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే డిస్మిస్డ్ ఉద్యోగులు తగిన ప్రొఫార్మాలో దరఖాస్తును పూర్తి చేసి, తాము చివరగా పనిచేసిన గని లేదా డిపార్ట్‌మెంట్ అధిపతికి సమర్పించాలి. దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ ఈ నెల 14గా సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఏరియా జనరల్ మేనేజర్లు అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, తదుపరి చర్యల నిమిత్తం నిర్ణీత తేదీలోగా సంబంధిత అధికారులకు పంపించాలని సూచించింది. పూర్తి వివరాల కోసం సంబంధిత గనులు లేదా శాఖల అధికారులను సంప్రదించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.



నిర్మల్‌లో మహాపాదయాత్ర నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతున్న బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

కాషాయ జనసంద్రంగా నిర్మల్

ప్రజాస్వామ్య పరిరక్షణకు కదం తొక్కిన బిజెపి కార్యకర్తలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 3, ప్రభాతవార్త: నిర్మల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్రకు ప్రజలు, బీజేపీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. కాషాయ జెండాలతో నిర్మల్ పట్ట ణం జనసంద్రంగా మారింది. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్, ఇండి కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా ఈ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల ఓట్లు దండుకుని రేవంత్ రెడ్డి మూటలు మోస్తున్నారని విమర్శించారు. పద విని కాపాడుకునేందుకు ప్రతివారం ఢిల్లీకి మూటలు పంపుతూ రాహుల్ గాంధీ చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించిందని, నాలుగు వేల రూపాయల పెన్షన్, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రైతు భరోసా పథకాలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ కోట్లాది మంది ప్రజల గుండెల నుంచి పుట్టిన నాయకుడని, ప్రజల చేత మూడోసారి ఎన్నుకోబడ్డ మహా నాయకుడిని కొందరు ఏమీ చేయలేరని అన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన యువతకు, మహిళలకు, విద్యార్థులకు, రైతులకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, తెలంగాణ ఇన్‌చార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర సహ ఇన్చార్జులు అభయ్ పాటిల్, రేఖా శర్మ, ఎంపీలు ఈటల రాజేందర్, గోడం నగేష్, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాయల్ శంకర్, రాకేష్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, పాల్వాయి హరీశ్‌బాబు, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో, కరవు సహాయంపై అమిత్‌షా ఎందుకు నోరు విప్పలేదు?

ఆర్‌ఆర్ టాక్స్ నిజమైతే సిబిఐ, ఇడి విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?

ప్రజాసమస్యల పరిష్కారం కోసం బిఆర్‌ఎస్ పోరాటం ఆగదు: దాసోజు శ్రవణ్

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం తీవ్ర కరవు కాటకాలతో, గ్రౌండ్ వాటర్ పడిపోయి రైతంగం, ప్రజలు అల్లాడుతుంటే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఘాటుగా విమర్శించారు. మంగళ



మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

వారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విల కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 నుంచి కేసీఆర్ ఇచ్చిన నీళ్లతో వ్యవసాయం చేసిన రైతన్నలు, ఇవాళ మళ్లీ నీళ్ల లేక, గ్రౌండ్ వాటర్ పాతాళానికి పడి పోవ డంతో బోర్లపై ఆధారపడే దుస్థితికి వచ్చారని పేర్కొన్నారు. ఫిబ్రవరి, మార్చిలోనే మెటీ రియాలజీ డిపార్ట్‌మెంట్ ఎల్ నినో కరువు రాబో తుందని హెచ్చరించినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం సమాయత్తం కాలేదని దుయ్యబట్టారు. పక్క రాష్ట్రం కంటే దారుణమైన పరిస్థితుల్లోకి తెలంగా ణను నెట్టివేసారని, ఒక పక్క తెలంగాణ పొలాలు ఎండిపోతుంటే, మరో పక్క 750 టీఎంసీల గోదావరి నీళ్లు, 250 టీఎంసీల కృష్ణా నీళ్లు (మొత్తం 1000 టీఎంసీలు) ఆంధ్రాకు తరలిపోతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూ స్తోందని ధ్వజమెత్తారు. కన్నెపల్లి వద్ద కేవలం రూ. 10 కోట్లతో రబ్బర్ డ్యామ్ కడితే రెండు టీఎంసీల నీటిని కాపాడుకోవచ్చు, కానీ ఆ సోయి కూడా ప్రభుత్వానికి లేదవి విమర్శించారు. అమిత్ షా, మోడీల ఆర్‌ఆర్ టాక్స్ అని ఆరోపణలు చేయడం తప్ప, తమ చేతిలో ఉన్న సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలతో విచా రణ ఎందుకు జరిపిం చడం లేదు? ప్రశ్నిం చారు. ఢిల్లీకి చార్టర్డ్ ఫ్లైట్లలో సంచులు పోతున్నాయని అంటుంటే చూస్తూ ఊరుకుంటారా? ఇది గల్లీల కుస్తీ ఢిల్లీల దోస్తీ కాకపోతే మరేమిటి? అని ప్రశ్నించారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయిన మిరప రైతులు

నిలువునా ముంచిన అక్రమార్కులు

నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త : తెలంగాణలో నకిలీ మిరప విత్తనాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. నకిలీ విత్తనాల సరఫరా కారణంగా మూడు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మిరప రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారు. కొందరు కేటుగాళ్లు, బినామీ కంపెనీలు తక్కువ నాణ్యత గల విత్తనాలను ప్రసిద్ధ బ్రాండ్ల ప్యాకెట్లలో ప్యాక్ చేసి అంటగట్టడంతో అవి ఇప్పుడు పూత, కాత లేక అమాయక రైతులు ఆర్థికంగా నష్టాలై కన్నీటి పర్యంతమవుతున్నారు. నకిలీ విత్తనాల వల్ల కలిగిన నష్టాలపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు బలంగా పెరిగినప్పటికీ పూత, కాత లేకపోవడంతో తమకు గణనీయమైన నష్టం వాటిల్లిందని ఆందోళన చెందుతున్నారు. తాము సాగులో భారీగా పెట్టుబడులు పెట్టినా ఎలాంటి రాబడి పొందలేదని వాపోతున్నారు. విత్తన కంపెనీలపై సమగ్ర విచారణ జరపాలని, ఆ కంపెనీలు, వాటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ ఖరీఫన సీజనులో బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి ఈ నకిలీ విత్తనాలు సరఫరా అయ్యాయి. రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్, సూర్యాపేట్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, ములుగు, నల్లగొండ తదితర జిల్లాల్లో ఈ నకిలీ మిరప విత్తనాలను సాగు చేసిన పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులు ముఖ్యంగా కలష్, ఈషా, కుబేర్ 305, రాఖీ వంటి మిరప రకాలను సాగు చేశారు. అయితే, మూడు నెలలు గడిచినా పంటలు ఫలించలేదు. రైతులు ఎకరానికి రూ. 3 లక్షల వరకు పెట్టుబడి పెట్టి భారీ నష్టాలను చవిచూశారు. జిల్లాలోని తాడూరు మండలం గుంతకోడూరు వంటి గ్రామాల్లో నకిలీ విత్తనాల వల్ల దాదాపు 150 ఎకరాలకు పైగా మిర్చి పంట పూర్తిగా దెబ్బతింది. రైతులు ఎకరాకు రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారు. మొక్కలు ఏపుగా పెరిగినా పూత, కాత రాకపోవడంతో ఆవేదన చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట మిర్చి మొక్కలతో నిరసన తెలిపారు. కలష్, ఈశా, కుబేర్ 305, రాఖీ వంటి విత్తన రకాల్లో ఈ మోసాలు జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసేందుకు వారు మిరప మొక్కలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకువచ్చారు నష్టాల నుండి కోలుకోవడానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల సరఫరాపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా అధికారులను కోరారు. దీనికి బాధ్యులైన కంపెనీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రూ.3 లక్షల కోట్ల రక్షణ ఉత్పత్తుల తయారీ

రూ.50వేల కోట్ల రక్షణ ఎగుమతులు లక్ష్యం



రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ, నవంబరు 3: మారుతున్న యుద్ధతంత్రాలను దృష్టిలో ఉంచుకొని సైనిక సామర్థ్యాలను ఎప్పటికప్పుడు బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణకు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆయుధాలు, యుద్ధ పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించి, దేశీయంగానే వాటిని తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలనేదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువను రూ.3 లక్షల కోట్లకు, రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మంగళవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో జరిగిన రక్షణ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ రికార్డు స్థాయిలో రక్షణ బడ్జెట్ పెంచినట్లు చెప్పారు, సాంకేతికతతో నడిచే ఆధునిక యుద్ధ అవసరాలకు అనుగుణంగా సైన్యాన్ని సిద్ధం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ముఖ్యంగా బడ్జెట్, మూలధన సేకరణ, సాంకేతికత, మానవ వనరులు వంటి కీలక రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. 202627 ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్‌ను రికార్డు స్థాయిలో రూ.7.85 లక్షల కోట్లకు పెంచినట్లు, అందులో రూ.2.19 లక్షల కోట్లు మూలధన కేటాయింపులు ఉన్నాయని చెప్పారు. సైన్యాన్ని ఆధునీకరించే ప్రక్రియలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన అసాని, భైరవ్, శక్తిబాన్ ప్లాటూన్ల గురించి ఆయన మాట్లాడారు. భారత సైన్యంలో ప్రవేశపెట్టిన ఈ కొత్త మిలిటరీ విభాగాలు యుద్ధభూమిలో మారుతున్న పరిస్థితులను ఎదుర్కోవడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని ప్రశంసించారు. అయితే, భద్రతా సవాళ్లు, ఒకేసారి పలు రంగాల్లో ఎదురయ్యే ముప్పులను ఎదుర్కొనే సైన్యాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని అన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డితో టిజెఎస్ చీఫ్ భేటీ

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలోని బోధి పెవిలియన్‌లో మంగళవారం సాయంత్రం తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం నేతృత్వంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు కలిశారు. పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి వారిని కోరారు. ఈ మేరకు జన సమితి అధ్యక్షుడు కోదండరాం సానుకూలంగా స్పందించారు.

తాళం వేసిన ఇళ్లే లక్ష్యం

చోరీ కేసును ఛేదించిన అల్వాల్ పోలీసులు

బేగంపేటలో నిందితుడి అరెస్ట్

29.2 తులాల బంగారం, 27 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం

నేరేడ్‌మెట్, మల్కాజిగిరి కమిషనరేట్, నవంబరు 3, ప్రభాతవార్త : తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ముఠాకు చెందిన కేసును అల్వాల్ పోలీసులు ఛేదించారు. అల్వాల్‌లోని జానకీనగర్ కాలనీలో జరిగిన భారీ ఇంటి దొంగతనం కేసులో ఒక నిందితుడిని అరెస్టు చేసి, అతడి నుంచి సుమారు 29.2 తులాల బంగారు ఆభరణాలు, 27 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. తాళాలు పగులగొట్టి చోరీపోలీసుల వివరాల ప్రకారం.. ఓల్డ్ అల్వాల్‌లోని జానకీనగర్ కాలనీకి చెందిన గంటి సుబ్రహ్మణ్య కార్తీక్ అక్టోబర్ 31న సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి కాప్రా పరిధిలోని దమ్మాయిగూడకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి వెళ్లగా, నవంబర్ 1న తెల్లవారుజామున ఇంటి మొదటి అంతస్తు తలుపు తెరిచి ఉందని పొరుగువారు సమాచారం అందించారు. వెంటనే ఇంటికి చేరుకుని పరిశీలించగా, కింద అంతస్తు ప్రధాన ద్వారం, మొదటి అంతస్తు తలుపుల తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు ఇంట్లోని వస్తువులు చిందరవందరగా కనిపించాయి. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ.1.20 లక్షల నగదును అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బేగంపేటలో పట్టివేదర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు నవంబర్ 3న బేగంపేటలోని బలంరాయ్ ఎక్స్‌రోడ్స్ వద్ద పోలీసులు నిఘా పెట్టారు. పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన నితిన్ ఫ్రాన్సిస్ అలియాస్ బబ్లూను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం అతడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కేసులో మరో నిందితుడు దర్లా నెహెమ్యా అలియాస్ బ్రూస్‌లీ పరారీలో ఉండగా, అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. భారీగా ఆభరణాల స్వాధీనంనిందితుడి వద్ద నుంచి నాలుగు తులాల బంగారు హారం, 1.5 తులాల బంగారు గొలుసు, ఐదు తులాల నాలుగు బంగారు గాజులు, మూడు తులాల చెవి కమ్మలు, 6.2 తులాల పొడవాటి బంగారు హారం, ఇతర బంగారు గొలుసులు, లాకెట్లు, చిన్నారుల ఉంగరాలు, మట్టెలు, నల్లపూసల రోపు తదితర ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు సుమారు 27 తులాల వెండి వస్తువులు, నిందితుడు వినియోగించిన రెడ్‌మీ సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న బంగారం సుమారు 29.2 తులాలు కాగా, వెండి 27 తులాలుగా పోలీసులు వెల్లడించారు.

కేంద్ర ప్రాయోజిత నిధులు పూర్తిస్థాయిలో వినియోగం

డి.సిఎం భట్టివిక్రమార్క

హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: కేంద్ర నిధులు పూర్తి స్థాయిలో రాబట్టేలా కృషి చేయాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై మరింత దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జరిగిన సమీక్షలో మాట్లాడుతూ కేంద్ర పథకాల కింద కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు, అంతేకాకుండా ఆయా పథకాల ద్వారా ఆశించిన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం నుంచి నిధులు పొందేందుకు ఉన్న అన్ని అవకాశాలను శాఖల వారీగా గుర్తించాలని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సకాలంలో సమర్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల మార్గదర్శకాలను పరిశీలించి, అర్హతలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని చెప్పారు. సంబంధిత కేంద్ర శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ నిధుల సాధనకు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి గరిష్ఠ స్థాయిలో నిధులు రాబట్టుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.

వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను సమర్థవంతంగా ఖర్చు చేయడంతో పాటు, వాటి ద్వారా ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా 40 శాతం నిధులను సమకూర్చుతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నిధుల ఖర్చుపైనే కాకుండా వాటి ద్వారా సాధిస్తున్న ఫలితాలు, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపైనా కేంద్రీకరించాలని పేర్కొన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఢిల్లీలోని లైజన్ అధికారుల సేవలను అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కేంద్రం నుంచి నిధుల విడుదల సాధించడంతో పాటు, పెండింగ్ అంశాల పరిష్కారానికి వారితో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖల్లో ప్రస్తావించిన అంశాలపై కూడా సకాలంలో తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు కేంద్రం అందించే ప్రత్యేక సహాయ పథకం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) వంటి కేంద్ర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పథకాల అమలుకు ఆటంకంగా ఉన్న పెండింగ్ సమస్యలు, సాంకేతికపరమైన ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. ముఖ్యంగా నీటిపారుదల, పట్టణాభివృద్ధి, రవాణా, వ్యవసాయం, వైద్య ఆరోగ్య శాఖలు కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఇందులో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

దేశంలో అక్రమ వలసదారుల ఓటర్లు ఉంటే 12 యేళ్లుగా ఏం చేస్తున్నారు? : ఎంపి చామల

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కార్‌పై కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి బలం ఉన్న చోటే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలో శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు 'సర్'ను ఆయుధంగా బీజేపీ వాడుతోందని మండిపడ్డారు. దేశంలో మూడు కోట్ల అక్రమ వలసదారుల ఓటర్లు ఉన్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ పన్నెండేళ్లుగా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నగరంలో సోమవారం బిజెపి నిర్వహించిన పాదయాత్ర, సభలో పాల్గొన్న అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఎంపీ చామల మంగళవారం విలేకరుల సమావేశంలో కౌంటర్ ఇచ్చారు. బిజెపి ఎప్పటికీ అధికారంలో ఉంటుందన్న అమిత్ షా వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. 'సర్'ను అడ్డం పెట్టుకొని శాశ్వతంగా అధికారంలో ఉండాలని చూస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ఓట్ల దానంతో తెలంగాణలో 8 మంది ఎంపీలు గెలిచారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు.

మణిపూర్‌లో అల్లర్లు జరుగుతుంటే కేంద్ర హోం మంత్రిగా అమిత్ షా అక్కడికి వెళ్లకుండా తెలంగాణకు వచ్చారని విమర్శించారు. దేశంలోకి ఎంత మంది విద్రోహ శక్తులు వచ్చారు? అంతర్గత భద్రత పరిస్థితి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా గుజరాత్ నుంచి ఢిల్లీకి వచ్చారని, అప్పటి నుంచి దేశానికి దరిద్రం పట్టిందని విమర్శించారు. వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్‌లోనే ఉన్నారు కదా? అని ఎంపీ చామల ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి చేస్తారా? లేకపోతే చేయరా? అని ఆయన ప్రశ్నించారు. ఈ నెల నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ డిమాండ్ల మేరకు జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించాలని, ఆయనపై విచారణ జరిపించాలని, తొలగించిన ఓట్లను సరిచేసి వాటిని యాడ్ చేయాలని, డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే నిధులు ఇస్తామనే ఆలోచనను మానుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అని బీజేపీ నేతలు అంటున్నారని.... తాము తలుచుకుంటే 2 సీట్లు ఉన్న కమలం పార్టీ ఈ స్థాయికి వచ్చేదా అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

ఢిల్లీలో మరింత క్షీణిస్తున్న వాయుకాలుష్యం

న్యూఢిల్లీ, నవంబరు 3: పండుగల సీజన్ సమీపిస్తుండగా, దేశ రాజధాని ఢిల్లీని మరోసారి వాయు కాలుష్యం కమ్మేసింది. గాలి నాణ్యత సూచీ 300 మార్కును దాటడంతో వెరీ పూర్ కేటగిరీకి పడిపోయింది. దీపావళికి కొద్ది రోజుల ముందే ఈ పరిస్థితి నెలకొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భారత్‌లోని పంజాబ్, హర్యానాలతో పాటు పొరుగున ఉన్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో పెద్ద ఎత్తున జరుగుతున్న వ్యవసాయ వ్యర్థాల దహనమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన శాటిలైట్ డేటా ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది. గతనెల ఒకటి నుంచి 29 మధ్య పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఏకంగా 13,241 వ్యవసాయ వ్యర్థాల దహనాలను గుర్తించగా, అదే సమయంలో భారత పంజాబ్‌లో 3,158 దహనాలు నమోదయ్యాయి. వాయవ్య దిశ నుంచి వీస్తున్న గాలులు ఈ పొగను ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతానికి మోసుకొస్తున్నాయి. దీనికి తోడు, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం, గాలి వేగం మందగించడం వంటి కారణాలతో కాలుష్య కారకాలు గాలిలోనే చిక్కుకుపోతున్నాయి. స్థానిక కాలుష్యానికి ఈ పొగ తోడవడంతో పరిస్థితి మరింత దిగజారింది.

జడ్జిలు శ్రీకృష్ణుని బోధనలు అనుసరించాలి

కురుక్షేత్రంలో జరిగిన గీతాప్రవచన కార్యక్రమంలో ఎపి హైకోర్టు జడ్జి జ్యోతిర్మయి

కురుక్షేత్ర (హర్యానా), నవంబరు 3: న్యాయ మూర్తులు భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన శ్రేష్ఠులుగా నడుచుకుంటే అది యావత్ న్యాయ వ్యవస్థని, తద్వారా సమాజాన్ని కూడా ప్రభావితం చేయగలదని అమరావతి హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి పేర్కొన్నారు. కురుక్షేత్రంలో వైభవంగా సాగుతున్న 'మహా భారతంలో శ్రీకృష్ణపాత్ర' ప్రవచనాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. 'నేను నా కన్నా జూనియర్ న్యాయ మూర్తుల కోసం సమావేశాలు నిర్వహిస్తున్నప్పుడు ఇదే అంశాన్ని ప్రస్తావిస్తుంటాను. న్యాయం కోసం కోర్టు గుమ్మం ఎక్కే ప్రతి మనిషికీ ఈ వ్యవస్థ పట్ల విశ్వాసం పెరగాలంటే ఈ గీతా సారం మన నడవడిలో ప్రతిఫలించాలి అని' జ్యోతిర్మయి అన్నారు. తన తల్లి బోధించిన విలువైన సూక్తులు (జీవన సూత్రాలు) తన వ్యక్తిత్వాన్ని ఎలా ప్రభావితం చేశాయో గుర్తు చేసుకుంటూ, గీతా బోధ శక్తిని గురించి కూడా న్యాయమూర్తి జ్యోతిర్మయి ప్రసంగించారు. అమరావతి హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణరావు కూడా ఈ ముగింపు సభలో అతిథిగా పాల్గొంటూ, ఇటువంటి ప్రవచనాల లక్ష్యం భగవంతుని గాథలు వినటంద్వారా భక్తి పెంచు కోవటమేనని, దైవ నామ స్మరణ ఒక్కటే భగవంతుణ్ణి మనసులో నిలుపుకునే మార్గమని అన్నారు. మరో ప్రవచన కర్త డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ మాట్లాడుతూ మహాభారతం మనం ఎలా జీవించాలో సూచించే దిక్సూచి అని సోదాహరణంగా వివరించారు. సీనియర్ పాత్రికేయులు జి. వల్లీశ్వర్ మాట్లాడుతూ 2015లో విన్న షణ్ముఖ శర్మ మహాభారత ప్రవచనాలు తన ఆలోచనా విధానాన్ని, జీవన సరళిని ప్రభావితం చేశాయని ఉదాహరణలతో వివరించారు.

వారణాశిలోని తారకరామ ఆంధ్రా శ్రమం అధ్యక్షులు సుందరశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు. తన ప్రవచనాలను వినడానికి ఎక్కడెక్కడి నుంచో వందలాది తెలుగువారు రావటం శ్రీకృష్ణుని గాథ పట్ల హిందూసమాజంలో ఉన్న భక్తి విశ్వాసాలకు అద్దం పడుతోందని షణ్ముఖ శర్మ అన్నారు. గీతా బోధ జరిగిన కురుక్షేత్రంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ ప్రవచనాలు ఏర్పాట్లు చేసిన గోవిందవఝల కామేశ్వరరావు, తూములూరి బాలాజీ బృందాన్ని ఆయన అభినందించారు.



కురుక్షేత్రంలో 'మహా భారతంలో శ్రీకృష్ణపాత్ర' ప్రవచనాలు ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సామవేదం షణ్ముఖశర్మ, జ్యోతిర్మయి తదితరులు

క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థంగా

తీర్చిదిద్దడమే లక్ష్యం

నేడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమావేశం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతోపాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపడం, క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్, భూసర్వే శాఖలకు సంబంధించిన అంశాలకు క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు తీసుకునే ఉద్దేశంతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నాడు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని షామీర్‌పేటలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇన్‌చార్జి మంత్రులు పాల్గొననున్నారు. రెవెన్యూ సమస్యలు, గృహ నిర్మాణ పథకాల అమలు, భూ సర్వే పురోగతితోపాటు ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించనున్నారు. ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు, క్షేత్రస్థాయిలో సాధించిన పురోగతి, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై ప్రస్తుత సమీక్షల్లో ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. సమీక్షల లక్ష్యం సమస్యలను గుర్తించడమే కాదు.. వాటికి పరిష్కారం చూపడం. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా, శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతమయ్యేలా ఈ సమావేశాలు దోహదపడతాయని మంత్రి తెలిపారు.

నామినేషన్ల గడువు చివరిరోజు వరకు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చు

డిసెంబర్ 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా: సిఇఓ సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ చివరి రోజు వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ నిలిచిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలోని అర్హులు ఓటు కోసం ఈ నెల 6 వరకు ఫారం 18 సమర్పించాలని సీఈవో పేర్కొన్నారు. ఈ నెల 6 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత ఈ నెల 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల సమయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి వచ్చే నెల 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా నామినేషన్ల గడువు చివరి రోజు వరకు కూడా గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనిని కోరిన సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని సిపిఐ నేతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలోని బోధి పెవిలియన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు నేతృత్వం లోని ఆ పార్టీ నాయకుల బృందం సిఎంను కలిసింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాల్సిందిగా సిఎం కోరగా, సిపిఐ నేతలు సానుకూలంగా స్పందించారు. పార్టీలో చర్చించి త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.



భారత్‌తో సంబంధాలు తెగిపోవడంతో

పాక్ వాణిజ్యరంగానికి రూ.3.5 లక్షలకోట్ల నష్టం

పాక్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఛైర్మన్ నూర్‌మమ్మద్ ఖసూరి

కరాచి, నవంబరు 3: భారత్‌తో వాణిజ్య సంబంధాలు నిలిచిపోవడంతో 2019 నుంచి ఇప్పటివరకు పాకిస్థాన్‌కు సుమారు 40 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.3.5 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని పాక్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్ ఖసూరి వెల్లడించారు. పుల్వామా ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వాణిజ్య బంధాలు దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల కోసం ఇప్పుడు పాక్ దూర ప్రాంతాల్లోని దేశాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దీంతో సరుకు రవాణా ఛార్జీలు పెరగడంతో పాటు వస్తువులు చేరేందుకు ఎక్కువ సమయం పడుతోందని వివరించారు. భారత్ నుంచి ముడిసరుకులు దిగుమతి చేసుకునే పాకిస్థాన్ ఔషధ రంగంపై ఈ పరిణామం ప్రభావం చూపిందని ఖసూరి పేర్కొన్నారు. భారత్‌తో తిరిగి వాణిజ్యం ప్రారంభిస్తే ఏటా 2 నుంచి 3 బిలియన్ డాలర్లు ఆదా చేయవచ్చని అంచనా వేశారు. దేశీయంగా పత్తి ఉత్పత్తి తగ్గడంతో వస్త్ర పరిశ్రమకు అదనంగా 5 బిలియన్ డాలర్ల భారం పడిందన్నారు. దీంతో బ్రెజిల్, ఈజిప్ట్, చైనా, అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. పత్తి పండించే ప్రాంతాల్లో రైతులు చెరకు సాగు వైపు మళ్లుతుండటంతో భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చక్కెర, ఎరువులు, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు, ఇనుము, ఉక్కు, కూరగాయలు, భారీ యంత్రాల కోసం కూడా పాకిస్థాన్ దూర దేశాలపై ఆధారపడుతోందని ఖసూరి చెప్పారు. భారత్‌తో వాణిజ్యం పునరుద్ధరిస్తే రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుందని, పెట్రోలియం దిగుమతుల భారం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో భారత పర్యాటకులు పాకిస్థాన్‌లోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలతో పాటు వారి పూర్వీకుల గ్రామాలను సందర్శించేవారని, వాణిజ్య సంబంధాలు తెగిపోవడంతో ఆ పర్యాటక ఆదాయాన్నీ కోల్పోయామని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, కుటుంబ సంబంధాలు మెరుగైన ప్రాంతీయ సహకారానికి పునాదిగా నిలవగలవని పేర్కొన్నారు.

ఓటు హక్కుపై వేటు వేస్తే సహించం

ప్రజల ఓటుతో చెలగాటమాడే అధికారం ఎవరికీ లేదు

ప్రక్షాళన పేరుతో అర్హుల పేర్లు తొలగిస్తే అది హక్కుల హననమే : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,నవంబరు3,ప్రభాతవార్త: ప్రజల ఓటు హక్కుకు గండి కొట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరులను ప్రజాస్వామ్య ప్రక్రియకు దూరం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన నేడిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఖిఖిసర్‌ఖిఖి ప్రక్రియలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై ఘాటుగా స్పందించారు. ప్రతి అర్హ పౌరుడి ఓటుకు రక్షణ కల్పించడం, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్నారు. నేడు హైదరాబాద్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ అంశాలపై స్పందించారు. 'సామాన్యుడి చేతిలో రాజ్యాంగం ఉంచిన అత్యంత శక్తిమంతమైన ఆయుధం ఓటు. అధికారాన్ని అప్పగించడానికీ, పాలకులను ప్రశ్నించడానికీ, అవసరమైతే వారిని మార్చడానికీ ప్రజలకు ఉన్న నిర్ణయాధికారం అందులోనే ఉంది. అటువంటి ఓటు హక్కుతో చెలగాటమాడే అధికారం ఎవరికీ లేదు. ప్రజల తీర్పుతో ఏర్పడే పాలనలో ప్రజలనే నిర్ణయ ప్రక్రియకు దూరం చేసే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్య పునాదులే కదిలిపోతాయి' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఓటరు జాబితాలో ప్రతి పేరు వెనుక ఒక పౌరుడి రాజకీయ అస్తిత్వం, ఆత్మగౌరవం, దేశ భవిష్యత్తును నిర్ణయించాలన్న ఆకాంక్ష ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. అర్హుడైన వ్యక్తి పేరు అన్యాయంగా తొలగిపోతే దానిని సాధారణ పరిపాలనా పొరపాటుగా తీసిపారేయలేమన్నారు. ఒక పౌరుడి హక్కుకు జరిగిన అన్యాయంపై వ్యవస్థ వెంటనే స్పందించి, పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

'తప్పు వ్యవస్థలో జరిగితే దాని భారాన్ని పౌరుడి భుజాలపై మోపడం ఏమిటి? తన పేరు ఎందుకు తొలగిపోయిందో తెలుసుకోవడానికి ఓటరు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఎందుకు రావాలి? హక్కును కాపాడాల్సిన వ్యవస్థే అడ్డంకిగా మారితే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అని ప్రశ్నించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఖఎస్ఐఆర్ అమలుపై తలెత్తిన ఆరోపణలకు స్పష్టమైన సమాధానాలు రావాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.

తొలగించిన ప్రతి పేరుకు కారణం తెలియాలని, సంబంధిత పౌరుడికి సమాచారం అందాలని, తన వాదన వినిపించుకునేందుకు తగిన అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. పొరపాటుగా తొలగిపోయిన అర్హుల పేర్లను సత్వరం పునరుద్ధరించే సమర్థమైన వ్యవస్థ ఉండాలన్నారు. ఈ మౌలిక హక్కుల పరిరక్షణ కోసమే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బలమైన స్వరాన్ని వినిపిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆందోళనలను రాజకీయ చర్చలోకి తీసుకురావడంతో పాటు న్యాయపరమైన పరిష్కారాల కోసం ఆయన సాగిస్తున్న పోరాటం ప్రజాస్వామ్య బాధ్యతకు నిదర్శనమన్నారు. అక్టోబర్ 12న ఢిల్లీలో సుప్రీంకోర్టు దిశగా సాగిన పాదయాత్రలో రాహుల్ గాంధీతో పాటు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ తదితర ప్రతిపక్ష నేతలు, పెద్ద సంఖ్యలో మద్దతు దారులు పాల్గొన్నారని గుర్తుచేశారు. ఓటరు జాబితాల సవరణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సంబంధిత అంశాలు న్యాయస్థాన పరిశీలనలో ఉన్నాయని, వాటి నిజానిజాలు సమగ్రంగా తేలాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31న లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అధ్యక్షతన జరిగిన ప్రతీకాత్మక 'ప్రజా అభిశంసన' కార్యక్రమం ఎన్నికల జవాబుదారీతనంపై ప్రతిపక్షాల ఉమ్మడి నిరసనను వ్యక్తం చేసిందని మంత్రి పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై ఆరు ఆరోపణలను పేర్కొంటూ మల్లికార్జున ఖర్గే ప్రవేశపెట్టిన తీర్మానానికి రాహుల్ గాంధీతో పాటు కూటమి నేతలు మద్దతు తెలిపారని వివరించారు. ఆ కార్యక్రమం ప్రతీకాత్మక రాజకీయ నిరసనగా నిర్వహించిందని స్పష్టం చేశారు. నవంబర్ 1న రామ్‌లీలా మైదాన్ దిశగా సాగిన ప్రదర్శన, అనంతరం జరిగిన సభ ఓటు హక్కు పరిరక్షణపై ఉమ్మడి సంకల్పాన్ని చాటాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విభిన్న రాజకీయ నేపథ్యాలు, ప్రాంతీయ ప్రాధాన్యాలు కలిగిన పార్టీలను ఈ అంశంపై సమీకరించడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల సంఘం తనపై వచ్చిన పక్షపాత ఆరోపణలను ఖండిస్తున్న నేపథ్యంలో, ప్రజల సందేహాలను నివృత్తి చేసేలా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని మంత్రి కోరారు. ప్రశ్నలకు ఆధారాలతో సమాధానమివ్వడం, తప్పులు జరిగితే సరిదిద్దడం, పరిశీలనను స్వాగతించడం ద్వారా సంస్థలపై విశ్వాసం బలపడు తుందన్నారు.



ఐసిసి మహిళల ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లిన భారత్ ప్లేయర్లు



దుబాయ్: ఐసిసి మహిళల తాజా ర్యాంకింగ్స్ భారత్ ప్లేయర్లు దూసుకెళ్లారు. మంగళవారం విడుదల చేసిన బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఈ సిరీస్‌లో వరుసగా మూడో అర్ధశతకం సాధించిన భారత ఓపెనర్ ప్రతీకా రావల్ మూడు స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకుంది. జింబాబ్వే మహిళల జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో వరుసగా మూడోసారి 50+ స్కోరు (అర్ధశతకం) సాధించి అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించింది. వడోదరలో జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆమె నిలకడగా రాణిస్తూ భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన 51 పరుగుల తర్వాత షఫాలీ వర్మ ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకుంది.

చివరి వన్డేలో 37 పరుగులు చేసిన జింబాబ్వే క్రీడాకారిణి మోడెస్టర్ ముపాచిక్వా మూడు స్థానాలు ఎగబాకి 36వ స్థానానికి చేరుకోగా, కెప్టెన్ జోసెఫిన్ న్కోమో రెండు స్థానాలు మెరుగు పరుచుకుని 49వ స్థానానికి చేరుకుంది. జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత యువ స్పిన్నర్ వైష్ణవి శర్మ, తాజా ఐసిసి మహిళల వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 53 స్థానాలు ఎగబాకి 94వ స్థానానికి చేరుకుంది. రెండో వన్డేలో నాలుగు వికెట్లు తీసి, సిరీస్ ఫైనల్‌లో 5/39 గణాంకాలతో తన తొలి ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేసిన 20 యేళ్ల టీనేజర్, భారత క్రీడాకారులలో అత్యధికంగా లాభపడిన ప్లేయర్‌గా నిలిచింది. ఆమె ప్రదర్శన భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ పూర్తి చేయడంలో కూడా సహాయపడింది. చివరి వన్డేలో ఆరు ఓవర్లలో 11 పరుగులకు 2 వికెట్లు తీసిన పేసర్ సయాలీ సత్ఘరే 18 స్థానాలు ఎగబాకి 85వ స్థానానికి చేరుకోగా, రెండు వికెట్లు పడగొట్టిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ క్రాంతి గౌడ్ ఒక స్థానం పైకి ఎగబాకి 24వ స్థానానికి చేరుకుంది. జింబాబ్వే తరఫున, చివరి వన్డేలో తొలి బంతికే యస్తిక భాటియాను ఔట్ చేసిన తర్వాత నోమ్వెలో సిబాండా బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 60వ స్థానానికి చేరుకుంది.



చెక్ ఓపెన్ ఛాంపియన్‌గా వేలవన్

బ్రనో: భారత స్క్వాష్ క్రీడాకారుడు వేలవన్ సెంథిల్‌కుమార్ బ్రనోలో మంగళవారం జరిగిన చెక్ ఓపెన్-2026 ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ టోర్నీని గెలుచుకోవడం ద్వారా తన కెరీర్‌లో రెండవ పిఎస్‌ఎ కాపర్ స్థాయి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. 28 యేళ్ల అతను ఫైనల్‌లో స్కాట్లాండ్‌కు చెందిన టాప్ సీడ్, ప్రపంచ 31వ ర్యాంకర్ గ్రెగ్ లోబాన్‌ను నాలుగు గేమ్‌లలో ఓడించాడు. ప్రపంచ 42వ ర్యాంకర్, నాలుగో సీడ్ అయిన భారత ఆటగాడు 13-11, 11-5, 8-11, 11-7 తేడాతో విజయం సాధించి, ఆగస్టులో బుడాపెస్ట్ ఓపెన్ గెలిచిన తర్వాత తన 12వ పిఎస్‌ఎ టూర్ కిరీటాన్ని, రెండవ కాపర్‌స్థాయి గౌరవాన్ని కైవసం చేసుకున్నాడు. పిఎస్‌ఎ ప్లాటినం ఈవెంట్ అయిన యూఎస్ ఓపెన్‌లో, ఈజిప్టు ప్రపంచ నంబర్ 1, టాప్ సీడ్ అయిన మోస్తఫా అసల్, మొదటి రౌండ్‌లో భారత ప్రపంచ నంబర్ 24 అభయ్ సింగ్‌ను 11-3, 11-1, 11-7 తేడాతో ఓడించాడు. అతను ఆ తర్వాత రెండో రౌండ్‌లో ప్రపంచ 36వ ర్యాంకర్ వీర్ చోత్రానీని 11-1, 11-6, 11-4 తేడాతో ఓడించాడు. కాపర్ స్థాయి అనేది వరల్డ్ టూర్‌లోని ఎంట్రీటుమిడ్ టైర్ స్క్వాష్ టోర్నమెంట్‌లను కవర్ చేస్తుంది, అలాగే మధ్య ర్యాంక్ ఆటగాళ్లకు ర్యాంకింగ్ పాయింట్లు, టాప్ 50 ప్రత్యర్థులతో పోటీపడే అవకాశాన్ని అందిస్తుంది.

పంజాబ్‌లోకి హార్దిక్ పాండ్యా
ముంబైలోకి అర్ష్‌దీప్ సింగ్





న్యూఢిల్లీ: ఐపిఎల్ 2027 సీజన్ మినీ వేలానికి ముందు పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య అదిరిపోయే ట్రేడ్ డీల్ జరిగినట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ జట్టులోకి వెళ్లడం దాదాపు ఖాయమైనట్లు క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. హార్దిక్ పాండ్యాకు బదులుగా పంజాబ్ కింగ్స్ తమ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, యువ బ్యాటర్ విష్ణు వినోద్‌ను ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరిని తీసుకునేందుకు ముంబై ఇండియన్స్ కూడా సముఖంగా ఉన్నట్లు సమాచారం. ఈ ట్రేడ్ డీల్ పూర్తి అయిందని త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని ప్రచారం జరుగుతోంది. ఫ్రాంచైజీతో విభేదాల కారణంగా హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్‌ను వీడతారని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రచారాన్ని ముంబై ఇండియన్స్ గతంలో ఖండించింది. హార్దిక్ పాండ్యా జట్టులోనే కొనసాగుతాడని పేర్కొంది. ఐపిఎల్ 2027 సీజన్‌లో సారథ్య బాధ్యతలను రోహిత్ శర్మకు తిరిగి ఇవ్వాలని ముంబై ఇండియన్స్ నిర్ణయించింది.

యువ ప్లేయర్ తిలక్ వర్మ పేరును రోహిత్ శర్మ సూచించినా, ఈఒక్క సీజన్‌లో జట్టును నడిపించాలని రోహిత్ ఒప్పించినట్లుసమాచారం. అందుకు తగ్గట్లుగానే ముంబై ఫ్రాంచైజీకూడా తమ కెప్టెన్ రోహిత్ శర్మనే అనే విషయాన్ని పరోక్షంగా వెల్లడించింది. మరోవైపు పంజాబ్ కింగ్స్‌లోకి వెళ్లినా హార్దిక్ పాండ్యా ఆటగాడిగానే కొనసాగే అవకాశం ఉంది. అతనికి కెప్టెన్సీ ఇచ్చే అవకాశం లేదు. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్ సారథిగా జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడు. ఐపిఎల్ 2026 సీజన్ చివర్లో గాయంతో ఆటకు దూరమైన హార్దిక్ పాండ్యా, మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టలేదు. ప్రస్తుతం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ మోహసిన్ ఖాన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్..
యశస్వి జైస్వాల్ భారీ శతకం
డ్రాగా ముగిసిన మ్యాచ్




క్రైస్ట్‌చర్చ్: టీమిండియా టెస్ట్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. న్యూజిలాండ్ పర్యటనలో అనధికారిక టెస్ట్ సిరీస్‌లో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో విఫలమైన జైస్వాల్ నాలుగో ఇన్నింగ్స్‌లో భారీ శతకంతో చెలరేగాడు. దాంతో క్రైస్ట్‌చర్చ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో అనధికారిక టెస్ట్ డ్రాగా ముగిసింది. 98 పరుగులతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ ఆఖరి రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి 52.4 ఓవర్లలో 2 వికెట్లకు 282 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(162 బంతుల్లో 15 ఫోర్లు, 5 సిక్స్‌లతో 155 నాటౌట్), యశ్ రాథోడ్(122 బంతుల్లో 9 ఫోర్లతో 100 నాటౌట్) అజేయ శతకాలతో రాణించారు. యశ్ రాథోడ్ శతకం పూర్తిగా కాగానే మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్లు డ్రాకు అంగీకరించాయి. దాంతో కొన్ని ఓవర్లు ఉండగానే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 102.4 ఓవర్లలో 346 పరుగులు చేసింది. కెప్టెన్ ధ్రువ్ జురెల్ (171 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 105) సెంచరీతో రాణించగా, దేవదత్ పడిక్కల్ (140 బంతుల్లో 12 ఫోర్లతో 80), ఆకాష్ దీప్(116 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. అనంతరం న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 424 పరుగుల భారీ స్కోర్ చేసింది. మాథ్యూ బోలే(152 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 110) సెంచరీతో సత్తా చాటగా, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్(226 బంతుల్లో 9 ఫోర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. భారత బౌలర్లలో ముఖేష్ కుమార్(5/87) ఐదు వికెట్లు తీయగా, మహమ్మద్ సిరాజ్(4/118) నాలుగు వికెట్లు పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది.

షూటింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్..
భారత్ జట్టు స్వర్ణం
రవీందర్‌కు వ్యక్తిగత రజతం



దోహా: ఖతార్‌లోని దోహాలో జరుగుతున్న ఐఎస్‌ఎస్‌ఎఫ్ షూటింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ 2026లో, ఒలిపిక్సేతర ఈవెంట్ అయిన పురుషుల 50 మీటర్ల పిస్టల్ విభాగంలో ఒక స్వర్ణం, ఒక రజతం సాధించి భారత్ తన పతకాల పట్టికను తెరిచింది. భారత త్రయం రవీందర్ సింగ్, సౌరభ్ చౌదరి, అమన్‌ప్రీత్ సింగ్‌లు 1659-24న స్కోరుతో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం గెలుచుకున్నారు. చైనా 1648-26న స్కోరుతో రెండవ స్థానంలో నిలవగా, దక్షిణ కొరియా 1643-26న స్కోరుతో మూడవ స్థానంలో నిలిచి పోడియంను పూర్తి చేసింది. ఇక వ్యక్తిగత ఫైనల్‌లో, రవీందర్ 559-11న మొత్తం స్కోరుతో రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇండివిడ్యువల్ న్యూట్రల్ అథ్లెట్స్ (ఎఐఎన్)కు ప్రాతినిధ్యం వహించిన రష్యాకు చెందిన ఆంటోన్ అరిస్టార్ఖోవ్, 561-9న స్కోరుతో స్వర్ణం గెలుచుకున్నాడు. రొమేనియాకు చెందిన లూకా జోల్డియా 558-5న స్కోరుతో కాంస్యం కైవసం చేసుకున్నాడు. ఈ ఈవెంట్ ఒలింపిక్స్‌లో భాగం కానప్పటికీ, మొత్తం 36 కోటా స్థానాలకుగాను, 12 వ్యక్తిగత ఒలింపిక్ ఈవెంట్లలో ప్రతిదానిలో మూడు స్థానాలు అందుబాటులో ఉన్నాయి. ఆ ఈవెంట్లలో భారతదేశానికి 35 మంది షూటర్లు ఉన్నారు.

సెన్సెక్స్, నిఫ్టీల ర్యాలీ..
రూ.486 లక్షల కోట్లకు పెరిగిన బిఎస్‌ఇ కంపెనీల విలువలు



ముంబయి, నవంబరు 3: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం, విదేశీ పెట్టుబడులు తిరిగి రావడం, కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లలో ఆశలు పెంచడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,225.07 పాయింట్లు ఎగబాకి 76,917.85 వద్ద స్థిరపడింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ కీలకమైన 23,800 పాయింట్ల స్థాయిని తిరిగి అధిగమించింది. వరుసగా నాలుగో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాలు నమోదు చేశాయి. ఈ నాలుగు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు 5 శాతం మేర పెరిగాయి. బిఎస్‌ఇలో లిస్ట్ అయిన కంపెనీల విలువలు ఒక్కరోజే రూ.4 లక్షలకోట్లు పెరిగి రూ. 486 లక్షలకోట్లకు చేరింది. మార్కెట్ ర్యాలీకి ప్రధానంగా ముడిచమురు ధరల తగ్గుదల తోడైంది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర గత సెషన్‌లో సుమారు 7 శాతం పడిపోయి బ్యారెల్‌కు 105 డాలర్ల స్థాయికి చేరింది. అమెరికాఇరాన్ మధ్య దౌత్య చర్చల్లో పురోగతి ఉండొచ్చన్న సంకేతాలతో సరఫరాకు ఆటంకాలు తగ్గుతాయనే అంచనాలు ఏర్పడ్డాయి. భారత్ తన చమురు అవసరాల్లో అధికభాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. అందువల్ల ముడిచమురు ధరలు తగ్గితే దేశ దిగుమతిబిల్లు, ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. కంపెనీలకు ముడిసరుకు, ఇంధన వ్యయాలు తగ్గుతాయన్న ఆశలతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. మరోవైపు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీమార్కెట్లలో మళ్లీ కొనుగోళ్లు చేపట్టడం కూడా సూచీలకు బలాన్నిచ్చింది. రంగాలవారీగా చూస్తే ఎఫ్‌ఎంసీజీ షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ సూచీ 2.5 శాతం పెరిగింది. రియల్టీ సూచీ 2.2 శాతం, ప్రైవేట్ బ్యాంకుల సూచీ 1.78 శాతం లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఆటో, మీడియా రంగాల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. నిఫ్టీ 50లో బీఎస్‌ఈ లిమిటెడ్, టాటా కన్స్యూమర్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభపడిన వాటిలో ముందున్నాయి. మరోవైపు ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఓఎన్‌జీసీ, పవర్ గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. మొత్తం 16 ప్రధాన రంగాల సూచీల్లో 13 లాభాలతో ముగిశాయి. హెచ్‌యూఎల్ షేరు దాదాపు 4 శాతం పెరిగింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కొనుగోళ్లు జరి గాయి. ఈ పరిణామం మార్కెట్ లాభాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదని సూచించింది. అయితే అంతర్జాతీయ పరిణామాలు, ముడిచమురు ధరల్లో మార్పులు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, కంపెనీల క్యూ2 ఫలితాలు తదుపరి సెషన్లలోనూ మార్కెట్ దిశను ప్రభావితం చేయనున్నాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలపైనా ఇన్వెస్టర్లు దృష్టి సారించనున్నారు.

టాప్‌టెన్ కంపెనీల్లో జియో, రిలయన్స్ ఆధిపత్యం



ముంబయి, నవంబరు 3: భారత స్టాక్ మార్కెట్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. సోమవారం ట్రేడింగ్‌లో కంపెనీ షేరు సుమారు 12 శాతం మేర పుంజుకోవ డంతో, దాని మార్కెట్ క్యాపిటలైజే షన్ ఒక్కరోజే దాదాపు రూ.2 లక్షల కోట్లు పెరిగింది. దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా తన స్థానాన్ని రిలయన్స్ మరింత సుస్థిరం చేసుకుంది. ఇటీవల మార్కెట్లో లిస్టయిన రిలయన్స్ అనుబంధ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ రెండో స్థానానికి చేరుకుని సంచలనం సృష్టించింది. మార్కెట్ ముగిసే సమయానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.17.57 లక్షల కోట్లకు చేరింది. బలమైన రెండో త్రైమాసిక ఫలితాలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడం వంటి సానుకూల పరిణామాలు రిలయన్స్ షేరుకు భారీ ఊతాన్నిచ్చాయి. స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన జియో ప్లాట్‌ఫామ్స్ రూ.13.10 లక్షల కోట్ల మార్కెట్ విలువతో రెండో స్థానంలో నిలిచింది. ఈ రెండు కంపెనీల సంయుక్త విలువ రూ.30 లక్షల కోట్లు దాటడం గమనార్హం. రిలయన్స్ గ్రూప్‌లోని ఇతర అనుబంధ సంస్థల విలువను కూడా పరిగణనలోకి తీసుకుంటే, మొత్తం గ్రూప్ విలువ రూ.32 లక్షల కోట్లను అధిగమించింది. రిలయన్స్, జియోల దూకుడుతో టాప్10 కంపెనీల జాబితాలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు రెండో స్థానంలో కొనసాగిన భారతీ ఎయిర్‌టెల్ రూ.12.39 లక్షల కోట్ల విలువతో మూడో స్థానానికి పడిపోయింది. గతంలో అగ్రశ్రేణి ఐదు కంపెనీల జాబి తాలో ఉన్న టీసీఎస్, ప్రస్తుతం రూ.9.02 లక్షల కోట్లతో ఏడో స్థానానికి పరిమితమైంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐలు వరుసగా నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో నిలిచాయి. ఈ మార్పులు భారత స్టాక్ మార్కెట్‌లోని ఇటీవలి ఒడిదొడుకులు, మార్కెట్ పునరుద్ధరణను స్పష్టంచేస్తున్నట్లు ఈక్విటీ నిపుణులు పేర్కొంటున్నారు.

ఆసియా బిలియనీర్లలో అంబానీ టాప్
టెస్లా మస్క్‌దే గ్లోబల్ బిలియనీర్ మొదటి ర్యాంక్



న్యూఢిల్లీ, నవంబరు 3: ముకేశ్ అంబానీ మళ్లీ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా తన అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత అయిన అంబానీ సంపద ఒక్కసారిగా 8 బిలియన్ డాలర్లు దాదాపు 10.02 శాతం పెరగడంతో ఆయన మొత్తం నికర ఆస్తి విలువ 88.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితా ప్రకారం ఈ వివరాలు వెల్లడయ్యాయి. జియో ప్లాట్‌ఫామ్స్ లిస్టింగ్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఒకే రోజులో రిలయన్స్ షేర్లు సాధించిన అతిపెద్ద సింగిల్ డే గెయిన్ ఇదే కావడం విశేషం. ఈ అద్భుతమైన ర్యాలీతో అంబానీ ఒక్క రోజులోనే ప్రపంచంలోనే అత్యధికంగా సంపద పెంచుకున్న రెండో వ్యక్తిగా నిలిచారు. ప్రస్తుతం అంబానీ కంటే వెనుకబడిన బైట్‌డ్యాన్స్ వ్యవస్థాపకుడు జంగ్ యిమింగ్ 84 బిలియన్ డాలర్ల ఆస్తితో తదుపరి స్థానంలో ఉండగా, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ 79.1 బిలియన్ డాలర్ల సంపదతో ఆసియాలో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం జంగ్ యిమింగ్ కంటే అంబానీ 4.3 బిలియన్ డాలర్లు, అదానీ కంటే 9.2 బిలియన్ డాలర్ల ఆధిక్యంలో ఉన్నారు. మరోవైపు, ప్రపంచ స్థాయి బిలియనీర్ల విషయానికి వస్తే టెస్లా, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఏకంగా 878.5 బిలియన్ డాలర్ల అంచనా ఆస్తితో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 366 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలవగా, గూగుల్ లారీ పేజ్ 232.3 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు. డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మైఖేల్ డెల్ 218.5 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానం లో, గూగుల్ సెర్గీ బ్రిన్ 213.9 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో కొనసాగుతున్నారు. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 208.6 బిలియన్ డాలర్లతో ఆరో స్థానం, ఎన్విడియా అధినేత జెన్సన్ హువాంగ్ 175.3 బిలియన్ డాలర్లతో ఏడో స్థానం, ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ 159.7 బిలియన్ డాలర్ల సంపదతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఒక్క రోజులోనే అత్యధిక సంపద పెంచుకున్న వారి జాబితాలో ఎలాన్ మస్క్ మొదటి స్థానంలో నిలిచారు. ఆయన సంపద 10 బిలియన్ డాలర్లు (1.15 శాతం) పెరిగింది. ఆ తర్వాత స్థానంలో ముకేశ్ అంబానీ 8 బిలియన్ డాలర్లు పెంచుకుని నిలవగా, జెఫ్ బెజోస్ 4.7 బిలియన్ డాలర్లు జోడించి మూడో స్థానంలో నిలిచారు. రోబ్ వాల్టన్, ఫ్యామిలీ, జిమ్ వాల్టన్, ఫ్యామిలీ కూడా చెరో 3.8 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకుని ఈ జాబితాలో నిలిచారు. వీరి ఆస్తులు వరుసగా 2.58 శాతం మరియు 2.63శాతం మేరపెరిగాయి. ఒరాకిల్ సహ వ్యవస్థా పకుడు లారీ ఎల్లిసన్ తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఒక్క రోజులోనే ఆయన ఆస్తి 11.9 బిలియన్ డాలర్లు పడిపోయింది. మైఖేల్ డెల్ నికర ఆస్తి 9.9బిలియన్ డాలర్లు తగ్గింది. మైక్రోసాఫ్ట్ సహ వ్యవ స్థాపకుడు స్టీవ్ బాల్మర్ 3.7 బిలియన్ డాలర్లు, చెన్ తియాన్‌షి 2.9 బిలియన్ డాలరునష్టపోగా, మార్క్ జుకర్‌బర్గ్ సంపద 2.8 బిలియన్ డాలర్లు తగ్గింది. స్టాక్ మార్కెట్లలో వచ్చే హెచ్చుతగ్గులు బిలియనీర్ల ఆస్తులపై ఎంతటి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయో ఈ తాజా మార్పులు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

ఎస్‌బిఐ నికరలాభం రూ.23,038 కోట్లు

ముంబయి, నవంబరు 3: దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ రెండో త్రైమాసికంలో మంచి ఫలితాలు నమోదు చేసింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 14.3 శాతం పెరిగి రూ.23,038 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.20,160 కోట్ల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయంలో వృద్ధి, రుణ నష్టాల కోసం కేటాయింపులు తగ్గడం లాభం పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 15 శాతం పెరిగి రూ.49,143 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది రూ.42,847 కోట్లుగా ఉంది. రుణాలపై వచ్చిన వడ్డీకి, డిపాజిట్లపై చెల్లించిన వడ్డీకి మధ్య ఉన్న తేడానే నికర వడ్డీ ఆదాయం. మరో వైపు, నిర్వహణ లాభం మాత్రం 1.4 శాతం తగ్గి రూ.26,937 కోట్లకు పరిమితమైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.27,311 కోట్లుగా నమోదైంది. ఈసారి రూ.7,288 కోట్ల మేర ఒకేసారి వచ్చిన ఆదాయం కూడా బ్యాంకు లాభానికి అదనపు ఊతమిచ్చింది. రుణాల నాణ్యతలోనూ ఎస్‌బీఐ మెరుగుదల సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 1.39 శాతానికి తగ్గింది. జూన్ త్రైమాసికంలో ఇది 1.47 శాతంగా ఉంది. నికర నిరర్థక ఆస్తుల (ఎన్‌ఎన్‌పీఏ) నిష్పత్తి కూడా 0.38 శాతం నుంచి 0.36 శాతానికి దిగివచ్చింది. రుణ నష్టాల కోసం చేసిన కేటాయింపులు గత ఏడాది ఇదే కాలంలోని రూ.5,400 కోట్ల నుంచి రూ.4,217 కోట్లకు తగ్గాయి. బ్యాంకు అడ్వాన్సులు కూడా 18.2శాతంపెరిగి రూ.51.54 లక్షల కోట్లకు పెరిగాయి. అలాగే బ్యాంకు డిపాజిట్లు కూడా 12.3శాతం పెరిగి రూ.62.78 కోట్లకు పెరిగినట్లు ప్రకటించింది. ఈత్రైమాసికంలో ఆస్తులపై రిటర్నులు 1.19శాతంగా ఉందని స్థూల నిరర్థక ఆస్తులురూ.72,529 కోట్లకు తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు కూడా 18,546 కోట్లకు చేరినట్లు బ్యాంకు వెల్లడించింది.

బంగారం కొనుగోళ్లపైనే కేంద్ర బ్యాంకుల ఫోకస్
మూడో త్రైమాసికంలో 321 టన్నుల కొనుగోలు



న్యూఢిల్లీ, నవంబరు 3: పసిడికొనుగోళ్లపై ప్రపంచ బ్యాంకులు ఎక్కువ ఫోకస్ పెంచాయి. తొలి తొమ్మిది నెలల్లో 675 టన్నులకు చేరిన కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళ్లు గత ఏడాదితో పోలిస్తే 6 శాతం వృద్ధి నమోదుచేసాయి. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లను మరింత పెంచాయి. ఈ ఏడాది జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన మూడో త్రైమాసికంలో ఏకంగా 321 టన్నుల పసిడిని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వెల్లడించింది. 2026 తొలి తొమ్మిది నెలల్లో కేంద్ర బ్యాంకుల మొత్తం బంగారం కొనుగోళ్లు 675 టన్నులకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 6 శాతం అధికం. బంగారం ధరలు భారీగా పెరిగినప్పటికీ కేంద్ర బ్యాంకులు మాత్రం పసిడిపై ఆసక్తిని తగ్గించడం లేదు. ధరలు పెరగడంతో ఇతర విభాగాల్లో డిమాండ్ తగ్గినప్పటికీ, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు బంగారం మార్కెట్‌కు అండగా నిలుస్తున్నాయి. 2026లో కేంద్ర బ్యాంకుల మొత్తం కొనుగోళ్లు కనీసం 2025 స్థాయిలోనైనా ఉంటాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేస్తోంది. 2026 మూడో త్రైమాసికంలో కేంద్ర బ్యాంకులు కొనుగోలు చేసిన బంగారం పరిమాణం గత కొన్ని త్రైమాసికాల సగటు స్థాయిని గణనీయంగా అధిగమించింది. దీంతో గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ ఏడాది తొలి మూడు త్రైమాసికాల్లో కొనుగోళ్లు మరింత పెరిగాయి. ఈ ఏడాది పూర్తయ్యే సమయానికి కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళ్లు గత ఏడాది స్థాయికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని డబ్ల్యుజిసి అంచనా వేస్తోంది. ఓవర్ ది కౌంటర్ పెట్టుబడులతో సహా మొత్తం ప్రపంచ బంగారం డిమాండ్ మూడో త్రైమాసికంలో గత ఏడాదితో పోలిస్తే 1 శాతం తగ్గి 1,369 టన్నులకు చేరింది. మొత్తం మీద బంగారం మార్కెట్ బలంగానే కొనసాగింది. 2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ప్రపంచ బంగారం డిమాండ్ 3,881 టన్నులకు చేరింది. విలువ పరంగా చూస్తే, 2026 తొలి తొమ్మిది నెలల్లో బంగారం డిమాండ్ గతంలో ఎన్నడూ లేనంతగా 566 బిలియన్ డాలర్లకు చేరింది. బంగారం ధరలు భారీగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. బంగారం సగటు ధర ఔన్సుకు 4,262 డాలర్లుగా నమోదైంది. 2026 సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం పెట్టుబడులకు సంబంధించి భిన్నమైన ధోరణులు కనిపించాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ జిఇటిఎఫ్‌లలోకి మూడో త్రైమాసికంలో కొత్తగా 211 టన్నుల పెట్టుబడులు వచ్చాయి. బంగారు కడ్డీలు, నాణేల రూపంలో భౌతిక బంగారంపై పెట్టుబడులు తగ్గాయి. గత ఏడాదితో పోలిస్తే 19 శాతం తగ్గి 268 టన్నులకు చేరాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., IslamiaJr.College Compound, MGM Road, Warangal-506002. RNI No.64849 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.